ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
18-7-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 169 పేజీలు: 10+4 వెల: 6.50

యేడాదికి రెండుసార్లు సిబిఎస్ఇ పరీక్షలు
5లో
పూరీలో నేడు తెరచుకోనున్న రహస్యగది

## మహిళలకు త్వరలోనే 'ఉచిత బస్సు'

-మంత్రి రాంప్రసాద్ రెడ్డి



**విజయవాడ,జులై17,ప్రభాతవార్తప్రతినిధి:** ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు త్వరలోనే ఉచిత బస్సు ప్రయాణాన్ని అందుబాటులోకి తీసుకొస్తామని రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు.ప్రభుత్వ సూపర్ సిక్స్‌లో ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేస్తుందన్నారు.మంత్రి మీడియాతో మాట్లాడుతూ 'ఉచిత బస్సు ప్రయాణంపై ప్రభుత్వం ఏర్పాటుచేసిన అధ్యయన కమిటీ కొన్ని సిఫార్సులు చేసింది. వాటి ఆధారంగా త్వరలోనే ఉచిత ప్రయాణాన్ని అందుబాటులోకి తెస్తాం.
తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల కంటే మెరుగైన విధానంతో ఉచిత బస్సు ప్రయాణాన్ని అమల్లోకి తెస్తాం' అని స్పష్టం చేశారు. ఈ పథకాన్ని అమలు చేసే అంశానికి సంబంధించిన విధి,విధానాలను,తేదిని త్వరలోనే వెల్లడిస్తామన్నారు. విపక్షాలు ఉచిత బస్సు విషయంలో చేస్తున్న విమర్శలన్ని ఓర్వలేక చేస్తున్నవని వ్యాఖ్యానించారు. అన్న క్యాంటీన్లు వచ్చే నెలలో ప్రారంభిస్తామన్నారు.ఇందుకు సంబంధించి ఇప్పటికే అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. దగ్గరదగ్గర 250 క్యాంటీన్లు ప్రారంభించాలన్నది లక్ష్యమన్నారు.
పేదవాడి కడుపు నింపే అన్నక్యాంటీన్లల్లో 100ను ఆగస్టు 15న ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రజలకు సంబంధించిన అన్ని అంశాలను ప్రభుత్వం అధ్యయనం చేసి పరిష్కరిస్తాం దన్నారు. అధికారంలోకి వస్తునే సామాజిక పెన్షన్లును రూ.4000లకు పెంచడంతో పాటుగా, ఏప్రిల్ నుంచి అమలు చేసామన్నారు.బకాయిలతో కలిపి ఈ నెల 1వ తేదిన రూ.7000లు పెన్షన్‌దారులకు చెల్లించామన్నారు.

# కేంద్రం సాయంతో ముమ్ముందుకు



బుధవారం ఢిల్లీలోని కొత్త నివాసంలో కేంద్రమంత్రులు, అధికారులతో సీఎం చంద్రబాబు

- ఢిల్లీలోని కొత్త నివాసంలో ఎంపీలు, కేంద్ర మంత్రులతో సిఎం చంద్రబాబు భేటీ
- విడుదల చేసిన 4 శ్వేతపత్రాల గురించి అమిత్‌షాతో మాట్లాడినట్లు చెప్పిన సిఎం
- కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి నిధులు పెంచాలని అడిగా..
- కొత్త జాతీయ రహదారులు, రైలు మార్గాలు మంజూరు చేయాలని కోరా: ముఖ్యమంత్రి

**విజయవాడ, జులై17,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రం సహకారంతో రాష్ట్రప్రభుత్వాన్ని ప్రగతిపథంలో నడిపిస్తామని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. ఢిల్లీలోని 1- జన్‌పథ్‌లోని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అధికార నివాసంలో బుధవారం చంద్రబాబు పూజలు చేసారు. ఇప్పటి వరకు ఢిల్లీ వచ్చినప్పుడు 50-అశోకారోడ్డులో బస చేసిన ఆయన ఇకపై 1-జన్‌పథ్‌లోకి మారింది. అనంతరం ఆయన ఢిల్లీ నుంచి బయలుదేరి రాష్ట్రానికి చేరుకున్నారు.నిన్న సాయంత్రం ఢిల్లీ చేరుకున్న సిఎం చంద్రబాబు రాత్రే కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కలుసుకున్నారు. ఈ ఉదయం ఆయన తన కొత్త కార్యాలయంలో ప్రవేశించిన తరువాత టిడిపి పార్లమెంటు సభ్యులు,కేంద్రమంత్రులతో కొద్దిసేపు పలు అంశాలపై మాట్లాడారు. మనపై నమ్మకం పెట్టుకున్న రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను తీరుస్తామన్నారు.వారితో కేంద్రమంత్రి అమిత్‌షాతో చర్చించిన అంశాలను వివరించారు.ఈ నెలాఖరులో కేంద్ర ఆర్థిక బడ్జెట్ పార్లమెంటులో ప్రవేశపెట్ట నుండగా తాను మన రాష్ట్రానికి అవసరమైన నిధుల గురించి అమిత్‌షాకు వివరించినట్లు తెలిపారు.'గత ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్ దెబ్బతిన్న వైనంపై సవివరంగా తెలిపానన్నారు.
రాష్ట్రంలో తలెత్తిన విధ్వంసక పరిస్థితుల గురించి తెలియజేయడానికి హోం మంత్రి అమిత్‌షాను కలిశాను. ఇప్పటి వరకు విడుదల చేసిన నాలుగు శ్వేతపత్రాల్లోని అంశాల గురించి చర్చించాం. 2019-24 మధ్య కాలంలో విపరీతంగా పెరిగిపోయిన అప్పుల భారం, దానివల్ల రాష్ట్ర ఆర్థిక ఇబ్బందులు చేయి దాటిపోయిన విషయాన్ని వివరించా. గత ప్రభుత్వ చేతగానితనం, దుష్పరిపాలన, విపరీతమైన అవినీతి కారణంగా రాష్ట్రానికి సరిదిద్దలేనంత నష్టం జరిగింది. ఎన్డీయే కూటమికి రాష్ట్ర ప్రజలు కట్టబెట్టిన విజయాన్ని గౌరవిస్తూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు సమగ్ర ప్రణాళిక రూపొందిస్తాం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను తిరిగి పట్టాలెక్కిస్తాం. కలిసి కట్టుగా రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను
>>2

# ఇది ప్రజల పాలన



బుధవారం టిడిపి కేంద్ర కార్యాలయంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న మంత్రి సవిత

పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రజా దర్బార్‌లో పాల్గొన్న మంత్రి సవిత

అర్జీలు పరిశీలించి తక్షణమే అధికారులకు ఆదేశాలు

ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తున్నాం: మంత్రి

**అమరావతి, జులై 17, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ అధ్యక్షుడు, సిఎం చంద్రబాబునాయుడు ఆదేశానుసారం పార్టీ కేంద్ర కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు, ప్రజల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర మంత్రులు అందుబాటులో ఉంటున్నారు. అందులో భాగంగా బుధవారం బిసి సంక్షేమం, జౌళి, వస్త్ర పరిశ్రమల శాఖ మంత్రి సంజీవరెడ్డి సవిత ప్రజాదర్బార్‌ను ఇక్కడి పార్టీ కేంద్ర కార్యాలయంలో పాల్గొన్నారు.
ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున అర్జీదారులు పోటెత్తి తమ సమస్యలను మంత్రి సవిత వద్ద విన్నవించారు. వారినుంచి మంత్రి స్వయంగా అర్జీలను స్వీకరించి, వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్‌చేసి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం మంత్రి సవిత మీడియాతో మాట్లాడారు. రాష్ట్రం బాగుండాలన్నదే సిఎం చంద్రబాబు ఆకాంక్ష అని అన్నారు. 'కూటమి' ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే సంపద సృష్టించి రాష్ట్రాన్ని ఒక గాడిలో పెట్టగలరని ప్రజలు నమ్మి అఖండ విజయాన్ని అందించారని అన్నారు. ఇది ప్రజల పాలన అని, మా నాయకుడు మాకు సూచించింది ఒక్కటే .. కక్ష సాధింపువద్దు, ప్రజల వద్దకు వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకోవాలని, ఒక్కొక్కటిగా వాటిని పరిష్కరించి ప్రజల మన్ననలు పొందాలన్నారని చెప్పారని తెలిపారు. అందులో భాగంగా నేడు పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రజాదర్బార్‌ను నిర్వహించామని మంత్రి తెలిపారు. వచ్చిన ఫిర్యాదుల్లో అధికంగా వైఎస్సార్సీ నేతల భూకబ్జాలు, గంజాయి, అమ్మాయిల మిస్సింగ్‌తోపాటు అనేకం ఉన్నాయని తెలిపారు. తన పరిధిలో ఉన్నవి తాను వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్‌చేసి పరిష్కరించానని తెలిపారు. లీగల్ సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామని మంత్రి వెల్లడించారు. రాజు బాగుంటే రాజ్యం బాగుంటుందని, రాజే బాగాలేకుంటే రాజ్యం ఎలా బాగుంటుందని అన్నారు.
గత ఐదేళ్ల జగన్‌రెడ్డి ఏం చేశారో, ఆయన 150 మంది ఎమ్మెల్యేలు అదే చేశారని అన్నారు. నేడు రాజుబాగున్నాడు.. ఆయన దశ,దిశ మాకు నిర్దేశిస్తున్నారని తెలిపారు. రాష్ట్రాభివృద్ధి కోసం మేం ముందుకెళ్తున్నామని, 'కూటమి' నేతలు చెప్పిన విధంగానే, ఎన్నికల్లో
>>2



## మూడు చోట్ల కొత్త ఎయిర్‌పోర్టులు

- రాష్ట్ర బిజెపి చీఫ్ పురందేశ్వరి

**విజయవాడ,జూలై17,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రంలోను,రాష్ట్రంలో ఎన్డీఏ అధికారంలో ఉండటంతో ఏపిలో అభివృద్ధి కార్యక్రమాలు ఊపందుకున్నాయని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు, లోక్‌సభ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి తెలిపారు. ఈ మేరకు ఆమె ఎక్స్ (ట్విటర్) వేదికగా పోస్టు చేశారు. చిత్తూరు జిల్లా కుప్పం, శ్రీ పొట్టి శ్రీరాములు జిల్లా దగదర్తి, శ్రీకాకుళం జిల్లా మూలపేటలో కొత్త విమానాశ్రయాలు ఏర్పాటు చేయగలుగుతున్నామన్నారు. అభివృద్ధి, కనెక్టివిటీ పెంపుతో పాటు ఆర్థిక పురోగతికికూడా ప్రోత్సాహం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో భోగాపురం విమానాశ్రయ పనుల్లో వేగం పెరిగింది. ఎన్నికల ప్రణాళికలో కూటమి పొందుపరిచిన ప్రతి
>>2

## జాగ్రత్త.. లాగౌట్ చేయండి
# నేను చేస్తున్నా..

సైబర్ భద్రతకు ఇది ముఖ్యమని సూచించిన ప్రధాని మోడీ

డీప్‌ఫేక్, ఏఐల విషయంలో మరిన్ని జాగ్రత్తలు అవసరమన్న పిఎం



**న్యూఢిల్లీ, జులై 17:** దేశవ్యాప్తంగా రోజురోజుకి సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయి. ఈ తరహా నేరాలపై ఎంత అవగాహన కల్పించాలని ప్రయత్నించినా.. మారుమూల గ్రామాల్లో చాలా మంది ఇప్పటికీ మోసపోతున్నారు. ఒటిపి చెప్పడం, లింకులు క్లిక్ చేస్తూ లక్షలు పోగొట్టుకున్న ఎంతోమంది బాధితులు ఉన్నారు. ఈ నేపథ్యంలో దేశ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోడీ కీలక సూచనలు చేశారు. ఎలక్ట్రానిక్ పరికరాలపై పని పూర్తయిన వెంటనే సిస్టమ్స్ లాగౌట్ చేయాలని చెప్పారు. రోజూ పని పూర్తయిన వెంటనే మీ సిస్టమ్స్ లాగౌట్ చేస్తారా, నేను చేస్తాను. సైబర్ భద్రత విషయంలో ఇది చాలా ముఖ్యం. రోజు చివర్లో అన్ని సిస్టమ్స్‌లాగౌట్ అయ్యాయా, లేదా అని చూసుకొని పనిని ప్రతి ఆఫీసులో ఒక వ్యక్తికి బాధ్యత అప్పగించాలి. ఇంటికి వెళ్లేటప్పుడు నా ఎలక్ట్రానిక్ పరికరాలను నేను లాగౌట్ చేస్తాను. వాటిని తెరిచి ఉంచితే సైబర్ దాడుల ప్రమాదం పెరిగిపోతుంది' అని మోడీ హెచ్చరించారు. సీనియర్ బ్యూరోక్రాట్లతో జరిగిన సమావేశంలో ప్రధాని ఈ హెచ్చరికలు చేశరు. ఈ మార్చిలో ప్రధాని మోడీతో మైక్రోసాఫ్ట్ అధినేత బిల్‌గేట్స్ 'చాయ్ పే చర్చ'లో పాల్గొన్న సంగతి తెలిసిందే. ఆ సందర్భంగా తాను బిల్‌గేట్స్‌తో
>>2



నిండుకుండలా తుంగభద్ర జలాశయం

2లో

## తుంగభద్రకు పోటెత్తిన వరద

## జాతీయ ఆరోగ్య మిషన్ కింద రాష్ట్రానికి
# వెయ్యికోట్లు ఇవ్వండి

- కేంద్రాన్ని కోరిన రాష్ట్ర ఆరోగ్య మంత్రి సత్యకుమార్
- ఢిల్లీలో పలువురు కేంద్రమంత్రులతో భేటీ



**విజయవాడ,జులై17,ప్రభాతవార్తప్రతినిధి:** జాతీయ ఆరోగ్యమిషన్(ఎన్‌హెచ్‌ఎం) కింద రాష్ట్రానికి ప్రత్యేకంగా రూ.1000కోట్లు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్లు ఏపీ వైద్యారోగ్యశాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు.ఢిల్లీలో బుధవారం పలువురు కేంద్రమంత్రులను కలిసారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఆరోగ్య మందిర్ భవనాల నిర్మాణానికి నిధులు అందించాలని కోరినట్లు వివరించారు.
రాష్ట్రంలో వైద్యారోగ్య వ్యవస్థను క్షేత్రస్థాయి నుంచి పటిష్టంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని కోరారు.నూతన వైద్యకళాశాలల ఏర్పాటు, ఆస్పత్రుల ఆధునీకరణ, ఎయిమ్స్‌కు అవసరమైన మౌలిక సదుపాయాలు ఇతరంశాలపై కేంద్ర మంత్రులతో చర్చించినట్లు తెలిపారు.రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ అంశాలపై కువా చర్చించామన్నారు.40రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలపై కేంద్రమంత్రులు తనను అడిగి తెలుసుకున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై ఆర్థికభారంఉన్నప్పటికి సామాజిక ఫింఛన్ల పెంపు, ఉచిత ఇసుక విధానం, అన్న క్యాంటీన్లు,స్కిల్ సెన్సస్ తదితరంశాలపై వివరించామన్నారు. అన్న క్యాంటీన్లు,స్కిల్ సెన్సస్ తదితరంశాలపై వివరించామన్నారు.గత ప్రభుత్వంలో నాడు,నేడు ,ఆరోగ్యశ్రీలో జరిగినఅక్రమాలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
వైద్యకళాశాలలు ఏర్పాటులో అప్పటి ప్రభుత్వం నిబంధనలు పాటించలేదని ఆరోపించారు. గత ప్రభుత్వంలో జరిగిన తప్పులన్ని
>>2



గేట్-2 తెరిపించిన చిత్రం

## ఇది ప్రజల అసెంబ్లీ గేట్లు వేయకండి..

-స్పీకర్ అయ్యన్నపాత్రుడు

### అసెంబ్లీ గేట్-2 పునరుద్ధరణ

**అమరావతి, జులై 17, ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతి రైతులు తమకు జరిగిన అన్యాయానికి ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసనలు, ఆందోళనలు చేస్తున్న సమయంలో అప్పటి సిఎం వైఎస్సార్సీ సిఎం జగన్‌రెడ్డి గేట్-2ను మూసివేయించి గోడను కట్టించారు. కాగా, ఇపుడు అసెంబ్లీ నూతన స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆ గేటును బుధవారం తిరిగి తెలిపించారు.
ప్రజలు తమ సమస్యలు చెప్పుకునే అవకాశం కల్పించటం ప్రభుత్వ కనీస బాధ్యత అని స్పీకర్ అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజాస్వామ్య నిలయమైన శాసన సభ గేట్లు తెరిచే ఉంచాలన్నారు. రాష్ట్రంలో ఇపుడున్నది ప్రజాస్వామ్య ప్రభుత్వమని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండే ప్రభుత్వం అని అన్నారు. ఇది ప్రజా అసెంబ్లీఅని స్పీకర్ అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు.

# భారీ ఎన్‌కౌంటర్

## గడ్జిరోలిలో 12 మంది మావోయిస్టులు మృతి




చికిత్సకోసం ఎస్సై, జవాన్‌ను తరలిస్తున్న దృశ్యం

ఆటోమేటిక్ ఆయుధాలు స్వాధీనం

ఎస్సై మరో ఇద్దరు జవాన్లకు గాయాలు

ఘురవండి పోలీసు స్టేషన్ పరిధిలో ఘటన

**చర్ల, ప్రభాతవార్త :** మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్ సరిహద్దులోని గడ్చిరోలి జిల్లా ఝురవండి అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టిన భద్రతా బలగాలకు మావోయిస్టులు తారస పడడంతో ఇరువురి మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. 12-15మంది నక్సల్స్ క్యాంపింగ్‌లో ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం అందుకున్న బలగాలు ఛత్తీస్‌ఘఢ్ సరిహద్దు సమీపంలో డై ఎస్‌పీ ఆప్స్ నేతృత్వంలో 7 సీ60 పార్టీలలు శోధన ఆపరేషన్ చేపట్టారు. మధ్యాహ్నం ప్రారంభమైన కాల్పులు,
>>2



ప్రమాదంజరిగినప్రాంతంలో ఎగిసిపడుతున్న మంటలు

## కెమికల్ పరిశ్రమలో ప్రమాదం: ఒకరి మృతి

### మృతుని కుటుంబానికి రూ. 35 లక్షలు ఎక్స్‌గ్రేషియా

**ఎలమంచిలి, జులై 17, ప్రభాతవార్త:** అనకాపల్లి జిల్లా ఎలమంచిలి నియోజకవర్గం రాంబిల్లి ఎస్ ఈ జెడ్ లోని ఓ కెమికల్ పరిశ్రమలో బుధవారం జరిగిన ప్రమాదంలో ఒక కార్మికుడు మృతిచెందాడు. పరిశ్రమలో ఉదయం 8.30గంటల సమయంలో జరిగిన ఈ ప్రమాదంలో ఒడిశా రాష్ట్రానికి చెందిన కార్మికుడు మాత్రమే మృతి చెందడంతో పెద్ద ప్రమాదం తప్పినట్లుఅయింది. సెజ్‌లోని వసంత కెమి
>>2



బుధవారం న్యూఢిల్లీలోని అధికారిక నివాసంలో సిఎం చంద్రబాబును ఆశీర్వదిస్తున్న పండితులు

## ఢిల్లీలోని సిఎం అధికారిక నివాసంలో

# చంద్రబాబు పూజలు

**అమరావతి, జులై 17, ప్రభాతవార్త ప్రతినిధి:** న్యూఢిల్లీలోని 1 జన్‌పథ్‌లో రాష్ట్ర సిఎం చంద్రబాబునాయుడు అధికారిక నివాసంలో బుధవారం పూజలు చేశారు.
ఈసందర్భంగా అర్చకులు వేద మంత్రోచ్చారణలతో సిఎంను ఆశీర్వదించారు. అనంతరం నివాసంలోని తన ఛాంబర్‌లో సిఎం చంద్రబాబు ఆశీనులయ్యారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు, పలువురుపార్టీ నేతలు, ప్రముఖులు పాల్గొన్నారు. ఈసందర్భంగా చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపారు.

# సాయంతో మున్ముందుకు

>> నెరవేరుస్తాం' అని చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్ర విభజన, గత ఐదేళ్ల వైఎస్సార్సీ పాలన కారణంగా పూర్తిగా దెబ్బతిన్న ఆంధ్రప్రదేశ్‌ను గట్టెక్కించేందుకు ఈ నెల 23న పార్లమెంటులో ప్రవేశపెట్టే బడ్జెట్‌లో ప్రత్యేక సాయం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కేంద్ర హోం మంత్రి అమిత్‌షాను కోరారు. ఈ అంశంపై చర్చించడానికి మంగళవారం రాత్రి ఢిల్లీ చేరుకున్న ఆయన రాత్రి 9 గంటలకు కృష్ణమీనన్‌మార్గ్‌లోని హోం మంత్రి నివాసంలో అమిత్‌షాతో సమావేశమయ్యారు. ఈ భేటీలో చంద్రబాబుతోపాటు రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, టిడిపి పార్లమెంటరీ పార్టీ నాయకుడు లావు శ్రీకృష్ణదేవరాయలు పాల్గొన్నారు. సుమారు గంటకుపైగా సాగిన సమావేశంలో చంద్రబాబు ప్రస్తుత ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కడానికి రాష్ట్రానికి కేంద్రం ప్రత్యేక సాయం చేయాలని కోరారు. విభజన చట్టంలో పేర్కొన్న అంశాలను వేగంగా పరిష్కరించడంతోపాటు, అమరావతి, పోలవరం ప్రాజెక్టుల నిర్మాణానికి కేంద్రం ప్రత్యేక శ్రద్ధ చూపి నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ధ్వంసమైన రహదారులను బాగు చేసేందుకు చేయూతనివ్వాలని కోరారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలను అనుసంధానించేందుకు కొత్త జాతీయ రహదారులు, రైలు మార్గాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. విశాఖ రైల్వేజోన్ ఏర్పాటు వెంటనే పూర్తి చేయాలని, పారిశ్రామిక కారిడార్ల వేగవంతంగా ఏర్పటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరారు.
దక్షిణాదిలో తలసరి ఆదాయం అత్యల్పంగా ఉన్నది ఆంధ్రప్రదేశ్‌లోనేనన్న విషయాన్ని గమనంలోకి తీసుకొని రాష్ట్రంలో ఉద్యోగ ,ఉపాధి కల్పనకు అనువైన పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సాహకాలు అందించాలని విన్నవించారు. ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రజలు ఎన్డీయే కూటమికి ఘన విజయం చేకూర్చినందున వారి ఆకాంక్షలు నెరవేర్చేలా బడ్జెట్‌లో కేటాయింపులు జరపాలని విజ్ఞప్తి చేశారు.రాష్ట్ర లక్ష్యాలను సాధించుకోవాలన్నారు.ఢిల్లీ పర్యటన ముగించుకుని విజయవాడ(గన్నవరం) విమానాశ్రయానికి అక్కడ నుంచి ఉండవల్లిలోని తన నివాస గృహానికి చేరుకున్నారు.



బుధవారం తిరుమలకు చేరుకున్న కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీకి స్వాగతం పలుకుతున్న దృశ్యం

# తిరుమలలో కేంద్రమంత్రి గడ్కరీ

**తిరుమల,జులై 17ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవారి ఆశీస్సులకోసం కేంద్రరోడ్లు,హైవేస్ శాఖమంత్రి నితిన్‌గడ్కరీ బుధవారం రాత్రి తిరుమలకు చేరుకున్నారు. పద్మావతి విశ్రాంతి భవనాల సముదాయంలో టిటిడి ఇఒ జె.శ్యామలరావు, జెఇఒ వీరబ్రహ్మం, వసతికల్పన ఓఎస్‌డి సత్రానాయక్ పుష్ప గుచ్చాలతో స్వాగతం పలికారు. రాత్రికి బసచేసి గురువారం ఉదయం శ్రీవారిని దర్శించుకోనున్నారు.

# వెయ్యికోట్లు ఇవ్వండి

>> సరిచేస్తామన్నారు.వైద్యంలో రాష్ట్రాన్ని మోడల్‌గా తీర్చిదిద్దుతాం,క్యాన్సర్ ముందస్తుగా గుర్తించి చికిత్స, నివారణకు చర్యలు తీసుకుంటాం, వైద్యారోగ్య శాఖ సిబ్బంది సంక్షేమ,ఆసుపత్రుల్లోల సౌకర్యాల కల్పనకు కృషి చేస్తాం ఎయిమ్స్ తరహాలో ప్రభుత్వాస్పత్రుల్లో వైద్యానికి చర్యలు తీసుకుంటామని మంత్రి సత్యకుమార్ స్పష్టం చేసారు.ప్రతి ఒక్కరికి వైద్యం అందించాలన్నదే తమ లక్ష్యమన్నారు.గత ప్రభుత్వం వైద్యంపై ఆర్భాటం ఆరాటం తప్ప పేదలకు చేసిందేమీ లేదన్నారు. వైద్యం కోసం కేంద్రం నుంచి వచ్చిన రూ.వేల కోట్ల నిధులను గత ప్రభుత్వం దారి మళ్ళించిందన్నారు. వైద్యరంగానికి రాష్ట్రం తన వంతు వాటా ఇవ్వకుండా గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా ఆస్పత్రులకు రూ.1500 కోట్లు నిధులు ఇవ్వకుండా బకాయి పెట్టారన్నారు. గత ప్రభుత్వం ఆరోగ్యశాఖకే అనారోగ్యం తెచ్చిందన్నారు.రాష్ట్రంలో సగటున ఏడాదికి 40వేల మంది చనిపోతున్నారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రూ.600కోట్లు వ్యయం చేస్తున్నట్లు రికార్డులు చెబుతున్నాయన్నారు.రాష్ట్రంలో 5.30కోట్ల మందికి క్యాన్సర్ స్క్రినింగ్ టెస్టులు చేయిస్తామన్నారు.విలేజీ క్లినిక్‌లు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు,సామాజిక ఆరోగ్యకేంద్రాలకు మౌలిక వసతులు కల్పిస్తామన్నారు.

## ఎపికి ఉత్తరప్రదేశ్ ఐఎఎస్ క్యాడరు

# రాజమౌళి డిప్యుటేషన్‌కు కేంద్రం ఆమోదం

**విజయవాడ,జూలై 17,ప్రభాతవార్తప్రతినిధి:** ఉత్తరప్రదేశ్ క్యాడర్‌కు చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి ఏవీ రాజమౌళిని ఇంటర్ క్యాడర్ డిప్యుటేషన్‌పై ఆంధ్రప్రదేశ్‌కు పంపించేందుకు కేంద్రం ఆమోదం తెలిపింది. తొలుత మూడేళ్లపాటు ఆయన ఏపీలో డిప్యుటేషన్‌పై కొనసాగేందుకు అనుమతిచ్చింది. ఈ మేరకు కేంద్ర సిబ్బంది, శిక్షణ వ్యవహారాల శాఖ (డిఓపీటీ) డైరెక్టర్ సాక్షి మిత్తల్ ఈ నెల 6న జారీచేసిన ఉత్తర్వులు మంగళవారం వెలుగుచూశాయి.
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాజమౌళిని ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంఓ)లోకి తీసుకోనుంది. ఆయన ఏపీలో రిపోర్టు చేయగానే ఉత్తర్వులు వెలవడనున్నాయి. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన రాజమౌళి 2003 బ్యాచ్ ఉత్తర్‌ప్రదేశ్ క్యాడర్ ఐఏఎస్ అధికారి. టిడిపి ప్రభుత్వంలో 2015-19 మధ్య ముఖ్యమంత్రి కార్యదర్శిగా సీఎంఓలో పనిచేశారు. ప్రస్తుతం ఉత్తర్‌ప్రదేశ్ హోంశాఖ ముఖ్య కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

# నేను చేస్తున్నా..

>> సైబర్ భద్రత గురించి చర్చించినట్లు చెప్పారు. మరో వైపు డీప్ ఫేక్‌ల దుర్వినియోగంపై ప్రదాని మోడీ ఆందోళన వ్యక్తం చేశారు. దాని ప్రతికూల ప్రభావాలను తగ్గించడానికి చర్యలను ఇప్పటికే ప్రారంభించినట్లు తెలిపారు.ఎవరూ తప్పుదోవ పట్టకుండా ఉండటానికి మనం ఎఐ కంటెంట్‌ను వాటర్ మార్కింగ్ చేస్తూ ఉపయోగించాలని ప్రధాని మోడీ వెల్లడించారు. మోడీ,బిల్ గేట్స్ భారతదేశ ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ,టీకా, సాంకేతిక, మహిళాశక్తి, వాతావరణ మార్పుల గురించి మాట్లాడారు. 2023 జీ20 సమ్మిట్ సందర్భంగ ఎఐ ఎలా ఉపయోగించారో ప్రధాని మోడీ చెప్పారు. కాశీ తమిళ సంగమం కార్యక్రమంలో ఎఐ తన హిందీ ప్రసంగాన్ని తమిళంలో ఎలా అనువదించిదనే విషయాలను ప్రధాని ప్రస్తావించారు.

# ఎన్‌కౌంటర్

>> సాయంత్రం 6 గంటలకు పైగా అడపాదడపా కొనసాగాయి. ఈ ప్రాంతంలో సోదాల్లో ఇప్పటి వరకు 12 మావోయిస్టుల మృతదేహాలు లభ్యమయ్యాయి. 3 ఏకే47, 2 ఐఎన్‌ఎస్‌ఏఎస్, 1 కార్బైన్, 1 ఎస్‌ఎల్‌ఆర్ సహా 7 ఆటోమెటిక్ ఆయుధాలు ఇప్పటి వరకు స్వాధీనం చేసుకున్నారు. చనిపోయిన మావోయిస్టుల్లో తిప్పగడ్డ దళం ఇంచార్జి డివిసిఎం లక్ష్మణ్ అత్రం అలియాస్ విశాల్ అత్రం ఒకరిగా గుర్తించారు. ఈ ఎదురుకాల్పుల్లో సీ -60 పార్టీకు చెందిన ఒక ఎస్సై, మరో ఇద్దరు జవాన్‌లకు గాయాలయ్యాయి.

# తెరచుకున్న ఆల్మట్టి గేట్లు

## సమ్మక్క బ్యారేజిలో పెరుగుతున్న గోదావరి నీటిమట్టం



**హైదరాబాద్, జూలై 17,ప్రభాతవార్త:** లాల్ బహదూర్ శాస్త్రీ ఆలమట్టి డ్యామ్ గేట్లు బుధవారం సాయంత్రం ఎత్తి 65వేల క్యూసెక్కుల నీటిని దిగువకు కృష్ణానదిలో వదులుతున్నారు. ఆలమట్టి జలాశయంలోకి గత పది గంటలల్లో సగటున 81,333క్యూసెక్‌ల నీరు వచ్చి చేరింది. ప్రస్తుతం ఆలమట్టిలో1,04,050 క్యూసెక్కుల వరద నీరు వస్తున్నది. ఆలమట్టి నీటిమట్టం 100 టిఎంసిలకు చేరుకొంది. పశ్చిమకనుమల్లో విస్తారంగా వర్షాలు కురుస్తుండటంతో వరధ ఉధృతి బుధవారం మధ్యాహ్నం వరకు పెరిగింది. డ్యామ్ బ్యాక్‌వాటర్‌కారణంగా మహారాష్ట్రాలో ముంపు సమస్య తలేత్తే అవకాశం ఉండటంతో అధికారులు అప్రమత్తమైనారు. ఆలమట్టిలో గరిష్టంగా 129.72 టిఎంసిల నీరు నిల్వచేసే అవకాశం ఉంది. నారాయణపూర్ రిజర్వాయర్‌కు జలకళ వచ్చింది ప్రస్తుతం అందులో 30.48టిఎంసిల నీరు ఉంది. గరిష్టంగా 33.313టిఎంసిల నీరు అందులో నిల్వచేసే సామర్థ్యం ఉంది. ప్రస్తుతం నారాయణపూర్ జలాశయంకు 55వేల కూసెక్కుల నీరు వచ్చి చేరుతోన్నది. దిగువకు 20,040 క్యూసెక్కులు వదులు తున్నారు. పశ్చిమ కనుమల్లో వర్షాలు తగ్గడంతో నీటి ప్రవాహం కూడా తగ్గుముఖం పట్టే దారిలో ఉంది. గత ఏడాది కంటే 10రోజుల మందే ఆలమట్టి డ్యామ్ గేట్లు ఎత్తడం జరిగింది. గత ఏడాది జూలై 27న ఆలమట్టి గేట్లు ఎత్తారు. తుంగభద్రలో 24గంటలో సగటున 49522 క్యూసెక్కుల వరద వచ్చిచేరుతున్నది. ఇక్కడ గరిష్టంగా 105టిఎంసిలు నిలువుకొనే సామర్థ్యం కలిగిన రిజర్వాయర్‌లో 39.72 టిఎంసిలనీరు వచ్చి చేరింది. గోదావరి నదిలో ప్రాణహితకు ఎగువన నీటి వరద అతి తక్కువగా ఉంది. ప్రాణహిత గోదావరిలో విలీనమైన తరువాత కాళేశ్వరం నుంచి నీటి ప్రవాహం పెరుగుతున్నది. ములుగుజిల్లా కన్నాయి గూడెం మండలంలోని తుపాకులగూడెం సమ్మక్క బారేజ్ వద్ద గోదావరి నీటి మట్టం క్రమంగా పెరుగుతోన్నది, బుధవారం ఎగువనుంచి 86,630 క్యూసెక్కులవరద వస్తుండటంతో నీటి మట్టం 74.50మీటర్లకు పెరిగింది.

# ఎయిర్‌పోర్టులు

హామీని అమలు చేస్తోందన్నారు.ఎక్కడా అవినీతికి తావులేకుండా కేంద్రంలోను,రాష్ట్రంలోను ఎన్డీఏ ప్రభుత్వ పాలన ప్రజాసంక్షేమ దిశలో సాగుతుందన్నారు.ప్రధాని మాత్రమే దేశాన్ని ప్రపంచంలో అగ్రదేశంగా నిలపగలరన్నారు.భారత్ ఇప్పటికే అగ్రరాజ్యాలు సరసన భారత్ నిలిచిందన్నారు.

# తుంగభద్రకు పోటెత్తిన వరద

**రాయదుర్గం, జులై 17 ప్రభాతవార్త:** ఆంధ్ర, కర్ణటక రాష్ట్రాలకు వరప్రదాయిని అయిన కర్ణాటక రాష్ట్రంలోని హోస్‌పేట వద్ద ఉన్న తుంగభద్ర జలాధయానికి వరద నీరు పోటెత్తుతోంది. కర్ణాటకలోని ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు తుంగభద్ర జలాశయానికి వరదనీరు అధిక సంఖ్యలో చేరుతోంది. బుధవారం డ్యాంలోకి 63,320క్యూసెక్కులు ఇన్‌ఫ్లో ఉండగా, అవుట్‌ఫ్లో 212క్యూసెక్కులు నమోదైంది. తుంగభద్ర డ్యాం గరిష్ట నీటి నిలువ 105.788 సామర్థ్యానికి గానూ ప్రస్తుతం 39.718టిఎంసీలు నీరు నిలువ ఉందని డ్యాం సెక్షన్ అధికారి రాఘవేంద్ర తెలిపారు. దీంతో నియోజకవర్గంలోని డి.హీరేహాళ్, బొమ్మనహాళ్, కణేకల్లు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# ఇది ప్రజల పాలన

>> ఇచ్చిన హామీలను అమలు చేసుకుంటూ వెళ్తున్నామని అన్నారు. దానికి నిదర్శనం చంద్రబాబు అధికారం చేపట్టిన వెంటనే పెట్టిన ఐదు సంతకాలు, పెంచిఇచ్చిన పెన్షన్, ఉచిత ఇసుక,ధాన్యం బకాయిల చెల్లింపులు ఈ మాదిరిగానే అన్నా క్యాంటీన్లను కూడా త్వరలోనే ప్రారంభిస్తామని మంత్రి తెలిపారు. అభివృద్ధే ధ్యేయంగా పనిచేయబోతున్నామని అన్నారు.
అనంతపురం జిల్లా నుంచి కూడా భూ సమస్యలపై ఫిర్యాదలు వచ్చాయని, వాటి పరిష్కారానికి కృషిచేస్తానని మంత్రి తెలిపారు. ఈ ఐదు సంవత్సరాల్లో ల్యాండ్, వైన్, శ్యాండ్, గంజాయితో వారు దోచుకోవటం, దాచుకోవటం తప్ప ఈ రాష్ట్రానికి వైఎస్సార్సీ నేతలు చేసిన మేలు ఒక్కటీ లేదన్నారు. ఎక్కడా చూసినా భూదందాలు, గంజాయి కన్పిస్తుందన్నారు. వచ్చిన ఫిర్యాదులు అన్నీ అవేనని తెలిపారు. రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టిన వైఎస్సార్సీ నేతలు మాట్లాడటానికి కూడా అనర్హులు అని వ్యాఖ్యానించారు. వారి గురించి మేం మాట్లా డాల్సిన అవసరం లేదన్నారు. ప్రజలు ఎన్డీయే కూటమిని నమ్మి సంపూర్ణమైన మెజార్టీ ఇచ్చారన్నారు. ప్రజలు ఏం ఆశిస్తున్నారో మాకు అర్థమైందని తెలిపారు. ప్రజల ఆశలను నిలబెడతామన్న నమ్మకం మాకుందని మంత్రిసవిత అన్నారు.

# కెమికల్ పరిశ్రమలో ప్రమాదం

>> కల్ ్స పరిశ్రమలో జరిగిన ప్రమాదంపై ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదంపై ఆరా తీశారు. వసంత కెమికల్ ప్రొడక్షన్ బ్లాక్ సిక్స్‌లో కెమికల్స్‌లో రియాక్టర్‌కు చెందిన సేఫ్టీ రిలీఫ్ వాల్ వైఫల్యం వల్ల ఈ ప్రమాదం జరిగినట్లు గుర్తించారు. ఈ ప్రమాదం జరిగిన వెంటనే పెద్ద ఎత్తున పరిశ్రమ నుంచి మంటలు వ్యాపించడంతో సమీపంలోని కార్మికులు పరుగులు తీశారు. ప్రమాదంలో గాయపడిన కార్మికుడిని హుటాహుటిన అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనలో ఒడిశాకు చెందిన 43ఏళ్ల ప్రదీప్ గౌడ్ తీవ్ర గాయాలపాలై అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించినట్లు తెలిపారు. ప్రమాదం జరిగిన పరిశ్రమ ఘటన స్థలాన్ని ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ సందర్శించి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రమాద సంఘటనపై పూర్తి వివరాలు తెలియజేయాలని ఆదేశించారు. భద్రతకు ప్రాధాన్యమిచ్చి విధివిధానాలు పాటించాలని యాజమాన్యాన్ని హెచ్చరించారు పరిశ్రమలో భద్రభద్రతా చర్యలు పక్కాగా చేపటా ్టలన్నారు. మృతుని కుటుంబానికి 35 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా అందజేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఘటనా స్థలాన్ని టిడిపి నియోజకవర్గం ఇన్‌చార్జి ప్రగడ నాగేశ్వరరావు సందర్శించి పరిశీలించారు. పరిశ్రమలో జరిగిన ప్రమాదంపై తమ అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించడంతో ఘటనా స్థలాన్ని సందర్శించి బాధితులను ఓదార్చడం జరిగిందన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామన్నారు.
ప్రమాదం జరిగిన పరిశ్రమ ఆస్థలాన్ని డీఎస్పీ సత్యనారాయణ ఆర్డీవో చిన్నికృష్ణ రెవెన్యూపోలీసు అధికారుల బృందం పరిశీలన చేశారు. ప్రమాదానికి గలకారణాలపై పర్యవేక్షణచేశారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన బాధితుని మృతదేహాన్ని అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రిలో భద్రపరచడం జరిగిందని బంధువులకు సమాచారం ఇవ్వడం జరిగిందని అనంతరం పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప ్పగించడం జరుగుతుందని స్దానిక పోలీసు అధికారులు తెలిపారు.

## వారం - వర్జ్యం

తేది : 18-07-2024, గురువారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, దక్షిణాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
ద్వాదశి రా.8.45
జ్యేష్ఠ రా.3.25
వర్జ్యం ఉ.8.51-10.28
దు.ఉ.10.11-11.03
2) మ.3.24-4.16
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** నూతన పరిచయాలు పెరుగును. సంతానానికి కార్యజయం జరుగుతుంది.

**వృషభం :** మిత్రులతో కలిసి ఆనందంగా గడుపుతారు. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు పొందుతారు.

**మిథునం:** ఇంటా బయటా అనుకూలంగా వుండును. కొత్తకార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**కర్కాటకం :** పనులలో జాప్యం జరిగిన చివరికి పూర్తి చేస్తారు. ఆర్థిక పరిస్థితి కొంత మెరుగుపడుతుంది.

**సింహం:** ముఖ్యమైన నిర్ణయాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకుంటారు.

**కన్య :** పనులు నెమ్మదిగా సాగుతాయి. ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు.

**తుల :** కుటుంబ సభ్యులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. పనులు నిదానంగా సాగుతాయి.

**వృశ్చికం:** నూతన మిత్రులు పరిచయమై సాయం అందిస్తారు. కాంట్రాక్టులు పొందుతారు.

**ధనుస్సు:** ముఖ్యమైన వ్యవహారాలలో అవరోధాలు ఏర్పడిన అధిగమించి ముందుకు సాగుతారు.

**మకరం:** మిత్రుల నుండి శుభవార్తలు అందుకొంటారు. పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**కుంభం:** పనులు చకచక సాగుతాయి. ఆర్థిక ఇబ్బందుల నుండి బయట పడతారు.

**మీనం :** ఆకస్మిక ప్రయాణాలలో తొందరపాటు నిర్ణయాలు వద్దు. ఆరోగ్యం వాహనాల విషయంలో నిర్లక్ష్యం తగదు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

THE GOVERNMENT OF BODOLAND
Results of 17/07/2024
M.R.P. ₹.2/-

SINGAM SERIES Dr No:3
1st Prize Rs.100000/- 199261
2nd Prize Rs.7000/- 18684
3rd Prize Rs.3500/-
07844 15548 23410 27874 44246
69273 70635 85868 93291 96955
4th Prize Rs.200/-
0432 0579 0843 1080 1923
2071 2129 4673 8447 9213
5th Prize Rs.100/-
0777 2078 2577 3300 4731
4771 5847 6446 7044 9696
6th Prize Rs.50/-
0069 1747 3928 5546 6589 8716
0226 1774 4099 5575 6610 8745
0233 1890 4307 5745 6623 9051
0358 1945 4444 5912 6988 9085
0508 2318 4576 5954 7147 9111
0726 2360 4600 5990 7216 9309
0828 2540 4876 6052 7465 9358
0882 2799 4922 6140 7503 9362
1007 2844 4982 6188 7575 9418
1034 2975 5075 6273 7634 9774
1207 3081 5089 6358 7663 9792
1383 3186 5198 6384 7880 9808
1504 3351 5199 6402 7902 9875
1587 3589 5377 6442 8054 9929
1641 3637 5398 6475 8162 9959
1720 3839 5476 6479 8265
1735 3844 5485 6496 8512

KUIL SERIES Dr No:3
1st Prize Rs.100000/- 622734
2nd Prize Rs.7000/- 21682
3rd Prize Rs.3500/-
09328 14525 14733 29601 33821
44313 48575 59263 60674 61673
4th Prize Rs.200/-
0277 0725 1172 1237 1740
2971 4160 4534 5132 7121
5th Prize Rs.100/-
0618 0763 2486 2807 2818
3202 5236 7315 7729 8149
6th Prize Rs.50/-
0097 2657 3588 5583 7260 8704
0120 2766 3625 5589 7276 8720
0177 2781 3630 5663 7292 8871
0181 2812 3681 5694 7515 9296
0428 2834 3691 5766 7752 9336
0872 2972 3754 5831 7785 9353
0936 3012 3758 5873 7830 9373
1372 3051 3954 6132 7895 9508
1510 3086 4068 6253 8047 9582
1565 3095 4280 6264 8106 9681
1605 3187 4542 6493 8239 9694
1668 3229 4669 6520 8240 9799
1736 3311 4843 6580 8262 9874
1768 3370 5084 6653 8358 9889
2207 3374 5165 6679 8549 9995
2385 3487 5405 6855 8574
2427 3558 5524 6893 8616

ROSA SERIES Dr No:3
1st Prize Rs.100000/- 927748
2nd Prize Rs.7000/- 93508
3rd Prize Rs.3500/-
06437 12018 20863 21290 32299
34525 35037 42105 53644 59527
4th Prize Rs.200/-
0726 1336 2449 2512 3253
5014 8017 8494 8598 8873
5th Prize Rs.100/-
2385 3064 3206 3441 3964
5583 7350 8578 8602 9124
6th Prize Rs.50/-
0063 1632 2971 4808 6432 8182
0069 1713 3044 4917 6498 8399
0098 1815 3077 4959 6586 8478
0315 2006 3219 5068 6636 8563
0391 2053 3221 5081 6653 8570
0784 2060 3405 5183 6658 8624
0881 2181 3463 5206 6834 8693
0972 2326 3466 5412 6929 8867
0995 2391 3514 5451 7114 9244
1026 2458 3589 5567 7202 9364
1035 2549 3765 5816 7310 9677
1117 2590 3769 5984 7327 9747
1219 2592 3848 6028 7568 9821
1255 2618 4126 6033 7624 9884
1360 2705 4590 6102 7729 9893
1402 2812 4608 6216 7730
1430 2931 4794 6386 8148

DEAR SERIES Dr No:3
1st Prize Rs.100000/- 561431
2nd Prize Rs.7000/- 50602
3rd Prize Rs.3500/-
07991 22921 24677 41082 51657
66218 82174 83501 88153 95526
4th Prize Rs.200/-
0368 0420 0553 0729 0873
2453 2627 5591 7348 9805
5th Prize Rs.100/-
0549 1001 1265 1866 2688
3423 3439 3708 5405 8501
6th Prize Rs.50/-
0085 1805 3773 4891 6745 8459
0260 1873 3835 4963 6758 8469
0296 2152 3893 4989 6826 8589
0412 2156 3924 5045 7093 8850
0627 2186 3955 5093 7140 8907
0698 2417 3974 5605 7254 9030
0705 2420 3981 5698 7291 9316
0715 2555 3984 5866 7380 9331
0858 2753 4265 5874 7433 9436
0882 2755 4469 6082 7709 9453
1228 2836 4675 6121 7914 9523
1252 3004 4722 6233 7947 9543
1382 3050 4743 6320 8000 9676
1454 3247 4748 6328 8077 9880
1676 3490 4777 6431 8113 9930
1698 3529 4792 6547 8117
1773 3544 4835 6663 8213

THANGAM SERIES Dr No:3
1st Prize Rs.100000/- 658150
2nd Prize Rs.7000/- 26749
3rd Prize Rs.3500/-
03317 19532 26364 32008 35574
37196 38679 39051 52794 91258
4th Prize Rs.200/-
0755 0762 1787 1996 3318
4813 5086 8275 9206 9917
5th Prize Rs.100/-
0514 1275 1515 2779 3162
4537 5375 7749 8574 9826
6th Prize Rs.50/-
0063 1397 3347 5221 7121 8640
0223 1566 3360 5267 7356 8701
0313 1576 3380 5281 7357 8894
0362 1820 3429 5719 7444 8936
0426 1858 3697 5827 7480 9138
0596 1953 3728 5865 7715 9299
0621 2027 3841 5896 7738 9349
0774 2077 4079 6006 7804 9430
0833 2150 4297 6092 8005 9527
0837 2438 4314 6273 8080 9531
0998 2482 4463 6548 8081 9642
1015 2677 4597 6574 8180 9780
1130 2748 4651 6610 8264 9858
1167 2774 4811 6677 8314 9878
1178 2807 4821 6782 8384 9983
1215 2854 4857 6838 8468
1220 2914 5067 6892 8522

NALLANERAM SERIES Dr No:3
1st Prize Rs.100000/- 875701
2nd Prize Rs.7000/- 06715
3rd Prize Rs.3500/-
03314 04233 10531 26548 30073
56103 78933 83726 93841 97413
4th Prize Rs.200/-
0254 2317 5108 5193 6800
7134 7256 7984 8351 9524
5th Prize Rs.100/-
0536 3691 3758 4032 4448
4923 5007 5170 8364 9602
6th Prize Rs.50/-
0024 1974 3425 5839 6901 8373
0070 1986 3432 5894 6920 8908
0209 2010 3438 5931 6967 8972
0472 2069 3564 6310 7211 8982
0498 2128 3746 6316 7597 9073
0553 2256 3788 6361 7661 9082
0762 2261 4013 6421 7696 9140
0881 2265 4040 6425 7782 9216
0920 2443 4196 6461 7820 9469
0960 2695 4338 6463 7862 9569
1040 2714 4391 6525 7912 9678
1414 2722 4658 6613 7940 9739
1546 2731 5187 6631 7996 9757
1793 2770 5538 6701 8029 9807
1896 2973 5647 6754 8229 9918
1940 3046 5678 6816 8327
1945 3058 5736 6893 8370

THE GOVERNMENT OF BODOLAND
Results of 17/07/2024
M.R.P. ₹.2/-

KUMARAN SERIES Dr No:3
1st Prize Rs.100000/- 726322
2nd Prize Rs.7000/- 56594
3rd Prize Rs.3500/-
05465 09457 11608 24114 24347
26906 48080 50392 87192 90680
4th Prize Rs.200/-
0898 1348 1364 1394 1444
2647 4121 7025 8928 9897
5th Prize Rs.100/-
0661 1043 1725 5085 5786
6736 8394 8448 8846 8869
6th Prize Rs.50/-
0248 1765 3004 4475 6510 8231
0256 1772 3008 4521 6563 8387
0329 1928 3067 4536 6658 8524
0362 1966 3137 4663 6660 8538
0569 1973 3234 4772 6705 8574
0586 2018 3325 4853 6783 8682
0774 2062 3389 4976 6901 8786
0782 2371 3516 4979 6943 8791
0952 2396 3522 5084 6992 9212
1076 2405 3709 5312 7319 9228
1121 2544 3777 5378 7366 9651
1223 2547 3961 5408 7420 9766
1253 2594 3969 5446 7585 9882
1467 2786 4064 5845 7644 9971
1510 2817 4372 5892 7739 9996
1550 2861 4405 5910 7891
1745 2961 4416 5979 7975

VISHNU SERIES Dr No:3
1st Prize Rs.100000/- 845444
2nd Prize Rs.7000/- 75715
3rd Prize Rs.3500/-
04707 25155 41896 42436 49583
55546 67215 78312 91824 99285
4th Prize Rs.200/-
0236 0874 1136 2716 4728
4754 5043 5909 9427 9622
5th Prize Rs.100/-
0815 2118 2562 3326 4300
4399 5181 6962 7654 8658
6th Prize Rs.50/-
0103 1693 3296 4983 5925 8345
0146 1717 3370 4984 6217 8346
0278 1783 3445 5026 6362 8455
0383 1813 3682 5142 6563 8700
0384 2011 3791 5164 6571 8768
0530 2017 3953 5290 6636 8914
0594 2319 4183 5310 6747 8953
0595 2387 4269 5322 6779 9011
0749 2423 4375 5471 6950 9017
0762 2432 4384 5514 7038 9053
0882 2613 4419 5611 7094 9061
1012 2636 4480 5633 7241 9432
1150 2779 4530 5634 7315 9465
1171 2870 4563 5648 7451 9491
1264 2901 4602 5657 7465 9847
1273 2994 4669 5663 7879
1636 3131 4981 5828 8007

SWARNALAXMI SERIES Dr No:3
1st Prize Rs.100000/- 952801
2nd Prize Rs.7000/- 74315
3rd Prize Rs.3500/-
17833 39417 39987 41518 52139
63226 63537 74934 85543 96106
4th Prize Rs.200/-
0955 1129 2231 3581 4998
7090 7153 7227 9133 9268
5th Prize Rs.100/-
0051 0328 0719 0773 1160
2822 3246 5459 8015 8758
6th Prize Rs.50/-
0102 1420 2770 5004 7106 8734
0247 1476 2776 5038 7254 8751
0316 1511 2832 5099 7374 8793
0413 1567 2915 5343 7427 8806
0550 1589 3022 5399 7447 8809
0697 1632 3590 5424 7525 8841
0791 1707 3773 5506 7602 9054
0859 1912 3774 5624 7703 9094
0965 1961 3900 5941 7763 9427
0974 2003 3906 5967 7835 9584
1031 2026 3938 6380 8297 9597
1115 2188 3973 6559 8339 9748
1180 2335 4006 6642 8412 9804
1187 2361 4229 6650 8425 9823
1225 2489 4496 6691 8648 9888
1311 2636 4602 6710 8680
1404 2683 4905 6943 8700

LION SERIES Dr No:3
1st Prize Rs.100000/- 449176
2nd Prize Rs.7000/- 51958
3rd Prize Rs.3500/-
16900 27715 38527 49948 51469
62297 73687 84687 95335 95845
4th Prize Rs.200/-
0274 1759 4566 5135 5211
6385 7143 7169 7361 9985
5th Prize Rs.100/-
1152 1641 2184 2298 4278
6717 7511 8312 9213 9971
6th Prize Rs.50/-
0048 1428 3376 5268 6995 8828
0161 1507 3537 5271 7104 8878
0246 1823 3539 5424 7266 8905
0332 1864 3550 5427 7306 8946
0410 2054 3565 5555 7370 9000
0413 2100 3708 5682 7490 9085
0487 2185 3753 5756 7914 9319
0500 2200 3941 5892 8025 9330
0581 2353 4019 5905 8041 9445
0601 2370 4066 6121 8090 9447
0696 2426 4185 6123 8163 9536
0771 2690 4216 6210 8297 9724
0959 2759 4279 6339 8513 9784
0972 3150 4283 6368 8562 9788
1151 3195 4626 6397 8605 9858
1153 3207 4659 6923 8760
1166 3303 4991 6931 8783

THE GOVERNMENT OF BODOLAND
Results of 17/07/2024
M.R.P. ₹.10/-
DrawDate on:17/07/24

NAGARAJA SERIES Dr No:3
1st Prize Rs.5000/- N 575969
2nd Prize Rs.1000000/- 754174
3rd Prize Rs.7000/- 95944
4th Prize Rs.3500/-
09337 20069 31952 38813 43399
52316 52641 66952 72294 73698
5th Prize Rs.200/-
2011 2418 2499 2778 4013
6682 6957 7332 8438 8569
6th Prize Rs.100/-
1237 2096 3040 5357 5611
5888 6289 9681 9780 9960
7th Prize Rs.50/-
020 157 236 343 486
538 619 710 857 958
8st Prize Rs.100000/- 575969
9st Prize Rs. 50000/- 75969
10st Prize Rs. 30000/- 5969
11st Prize Rs. 1000/- 969
12st Prize Rs. 100/- 69
13st Prize Rs. 10/- 9

FUTURE SERIES Dr No:3
1st Prize Rs.5000/- F 717379
2nd Prize Rs.1000000/- 314435
3rd Prize Rs.7000/- 53097
4th Prize Rs.3500/-
16670 21395 31389 35173 40131
40993 48476 49384 66191 75277
5th Prize Rs.200/-
0378 0404 2552 5285 5442
6279 6649 6992 7142 9214
6th Prize Rs.100/-
0084 0164 3865 4742 5658
5848 6598 7384 7996 9381
7th Prize Rs.50/-
061 119 234 338 480
593 632 714 825 908
8st Prize Rs.100000/- 717379
9st Prize Rs. 50000/- 17379
10st Prize Rs. 30000/- 7379
11st Prize Rs. 1000/- 379
12st Prize Rs. 100/- 79
13st Prize Rs. 10/- 9

# రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

## కేంద్ర మంత్రికి రాష్ట్రమంత్రి మండిపల్లె రామప్రసాద్‌రెడ్డి వినతి



కేంద్రమంత్రికి స్వాగతం పలుకుతున్న దృశ్యం

**మదనపల్లె, జులై 17 ప్రభాతవార్త :** రాష్ట్రంలోని పలు జిల్లాల్లో రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కేంద్ర రోడ్లు, రవాణా శాఖామంత్రి నితిన్‌గడ్కరికి రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖామంత్రి మండిపల్లె రామ ప్రసాద్‌రెడ్డి విన్నవించారు. బుధవారం కేంద్ర మంత్రి అన్నమయ్య జిల్లా మదనపల్లె పర్యటనకు విచ్చేశారు. ఇందులో భాగంగా కేంద్ర మంత్రికి స్వాగతం పలికి రోడ్ల అభివృద్ధికి సంబంధించి వినతిపత్రం అందజేశారు. రాజంపేట-రాయచోటి-కదిరి రహదారి-రాష్ట్ర రహదారినుంచి జాతీయ రహదారి వరకు 135కిలోమీటర్లు అప్‌గ్రేడషన్ చేయాలని విన్నవించారు. అదే విధంగా రాజంపేట-రాయచోటి-కదిరి రాష్ట్ర హైవే ఈ రహదారి మూడు జాతీయ రహదారులతో అనుసంధానం అవుతోందని, రాజంపేట వద్ద ఎన్‌హెచ్ 716 (రేణిగుంట-కడపరోడ్డు) రాయచోటి వద్ద ఎన్‌హెచ్ 40 (కర్నూల్-చిత్తూరు- రాణిపేట రోడ్డు),

కదిరి వద్ద ఎన్‌హెచ్ 42(ఉరవ కొండ-అనంతపురం- కదిరి- మదనపల్లె-క్రిష్ణగిరిరోడ్డు), ఎన్‌హెచ్ 40కి సంబంధించి కడప-రాయచోటిరోడ్డు రెండు లైన్లు చదును చేయబడిన వైపు నుండి నాలుగు లైన్ల వరకు విస్తరించడం చేయాలన్నారు. సిఆర్‌ఎఫ్ పథకం కింద 72,180కిలోమీటర్లు ఆరు రోడ్లు విస్తరణ రూ.109.70కోట్లు మంజూరు చేయాలన్నారు. అన్నమయ్య జిల్లాలో మౌళిక రంగ అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కేంద్రమంత్రిని విన్నవించారు. మంత్రితో పాటు మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్‌బాషా మదనపల్లె నియోజకవర్గంలోని రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు. గత ప్రభుత్వం హయాంలో రోడ్లు మరమ్మత్తు పనులు చేపట్టక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తంబళ్లపల్లె ఇన్‌చార్జ్ దాసరిపల్లె జయచంద్రారెడ్డి, రాష్ట్ర తెలుగుయువత శ్రీరామ్‌చినబాబు నాయకులు పాల్గొన్నారు.

# ఉద్యోగులపై తప్పుడు కేసులు ఎత్తివేయాలి

## ఎన్జీవో అధ్యక్షుడు శివారెడ్డి

**విజయవాడ.జూలై 17,ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో ఉద్యోగులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని ఎన్జీవో అధ్యక్షుడు శివారెడ్డి కోరారు. జీపీఎస్ రద్దుపై పోరాడిన 1500 మంది ఉద్యోగులపై తప్పుడు కేసులు పెట్టి అనేక ఇబ్బందులకు గురి చేసారన్నారు. ఈ కేసులన్నింటిని ఎన్డీయే ప్రభుత్వం రద్దు చేయాలన్నారు.ఆ మేరకు ఏపీఎన్జీవోస్ ఒక ప్రకటన విడుదల చేసింది. గత ప్రభుత్వం ఉద్యోగులను అనేక విధాలుగా ఇబ్బందుల పాలు చేసినట్లు అభియోగించారు. మాజీ సీఎం జగన్ పాలనలో ఉద్యోగులకు జరిగిన అన్యాయాలను ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్డీయే ప్రభుత్వం చక్కదిద్దాలని విజ్ఞప్తి చేశారు. వైకాంగ్రెస్ పార్టీ సర్కారు ఉద్యోగులు పొదుపు చేసుకున్న జీపీఎస్ సొమ్ములను వాడేసుకుంది. రూ.25 వేల కోట్లకకు పైగా బకాయిలి చెల్లించాల్సి ఉంది. హెల్త్‌కార్డులు పనిచేయక తీవ్ర ఇబ్బందులు పడ్డాం. మా హక్కులపై మాట్లాడనివ్వకుండా అడుగడుగునా నిర్బంధాలు విధించింది. కొందరికి అడ్డగోలుగా అధికారాలు కట్టబెట్టింది. అందుకే ఎన్నికల్లో ఉద్యోగ సంఘాలు వైకాపాకు బుద్ధి చెప్పి ఎన్డీయేకు మద్దతుగా నిలిచియా'ని పేర్కొన్నారు. ఓపీఎస్‌ను అమలు చేయాలన్న ఉద్యోగుల ఆకాంక్షను ఈ ప్రభుత్వం నెరవేరుస్తుందని శివారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వపాలనలో ఉద్యోగులకు జరిగిన అన్యాయంపై శ్వేతపత్రం విడుదల చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సీఎంను కోరారు.

# తిరుమల సమాచారం

## 24న తిరుమలలో పల్లవోత్సవం



**తిరుమల,జులై 17ప్రభాతవార్తప్రతినిధి:** మైసూరు మహారాజు జన్మించిన ఉత్తరాభాద్ర నక్షత్రం పురస్కరించుకుని ఈనెల 24వతేదీ పల్లవోత్సవం తిరుమలలో జరగనుంది. ఆరోజు సాయంత్రం సహస్రదీపాలంకారసేవ అనంతరం శ్రీదేవిభూదేవిసమేత మలయప్ప స్వామి ఊరేగింపుగా కర్నాటక సత్రానికి వేంచేపు చేస్తారు. అక్కడ కర్నాటక రాష్ట్రప్రభుత్వ ప్రతినిధులు, మైసూరు సంస్థానం ప్రతినిధులు స్వామిఅమ్మవార్లకు ఆహ్వానం పలికి ప్రత్యేక హారతి సమర్పిస్తారు. మైసూరు మహారాజు జ్ఞాపకార్థం దాదాపు 300 సంవత్సరాల నుండి తిరుమలలో పల్లవోత్సవం జరుగుతోంది. స్వామి అమ్మవార్తలకు పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించి భక్తులకు పంపిణీ చేస్తారు.

## మొగలిచెర్ల దత్తక్షేత్రంలో 21న గురుపౌర్ణమి మహోత్సవం

**తిరుపతి,జులై 17ప్రభాతవార్తప్రతినిధి:** గురుపౌర్ణమి మహోత్సవం సందర్భంగా ఈనెల 21వతేదీ ఆదివారం నెల్లూరుజిల్లా లింగసముద్రం మండలం మొగలిచెర్లగ్రామం లోని అవధూత దత్తాత్రేయస్వామి మందిరంలో విశేష పూజలు జరుగుతాయి. ఆరోజు ఉదయం 5 గంటల నుండి 7గంటల వరకు దత్తాత్రేయ స్వామి విశేష సుప్రభాతసేవ, ఉదయం 7గంటల ఉండి రాత్రి 8గంటల వరకు దత్తాత్రేయస్వామి అంతరాలయ ప్రత్యక్ష దర్శనం ఉంటాయి. అంతేగాక గురుపౌర్ణమి సందర్భంగా ఆ రోజు ఉదయం 9.30గంటల నుండి మధ్యాహ్నం 1.30గంటల వరకు దత్తహోమం ,ఉత్సవమూర్తికి అభిషేకాలు జరుగుతాయి.

ఈహోమంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొనదలచిన భక్తులు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పవని నాగేంద్రప్రసాద్ 9908973699 ,9948742865నంబర్లకు సంప్రదించాలని కోరారు. 21వతేదీ మధ్యాహ్నం, రాత్రికి మందిరం వద్ద భక్తులకు అన్నప్రసాద వితరణ జరుగుతుంది.

# 15రోజుల హుండి ఆదాయం రెట్టింపు! -రూ.64.49కోట్లు రాబడి

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కలియుగవైకుంఠ వాసుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి జులైనెలలో 16రోజులు హుండీ ఆదాయం రోజువారీగా దాదాపు 4కోట్లు రూపాయలు పైమాటగానే చేకూరింది. గత రెండువారాలు భక్తుల రద్దీతో బాటు మొక్కుబడుల రూపంలో కానుకలు హుండీకి 64.49కోట్లు రూపాయలు వసూలైంది. ప్రతిరోజూ సరాసరి 4కోట్లురూపాయలు వరకు హుండీ ఆదాయం లభించింది. జులైలో వరుసగా 1వతేదీ సోమవారం 4.91కోట్లు రూపాయలు, 2వతేదీ 4.09కోట్లు, 4న 4.23కోట్లు, 9వతేదీ 4.51కోట్లు, 11న 4.23కోట్లు, 12న 4.69కోట్లు, 15న 4.72కోట్లు రూపాయలు అలాగే 16వతేదీ ఆణివార ఆస్థానం రోజున 4.15కోట్లు రూపాయలు వరుసగా హుండీకి రాబడి చేకూరింది. ఇక మిగిలిన రోజుల్లో సరాసరి 3.50కోట్ల రూపాయలు వరకు ఆదాయం రావడం విశేషం. స హజంగా వేసవిసెలవులు ఏప్రిల్, మే నెలలో, ఆ తరువాత సెప్టెంబర్, అక్టోబర్‌నెలల్లో హుండీ ఆదాయం 130కోట్లురూపాయలవరకు చేకూరు తుంది. జులైలో 16రోజులు ఆదాయం 64.49కోట్లు చేకూరడంతో నెలాఖరుకు 130కోట్ల రూపాయల వరకు హుండీ కానుకలు రావచ్చని టిటిడి అంచనా వేస్తోంది. ఇక భక్తుల విషయానికి వస్తే గత 16రోజులు సరాసరి 13లక్షలపైగానే భక్తులకు స్వామివారి దర్శనం కల్పించారు. 14న 84,797మందికి అనూహ్యంగా పెద్దసంఖ్యలో దర్శనం చేయించారు. మిగిలిన రోజుల్లో సరాసరి 65వేలనుండి 70వేలమంది వరకు భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. ప్రపంచంలోనే అత్యంత సంపన్నవంతమైన దేవుడుగా, ఏటా వార్షిక ఆదాయం ఐదువేల కోట్లరూపాయలు చేకూరుతున్న ఏడుకొండల శ్రీవేంకటేశ్వర స్వామి కోటీశ్వరుడుగానే గణాం కాలు చెబుతున్నాయి. గత ఏడాది జులైలో హుండీ ద్వారా 139.45కోట్లు రూపాయలు ఆదాయం చేకూరినట్లు రికార్డుల ద్వారా తెలుస్తోంది.



గుంతకల్లులో తనిఖీలు నిర్వహిస్తున్న డీఆర్‌ఎం విజయకుమార్

## గుంతకల్లులో విస్తృత తనిఖీలు నిర్వహించిన నూతన డిఆర్‌ఎం

**గుంతకల్లు రైల్వే, జూలై 17 ప్రభాతవార్త** ప్రయాణీకుల, వినియోగదారుల, రైల్వే సిబ్బంది అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి విభాగానికి చెందిన సిబ్బంది నిబద్ధతతో కష్టించి పనిచేయాలని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డీఆర్‌ఎం యం.విజయకుమార్ హితవు పలికారు. ఇటీవల డీఆర్‌ఎంగా గుంతకల్లుకు విచ్చేసిన ఆయన డివిజన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులు, మౌళిక సదుపాయాల కల్పనకు సంబంధించిన పనులు, భద్రత, విద్యుదీకరణ, డబ్లింగ్ రైలు మార్గాలకు సంబంధించిన పనులపై దృష్టి సారించి సెక్షన్ల వారిగా సంబంధిత అధికారులతో తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం గుంతకల్లు జంక్షన్‌లోని ప్రతి కార్యాలయంను సందర్శించి పనితీరును అడిగి తెలుసుకుంటూ పలు సలహా, సూచనలు చేశారు. కార్యక్రమంలో రైల్వే ఉన్నతాధికారులు సూదర్శన్‌రెడ్డి, వీరయ్య, ఎల్లయ్య, చంద్రశేఖర్, మనోజ్, శ్రావణ్‌కుమార్, స్టేషన్ మేనేజర్ యం.ఎల్.మీనా, చీఫ్ క్రూ కంట్రోకల్ జి.ఎస్.స్వామి, చీఫ్ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ జాఫర్‌ఖాన్, ఆయా విభాగాల సంబంధిత ఉన్నతాధికారులు, సీనియర్ సబార్డినేట్లు తదితరులు పాల్గొన్నారు.

# తన పుట్టిన రోజే చావు రోజంటూ ఎంపిడిఓ మెసేజ్

### బాధ్యులను వదలం: ఎమ్మెల్యే నాయకర్



ఆచూకీ తెలియని ఎంపిడిఓ వెంకటరమణ

**ప్రభాతవార్త జూలై17: నరసాపురం.** నరసాపురం ఎంపిడిఓ వెంకటరమణ ఆచూకీ గత 48 గంటలగా తెలియలేదు. పైగా ఆయన తన భార్యకు పంపిన మెసేజులో తన పుట్టిన రోజే తన చావు రోజు అని పంపడం అందుకు తగ్గట్టుగా ఆయన ఫోను విజయవాడ మధురానగర్ ఏలూరు కాలువ వద్ద ఆఖరిగా సిగ్నల్ కట్ అవ్వడం పలు అనుమానాలకు తావు ఇచ్చింది. బుధవారం సాయింత్రం వరకు ఆయన ఆచూకీ తెలియలేదు. సూసైడ్ నోట్‌తో పోలీసులు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. నరసాపురం సఖినేటిపల్లి రేవు మధ్య గల పంటు రేవుకు సంబంధించి వైసిపికి చెందిన చక్రవధానుల చిన దవేజి రూ.55 లక్షల వరకు బకాయి పడ్డారు. ఎన్నికల ఫలితాలు వచ్చేవరకు ఇవాళ రేపు అంటూ వాయిదాలు వేసారు దీంతో పై అధికారుల నుంచి ఎంపిడిఓపై ఒత్తిడి పెరిగింది. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి రావడంతో ఎంపిడిఓ చుట్టూ ఉచ్చుబిగిసింది. రేవు పాటకు సంబంధించి నరసాపురం మండలం,సఖినేటిపల్లి మండలం నుండి కమిటీ కూడా వుంది. ఈ కమిటీ తాజాగా సమావేశమై రేవు బకాయిలకు సంబంధించి నిర్ణయం తీసుకొంది. పాటదారునిని తొలగించి రేవును గత కొన్ని రోజులుగా నరసాపురం మండల పరిషత్ నిర్వహిస్తోంది.ఇందులో భాగంగా రూ.55 లక్షల బకాయిల వసూలుకు సంబంధించి సరైన సాల్వెన్సీలు,మౌకిక హామీలు లేకపోవడంతో పరిస్థితి మరింత జఠిలమైంది. ఈ నేపద్యంలో ఎంపిడిఓ 10వ తేదిన విధులకు సెలవుపెట్టి 20వ తేది వరకు సెలవు మంజూరు చేయమని కోరారు. ఆయన విజయవాడ సమీపంలోని కానూరు మహదేవపురం కాలనీలో కాపురం ఉంటున్నారు.ఈ నెల 15న మచిలీపట్నంలో పని వుంది అని చెప్పి ఇంటి నుండి వెళ్ళారు.16వ తేది అర్ధరాత్రి భార్యకు మెసేజ్ పెట్టడంతో ఆమె తీవ్ర మనస్థాపానికి గురై పెనమలూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు.దీంతో పోలీసులు గాలించగా ఆయన వాహనం మచిలీపట్నం రైల్వేస్టేషన్‌లో వుంది. పాటదారు దవేజి నుండి బకాయిలు వసూలు చేసే అవకాశం కనపడకపోవడంతో తాను ఈ ఉచ్చులో బలైపోయినట్లు భావించి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాన్‌కు లేఖ కూడా వ్రాసినట్లు వెళ్ళడైంది. వెంకటరమణ సహజంగా నిజాయితీపరుడని మాట పడడని చెబుతున్నారు. ఆయన కూడా తన లేఖలో తన పని చేస్తున్నంతకాలం ఎంతో నిజాయితీగా పని చేసానని రేవు వ్యవహారంలో మాత్రం చిక్కుకుపోయానని ఆవేదన వ్యక్తం చేస్తూ పెన్షన్ విషయంలో భార్యకు న్యాయం చేయాలని కోరినట్లు తెలిసింది.

వీటన్నిటిబట్టి ఎంపిడిఓ వెంకటరమణ ఏదో అఘాయిత్యానికి పాల్పడి వుంటారని వ్యవహారం సూసైడ్ లెటర్ వరకు వచ్చి ఉంటుందని భావిస్తున్నారు.నరసాపురం రేవు విషయంలో గతంలో కూడా ఒక ఎంపి డిఎం ఇలాగే బలైపోయిన చరిత్ర లేకపోలేదు.

# ప్రధాని మోడీ పాలనలో ప్రజలు సంతోషం

## - కేంద్రమంత్రి ఎస్‌పి సింగ్‌బాగల్



**తిరుమల,జులై 17ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రం లోని ఎన్‌డిఎ ప్రభుత్వం, ప్రధాని మోదీ పాలనలో ప్రజలకు సంక్షేమ పథకాలు మరింతగాచేరువవుతున్నాయని, అన్ని వర్గాల ప్రజలు సంతోషంగాఉన్నారని కేంద్రమంత్రి ఎస్‌పి సింగ్‌బాగల్ తెలిపారు. శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఆయన తిరుమలేశుని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# టిడిపి కూటమి ప్రభుత్వంతో రాష్ట్రానికి మంచిరోజులు:మంత్రి కొల్లురవీంద్ర



**తిరుమల,జులై 17ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల వేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో టిడిపి కూటమి ప్రభుత్వంలో మంచి రోజులు వచ్చాయని, రాష్ట్రం మరింత అభివృద్ధిదిశగా అడుగులు వేస్తోందని రాష్ట్రగనులు,ఎక్సైజ్‌శాఖమంత్రి కొల్లురవీంద్ర తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ నాయకత్వంలో రాష్ట్రానికి మంచిరోజులు వచ్చాయని అన్నారు. బుధవారం ఉదయం తిరుమలకు చేరుకున్న మంత్రి కొల్లు రవీంద్ర ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకుని వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు.

టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. మంత్రి వెంట తిరుపతి ఇన్‌ఛార్జి సుగుణమ్మ ఉన్నారు.

# రాహుకేతుపూజలు చేసిన కేంద్ర మంత్రి



శ్రీకాళహస్తీశ్వరాలయంలో రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటున్న కేంద్ర మంత్రి సింగ్ భఘేల్

**శ్రీకాళహస్తి,జూలై 17 ప్రభాతవార్త** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వ రాలయంలో నిర్వహించే మహిమాన్విత రాహుకేతుదోష నివారణ పూజలకు విశేష స్పందన వస్తుంది. రాజకీయ నాయకులు, జ్యుడిషియల్, సినీ ప్రముఖులు పూజలు జరిపించుకుంటున్నారు.ఈ నేపధ్యంలో బుధవారం కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, పాడిపరిశ్రమ శాఖ మంత్రి ఎస్‌పి సింగ్ భఘేల్ కుటుంబసభ్యులతో వచ్చారు. వారికి దక్షిణ గోపురం వద్ద ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.ఆయన ఇక్కడ నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకోవాలని కోరారు. ఆలయ ఎసి మల్లికార్జున్ ప్రసాద్ ఏర్పాట్లను చేపట్టారు.ఆలయంలోని సహస్రలింగేశ్వరుని ఆలయం వద్ద వేదపండితులు నారాయణన్ కాలసర్ప దోష నివారణ పూజలను జరిపించారు. తరువాత వారికి ఆలయంలోని స్వామి అమ్మవార్ల గర్భాలయంలో అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు. ఆలయ నిర్మాణం గురించి ఇక్కడి పూజలకు సంబంధించి మంత్రి అడిగి తెలుసుకున్నారు. అంతేకాక ఆలయ నిర్మాణం ఎవరి కాలంలో జరిగిందో కూడా మంత్రి తెలుసుకున్నారు. తరువాత ఆయనకు మృత్యుంజయస్వామి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు ఏర్పాటు చేసారు. ఆలయం తరఫున వారికి తీర్థ ప్రసాదాలను ఎసి మల్లికార్జున్ ప్రసాద్ అందించారు.

## రేపట్నుంచి ఇంజనీరింగ్ మొదటిసంవత్సరం తరగతులు

**విజయవాడ, జులై 17, ప్రభాతవార్త :** ఇంజనీరింగ్ కళాశాలల్లో ప్రవేశాలు పొందిన విద్యార్థినీవిద్యార్థులు రేపట్నుంచి(శు క్రవారం) తరగతులు ప్రారంభిస్తున్నట్లు సాంకేతిక విద్యాశాఖసంచాలకులు, ఇంజనీరింగ్ ప్రవేశాల కన్వీనర్ డాక్టర్ నవ్య తెలిపారు. ఇంజనీరింగ్ ప్రవేలాకు నిర్వహించిన ఏపిఈఏపిసెట్-24 కౌన్సిలింగ్ ప్రక్రియలో భాగంగా బుధవారం తొలివిడతలో సీట్లకేటాయింపును పూర్తిచేసినట్లు బుధవారం ఆమె ఓప్రకటనలో తెలిపారు. సీట్లు పొందిన విద్యార్థులు ఈనెల 24వతేదీలోపు తమకు నిర్దేశించిన కళాశాలలో అన్‌లైన్ రిపోర్టింగ్‌తోపాటు, వ్యక్తిగతంగా కళాశాలలో నమోదును పూర్తిచేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రవేశపరీక్షలో అర్హత పొందిన 1,86,031 మందిలో తొలివిడత కౌన్సిలింగ్ కోసం 1,28, 619మంది విద్యార్థులు నమోదు చేసుకోగా ధృవీ కరణ పత్రాల తనిఖీ అనంతరం 1,28, 065మంది అర్హత సాధించారని చెప్పారు.

# అక్రమ మైనింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

## - కలెక్టర్ మోహన్ సగిలి



మైనింగ్ జరుగుతున్న ప్రాంతంలో కలెక్టర్

**తూర్పుగోదావరి గోదావరి జిల్లా బ్యూరో జూలై 17 ప్రభాతవార్త:** అనుమతులు లేకుండా అక్రమ మైనింగ్ కార్యకలాపాలను నిర్వహించేవారిపై ఖఠిన చర్యలు తీసుకోవటం జరుగుతూందని షాన్ మోహన్ సగిలి హెచ్చరించారు. బుదవారం గండేపల్లి మండలం సూరంపాలెం వద్ద ఉన్న రామేశంపేట గుండ్లమెట్ట ప్రాంతాలను జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి రెవిన్యూ, గనులు, విజిలెన్సు పోలీస్ శాఖల అదికారులతో కలిసి పరిశీలించారు. గుండ్లమెట్ట ప్రాంతంలో తవ్వకాలు జరిగిన ప్రాంతంలోనూ, జిరాయితీ భూముల వివరాలు, గతంలో ప్రభుత్వ అనుమతులు అక్రమంగా తరలిస్తూన్న మైనింగ్ అంశాలను కలెక్టర్ అదికారుల నుంచీ వివరాలు తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ అక్రమంగా పలు క్వారీలలో అనుమతులు లేకుండా మైనింగ్ జరుగూన్నట్లు తమ ద ృష్టికి వచ్చిందని ఇందుకు సంబందించి ఇప్పటికే పలు వాహనాలు సీజ్ చేసామన్నారు.

# శ్రీకాళహస్తిలో మొహర్రం వేడుకలు, ముగిసిన నిమజ్జనం



శ్రీకాళహస్తిలో పీర్లను ప్రతిష్ఠించిన దృశ్యం: ఉపవాసదీక్ష ముగింపు సందర్భంగా ఇఫ్తార్ చేస్తున్న ముస్లింలు

**శ్రీకాళహస్తి,జూలై 17 ప్రభాతవార్త** శ్రీకాళహస్తిలో పది రోజుల పాటు జరిగిన పీర్లపండగ బుధవారం రాత్రి నిమజ్జనంతో ముగిసింది. బుధవారం పట్టణానికి చెందిన ముస్లింలు ముత్యాలమ్మగుడివీధిలోని బారాఇమాం మకాన్‌లో ఇస్తార్ విందులు జరుపుకున్నారు. గతంలో శ్రీకాళహస్తిలోని వీధి వీధిలో పీర్ల పండగను జరిపే వారు. ఇవి సంతాప దినాలు అయిన్పటికి అవగాహనా రాహిత్యంతో సంబరాలు జరుపుకునే వారు.ఏడవ రోజు ఏడు ప్రాంతాల్లోని పీర్లను ఊరేగింపులు జరిపే వారు. అన్ని ప్రాంతాలకు చెందిన పీర్ల మకాన్‌ల నిర్వాహాకులు ముత్యాలమ్మగుడి వీధిలోని మకాన్ వద్దకు చేరుకొని అక్కడ నుంచి మేళ తాళాలు,మంగళవాయిద్యాలతో ఆట పాటలతో పూసల వీధి వరకు సాగించే వారు. పట్టణంలోని జయరామారావువీధిలోని పూసల వీధిలో రెండు చోట్ల,ముత్యాలమ్మగుడి వీధిలో మూడు చోట్ల,కుమారస్వామి తిప్పలో మూడు చోట్ల గాంధీవీధి, బహాదూరుపేటలో ఒక్కొక్క చోట,దర్గా మిట్టలో ఒక చోట ప్రతిష్ఠించి సంబరాలు జరుపుకునే వారు. ఏడవ రోజు ఊరేగింపులు, ఎనిమిది, తొమ్మిదవ రోజు అగ్నిగుండ ప్రవేశం కార్యక్రమాలను నిర్వహించే వారు. పదవ రోజు నిమజ్జనం జరిపే వారు. ఇస్లాం మతం విధానాలకు సంబంధించి అవగాహన లేనపుడు కొన్ని కార్యక్ర మాలు నిర్వహించే వారు. చేయకూడని ప నా ం ల ం , ఆ చా ర వ్యవహారాలను అచరించే వారు. అయితే ఇస్లాం మతం, ఆ మత వ్యాప్తి కోసం మహమ్మద్ ప్రవక్త ఆచరించిన విధానాలపై అవగాహన కల్పించటంతో పరిస్థితుల్లో మార్పు వస్తుంది. వాస్తవంగా మొహరం అంటే ఇస్లాం మతం కోసం ఆశువులు బాసిన హసన్, హుసేన్‌ల సంస్మర్ణార్థం జరిపే ప్రార్థనలు. అయితే దానిని అవగాహన లేని రోజుల్లో సంబరాలు జరిపే వారు. కానీ నేడు యువకుల్లో అవగాహన పెరిగింది. ఇస్లాం మతం ఏం చెబుతుంది? ఈ మత వ్యాప్తి కోసం మహమ్మద్ ప్రవక్త కృషి పట్ల అవగాహన కల్గుతుంది. మత పెద్దలు కల్పిస్తున్నారు. దాంతో మార్పు వస్తుంది. అయితే ఇంకా పాత నెల్లూరు బస్టాండు, పూజల వీధి, దర్గా మిట్ట ప్రాంతాల్లో పీర్లపండను ఘనంగా నిర్వహిస్తున్నారు.

# వెంకన్న ఆశీస్సులతో తెలుగుప్రజలకు మంచిజరగాలి



**తిరుమల,జులై 17ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలు ఆనందంగా ఉండాలని, అందరికీ మంచిజరగాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలంగాణా ప్రముఖులు తెలిపారు. బుధవారం ఉదయం విఐపి బ్రేక్‌లో తెలంగాణా బిఆర్‌ఎస్ మాజీమంత్రి గంగుల ప్రభాకర్,బిసి సంఘం నాయకుడు,ఎంఎల్‌సి కృష్ణయ్య వేర్వేరుగా శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. వేదపండితులువేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# దళారులపై ఉక్కుపాదం - భక్తుల భద్రతకు ప్రాధాన్యతనివ్వండి

## - టిటిడి విజిలెన్స్‌తో సమన్వయం: నూతన ఎస్పీ సుబ్బరాయుడు

**తిరుమల,జులై 17ప్రభాతవార్తప్రతినిధి:** పుణ్యక్షేత్రం తిరుమలలో భక్తులను మోసగించే దళారులపై ఉక్కుపాదం మోపాలని, భక్తులకు దర్శనం, వసతి కల్పన పారదర్శకంగా అందుకునేలా పోలీసులు కూడా తగిన సహకారం ఇవ్వాలని తిరుపతి జిల్లా నూతన ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు సూచించారు. భక్తుల భద్రతతోబాటు నేరాలనియంత్రణ, ఆలయ రక్షణపై టిటిడి విజిలెన్స్‌తో సమన్వయం చేసుకుని పనిచేయాలని నిర్దేశించారు. దేశం నలుమూలల నుండి తిరుమలకు భక్తులు వస్తుంటారని, వారితో పోలీసులు గౌరవంగా మాట్లాడి, క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. పిక్‌ప్యాకెట్ నేరగాళ్ళు, సెల్‌ఫోన్ దొంగలు,తల్లిదండ్రులను ఏమార్చి పిల్లలను అపహరించే వారిపై గట్టి నిఘా పెట్టి కట్టడి చేయాలన్నారు. తిరుపతి జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన ఎల్.సుబ్బరాయుడు ఆకస్మికంగా తిరుమలలోని పోలీసు కాంప్లెక్స్‌లో ఉన్న 1టౌన్, 2టౌన్, క్రైమ్ పోలీసుస్టేషన్‌లను, కమాండ్ కంట్రోల్ రూమ్ పనితీరును తనిఖీ చేశారు. తిరుమల ఆలయం పరిసరాల్లో దళారులు, హాకర్లు ,అనధికారికంగా ఉండకుండా చూడాలని ఆదేశించారు.

పోలీసు సిబ్బంది పనితీరును సమీక్షించి, భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మరింద కట్టుదిట్టంగా విధులు నిర్వహించేలా చూడాలని సిఐలు విజయకుమార్, సత్యనారాయణకు ఎస్పీ ప్రత్యేకంగా సూచనలు చేశారు. ఈ తనిఖీల్లో తిరుమల అదనపు ఎస్పీ విమలకుమారి, డిఎస్పీ శ్రీనివాసాచారి ఉన్నారు.

వార్త

విశ్వవిద్యాలయాల్లో చదివినవారు, పట్టాలు పుచ్చుకున్నవారు మాత్రమే విద్యావంతులు కారు. గడ్డుకాలంలో తొణకనివారు, ఏకాంతంలో సైతం ఆనందంగా ఉండేవారు, సామాజిక వ్యవహారాల్లో తెలివిగా ఉండేవారు కూడా విద్యావంతులే.

-లావోసు

# సంక్షేమం పేరుతో సంక్షోభం వద్దు!


దొంగతనంబునందు, దొంగతనంబునందు భాగ్యవంతుడికి ఏదైనా బాధ లేదు అన్నారు వెనుకటికి ఎవరో. ఏ సందర్భంలో ఎంతకాలంక్రితం చెప్పారో కానీ ఇందులో చాలా అర్థంఉంది. అంతకు పూర్వం కూడా శ్రీనాథ కవి సిరిగలవానికి ఎందరు భార్యలున్నా పర్వాలేదు కానీ బిచ్చమెత్తుకునేవాడు నీకెందుకు ఇద్దరు భార్యలని ఏకంగా పరమశివుడినే ప్రశ్నించాడు. అప్పుడే కాదు నేడు కూడా లక్ష్మీ కటాక్షం లేకపోతే జీవనం సాగించడం ఎంత దుర్భరంగా ఉంటుందో వేరే చెప్పాల్సిన పనిలేదు. వ్యక్తికానీ, కుటుంబం కానీ ప్రభుత్వం కానీ ఆదాయం లేకుండా నడపడం, నడవడం సాధ్యం కాదనేది జగమెరిగిన సత్యం. అందులోనూ ప్రజా సంక్షేమమే ధ్యేయమని చెప్పుకుంటూ నిరుపేద బలహీన, బడుగు వర్గాల అభ్యున్నతికి వేలాది కోట్ల రూపాయలు పలు పథకాల ద్వారా వెచ్చిస్తున్న ఈ రోజుల్లో నిధులు ఎంత అవసరమో ప్రత్యేకంగా చర్చించాల్సిన పనిలేదు. అందుకోసం ప్రజల మీద భారం వేయక తప్పదు. ఇందులో మరో అభిప్రాయానికి తావులేదు. నిధుల సమీకరణ లేక పన్నులు తప్ప మరోమార్గం లేదని అందరికి తెలిసిందే. అధికారంలో ఎవరున్నా ఏదోఒక రూపంలో ప్రజల వద్ద నుంచి డబ్బులు వసూలు చేయాల్సిందే. అది సరిపోనప్పుడు అప్పుల బాట ఉండనే ఉన్నది. మరికొన్ని సందర్భాల్లో కేంద్రం ఇచ్చే గ్రాంట్లపై కూడా ఆధారపడవచ్చు. ఇందులో ప్రధానంగా పన్నుల రాబడే ముఖ్యమని చెప్పొచ్చు. అయితే పన్నులు వేసేందుకు ఒక పద్ధతి ఉండాలి. విధానం ఉండాలి. ఎన్ని పన్నులు వేసినా, మరే రూపంలో నిధులు సేకరించే ప్రయత్నం చేసినా ప్రజలకు అందువల్ల కష్టనష్టాలు ఉండకూడదు. మోయలేని భారం కాకూడదు. అందుకే చెప్తారు పిల్లి తన పిల్లలను తీసుకువెళ్లినట్లుగా ప్రజల పట్ల పాలకుల వ్యవహారం ఉండాలంటారు. కిందపడకుండా నోటితో పట్టుకొని ఒక చోట నుంచి మరొక చోటకు పరుగెడుతూ తన పిల్లలను తీసుకువెళుతుంది పిల్లి. ఆ పిల్లలు ఏ పరిస్థితిల్లోనూ పిల్లి నోట్లో నుంచి కిందపడవు. అలాని పిల్లల శరీరంపై గాట్లు కూడా కన్పించవు. ప్రభుత్వం ప్రజలపై వేసే భారం అలా ఉండాలి. కానీ ప్రస్తుత పరిస్థితి అలాలేదు. పన్నులు వేసేకొద్దీ ధరలు పెరుగుతాయి. జిఎస్టీ అన్నా, మరే రూపంలో ఏ వస్తువులపై పన్నులు వేసినా ఎన్ని వంకలు తిరిగినా కావడి ఇంటికి చేరుతుందన్నట్లే ఈ భారమంతా చివరకు ప్రజలపైనే పడుతుంది. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశ వ్యాప్తంగా పన్నులు ఏ మేరకు వేశారో, ఫలితంగా ధరలు ఏ స్థాయిలో పెరిగాయో చెప్పాల్సిన పనిలేదు. అదుపు లేకుండా పెరిగిన ఈ ధరలతో ముఖ్యంగా నిరుపేదలు, మధ్యతరగతి ప్రజలు విలవిల్లాడిపోతున్నారు. రాబడులు ఎంత పెంచినా, ఖర్చులకు సరిపోవడం లేదు. ఆదాయాన్ని దృష్టిలో పెట్టుకోకుండా ఇష్టానుసారంగా వ్యయం చేస్తుండడంతో అప్పుల బాట పట్టక తప్పడం లేదు. ఓట్ల కోసం సీట్ల కోసం అధికారం కోసం జనాకర్షణ పథకాలు కోకొల్లలుగా ప్రకటిస్తున్నారు. అవన్నీ పూర్తి చేయాలంటే ఎన్ని లక్షల కోట్లు అవసరమవుతాయో ఆలోచించడం లేదు. ఎక్కడెక్కడ పన్నులు పెంచి ఆదాయాన్ని పెంచుకోవాలనే ఆరాటమే తప్ప ప్రజలు పడుతున్న ఇబ్బందుల గురించి ఆలోచించడం లేదు. ఈ ఆదాయాన్ని పెంచుకునేందుకు అన్ని మార్గాలను పాలకులు నిత్యం అన్వేషిస్తున్నారు. ముఖ్యంగా ఎక్సైజ్ ఆదాయమే తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వ ఖజానాకు ప్రధాన ఆర్థిక వనరుగా మారిపోయింది. యేడాదియేడాదికి ఈ ఆదాయాన్ని పెంచుకుంటూ పోతున్నారు. ప్రభుత్వం రూపొందించే మద్యం విధానాలతో ఆదాయం పెరుగుతుండవచ్చు. కానీ అంతిమంగా సమాజంపై పడుతున్న దుష్ప్రభావం అంతాఇంతా కాదు. తాగుడు మూలంగా రహదారి ప్రమాదాలు, మహిళలపై అఘాయిత్యాలు, గృహ హింస, లైంగిక వేధింపులు హత్యలు లాంటి నేరాలు అంతులేకుండా పెరిగిపోతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో రోడ్డు ప్రమాదాలనే తీసుకున్నా యేడాదికి పదిహేనువేల మందికిపైగా అసువులు బాస్తున్నారు. మరో యాభైవేల మందికిపైగా క్షతగాత్రులవుతున్నారు. అందులో కొందరు వికలాంగులుగా మారుతున్నారు. మహిళలపై అత్యాచారాలు, వేధింపులు తదితర నేరాలు అదుపు లేకుండా పెరిగిపోతున్నాయి. చట్టాలు ఎన్ని తెచ్చినా, మరెంత మంది అధికారులను నియమించినా ఇవి ఆగడం లేదు. ఈ ప్రమాదాల్లో కానీ, అటు నేరాల్లో కానీ నిందితులైనవారిలో అధికశాతం మద్యం మత్తులో ఉండి చేసినవారేననేది అధికారరికార్డులే వెల్లడిస్తున్నాయి. మరొకపక్క ఎన్నో లక్షల కుటుంబాలు ఈ మద్యానికి బానిసై రోగపీడితులై మంచానికే పరిమితమై కృంగికృశించి అసువులు బాస్తున్నారు. ఇన్ని అనర్థాలకు మూలమైన మద్యాన్ని పాలకులు పెంచి పోషించడం ఆదాయం కోసం ప్రజలతో తాగించడం ఎంతవరకు సమంజసమో విజ్ఞతతో ఆలోచించాలి. మద్యనిషేధం ఎన్నికల నినాదంగానే మిగిలిపోతున్నది. మరొకపక్క నాటుసారా తెలుగు రాష్ట్రాల్లో విజృంభిస్తున్నది. అన్నింటికంటే ముఖ్యంగా ఈ నాటుసారాయే ప్రజారోగ్యానికి తీవ్ర హాని కల్పిస్తున్న విషయం డాక్టర్లు కూడా ధృవీకరిస్తున్నారు. ఇక ఖర్చులు తగ్గించుకునేందుకు ఏమాత్రం పొదుపు పాటించడం లేదు. ప్రభుత్వపరంగాకూడా ఖర్చులు పెరుగుతూనే ఉన్నాయి. మరొకపక్క ఇప్పటికే రెండు తెలుగు రాష్ట్రాల్లో లక్షలాది కోట్లు అప్పులు తెచ్చారు. వడ్డీకే వేలాది కోట్ల రూపాయలు చెల్లిస్తున్నారు. అప్పులు తీర్చే ఆలోచనలో ఉన్నట్లు కన్పించదు. ఏదిఏమైనా ఒకపక్క ప్రజాసంక్షేమం అంటూ మరొకపక్క ప్రజలను ఆర్థికంగా, ఆరోగ్యపరంగా సంక్షోభంలోకి నెట్టడం ఏమాత్రం సమంజసం కాదు.

బుర్రలో ఎన్నో విషయాల్ని నింపి గందరగోళం చేసేది విద్యకాదు. వ్యక్తిలో శీలాన్ని పెంపొందించి, జీవితాన్ని తీర్చిదిద్దుకునే అవగాహన కలిగించేదే నిజమైన విద్య.



సిసిరో

మనిషి పరిపూర్ణత అతని ఆస్తులలో ఉండదు. అతని స్వభావంలో ఉంటుంది.



ప్లినీ

## ప్రజావాక్కు



### బదలీలపై పునరాలోచన చేయాలి

సాధారణ బదలీల్లోభాగంగా తెలంగాణ ప్రభుత్వం వివిధ పెద్ద, మధ్యతరగతి దేవాలయాల్లో సేవలు అందిస్తున్న పూజారులను, అర్చకులను ఎక్కువ కాలం పనిచేసిన దేవాలయం నుండి ఇతర దేవాలయాల్లోకి బదలీ చేయాలని నిర్ణయించడం అంత సమంజసం కాదు. ప్రతి దేవాలయ రోజువారీ పూజలకు ప్రత్యేకత ఉంటుంది. బాగా తెలిసి, అనుభవం ఉన్న పూజారులే పూజలు మంచిగా నిర్వహించగలరు. బదలీపై వచ్చిన వారికి దేవాలయానికి సంబంధించి అంత గొప్ప పరిజ్ఞానం ఉండకపోవచ్చు. సరైన పరిజ్ఞానం లేక పూజలు చేస్తే మూల విరాట్టుకు న్యాయం జరగదు. భక్తులు కూడా తృప్తి చెందరు. అందుచేత మిగతా సిబ్బందిని బదలీ చేసి పూజారులను, అర్చకులను బదలీల నుండి మినహాయింపు ఇవ్వాలి. తాజా వార్త ప్రకారం తెలంగాణ హైకోర్టు వారి బదలీలపై స్టే విధించింది. ప్రభుత్వం మరొక్కసారి ఆలోచించాలి.

-డాక్టర్‌జయప్రకాశ్‌రెడ్డి, నల్గొండజిల్లా

### సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో మాలేరియా, డేంగీ, టైఫాడ్‌వంటివ్యాధులు ప్రజలను భయపెడుతున్నాయి. వర్షపు నీరు రోడ్లపై సైడ్ కాలువలలో నిలువ ఉండడంతో ఆ మురుగు నీటిపై దోమలు గుడ్లుపెట్టి ఎక్కువపునరుత్పత్తి అయ్యేఅవకాశం ఉంది. సంబంధిత మున్సిపల్ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ డ్రైనేజీని క్లీన్ చేస్తూ బీచింగ్ పౌడర్‌చల్లుతూ దోమల మందు కొట్టాలి. అదే విధంగా మన పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉండేలా ప్రతి ఒక్కరూ చూసుకోవాలి. ముఖ్యంగా పాతవస్తువులు, మొక్కల కుండీలలో వర్షపు నీరు నిల్వ లేకుండా ఇంటి యజమానులు చూడాలి. ప్రతి ఒక్కరూ కాచ్చివడపోసిన నీటినే తాగాలి.

-మిద్దె సురేష్,నాగర్ కర్నూల్‌జిల్లా

### ముందడుగు వేయాలి

ప్రపంచ ఆహార కార్యక్రమం అంచనా ప్రకారం78.3 కోట్ల మంది తీవ్రస్థాయి క్షుద్బాధను అనుభవిస్తున్నారు. మరో వైపు పెద్దమొత్తంలో ఆహారం వృధాఅవుతుంది. చెత్తకుండీలకు చేరిపోతుంది. మిగిలిపోతున్న ఆహారాన్ని అన్నార్తులకు చేరవేయడం ద్వారా ఆహార వృధాను అరికట్టడంతోపాటు ఆకలి బాధలను గణనీయంగా తగ్గించవచ్చు.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

### రాయితీలు కల్పించాలి

మార్చి2020లో కొవిడ్-19కు ముందు,భారతీయ రైల్వే సీనియర్ సిటిజన్‌లు, ప్రభుత్వ గుర్తింపు పొందిన జర్నలిస్టులకు రైలు ఛార్జీలపై యాభై శాతం రాయితీని అందించింది. కోవిడ్ మహమ్మారి సమయంలో అన్ని రకాల రాయితీలను రైల్వేశాఖ తొలగించేసింది. కరోనా నుంచి కోలుకొని సాధారణ పరిస్థితులు నెలకొన్న ఈ రాయితీని మాత్రం కేంద్రప్రభుత్వం ఇంకా కొనసాగించలేదు. ఈరాయితీ అనేది దురంతో, శతాబ్ది, జనశతాబ్ది, రాజధాని మెయిల్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు వర్తించేది. టికెట్ ఛార్జీలో పురుషులకు 60యేళ్లు దాటితే 40 శాతం డిస్కౌంట్, మహిళలకు 58 ఏళ్లు దాటితే 50 శాతం డిస్కౌంట్ లభించేది. కరోనా మహమ్మారిసమయంలో ఈడిస్కౌంట్ తొలగించినప్పటి నుంచి తిరిగి రాయితీ ఇవ్వాలనే వినతులు పెరుగుతూ వస్తున్నాయి.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

### రోడ్ల ఆక్రమణలను అరికట్టాలి

మున్సిపల్ పట్టణాలలో ప్రధాన రోడ్లకు ఇరుపక్కల పండ్ల వ్యాపారులు, ఇతర చిరుత వ్యాపారులు వ్యాపారాలు నిర్వహిస్తూ తీవ్రమైన ట్రాఫిక్ సమస్యకు కారమణమవుతూ ఉన్నారు. ఇదిలావుంటే గృహాల యజమానులు కొందరు రోడ్ల వెంటనే తాగు నీటి నల్లా గుంటలు, సంపులు నిర్మిస్తున్నారు. మరికొందరు రోడ్ల వెంట కార్లు నిలుపుతుండడంతో రోడ్ల విస్తీర్ణం తగ్గి తీవ్రమైన ట్రాఫిక్ అంతరాయాలు ఏర్పడుతున్నాయి. రోడ్ల విస్తీర్ణం తక్కువగా ఉన్న చోట్ల రోడ్డుపక్కల కార్ల షెడ్లు నిర్మించకుండా చూడాలి. ఇంటి ముందుర రోడ్లపై నల్లా నీటి సంపులు నిర్మించకుండా తగుజాగ్రత్తలు తీసుకోవాలి. లేకపోతే తీవ్రమైన ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది. కనుక రోడ్ల ఆక్రమణలను జరగకుండా చూడాలి.

-తోట యోగేందర్, మిర్యాలగూడ, నల్గొండజిల్లా

### తారతమ్యాలు తొలగించాలి

ల్యాండ్‌సీలింగ్ యాక్ట్ లాగా సాలరీ సీలింగ్ యాక్ట్ ప్రభుత్వాలు చేయాలి. ఉద్యోగులకు జీతం, పనికికూలి, ఫ్యాక్టరీలో పనిచేసిన వారికి వేతనం ఉంటుంది. రాజకీయ నాయకులకి వేతనాలు, జీతాలు పెన్షన్లుఎందుకు? ప్రజాధనం దుర్వినియోగం అవుతూ ఉన్నది. డబ్బులు ఎక్కువై చాలా మంది రియల్ ఎస్టేట్ కంటే కాంక్రీట్ ఫారెస్ట్ పెంచేస్తూఉన్నారు. పేదవాళ్లకి ఇల్లులు గవర్నమెంట్ కడుతుంది. అసలీ పేదవాళ్లని, పెద్దవాళ్లని పెంచి పోషిస్తున్నది మధ్యతరగతివాళ్లే.

-వీరగంట భాస్కర్‌రావు, బొబ్బిలి

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# అవరోధాలు దాటుకొని 'అమరావతి' వైపు..

*లక్ష్య దృష్టిని మరల్చే ఎత్తుగడలో చిక్కుకోకుండా ఉండటమే నాయకుడి లక్షణం. అధినేతకు సహకరించడం పార్టీ నాయకుల కార్యకర్తల బాధ్యత. నిజంగానే 1995 చంద్రబాబు 2024లో వేగంగా అన్నిరంగాలలోనూ పరిగెత్తుతున్నారు. ఆయన వేగానికి అవరోధాలు కల్పించకుండా అడ్డుపడకుండా ఉంటేచాలు అమరావతి, పోలవరం ప్రాజెక్టులే కాదు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని భారతదేశంలో అభివృద్ధి సాధిస్తున్న మొదటి రాష్ట్రాల వరుసలో ముందు నిలపగలరు. సహకరించడం అందరివంతు. ఫలితం బంగారు పళ్లెంలో ఏపి ప్రజలకు అందించడం ముఖ్యమంత్రి చంద్రబాబు వంతు.*



రావులపాటి సీతారాంరావు

పోలవరం ప్రాజెక్టు నిర్మాణమే గాకుండా అమరావతిని ఆంధ్రప్రదేశ్ రాజధానిగా తీర్చిదిద్దే ప్రధాన బాధ్యత కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు భుజస్కంధాల మీద ఉంది. 2014 సంవత్సరంలో ముఖ్యమంత్రి కాగానే క్రిష్ణానది పక్కనే అందమైన రాజధానిని నిర్మించేందుకు దాదాపు 30వేల ఎకరాలను స్వచ్ఛందంగా రైతులు ఇవ్వడం వల్ల సమీకరించగలగటం ఒక ఎత్తయితే, సింగపూర్ ప్రభుత్వంతోపాటు కొన్ని సంస్థల సహకారంతో పర్యావరణంతోపాటు, ఆర్థిక, సంపద, సౌకర్యవంతమైన జీవన విధానాన్ని సమకూర్చాలనే దృఢసంకల్పంతో అప్పుడు పదవిలోకి రాగానే అన్ని ప్రయత్నాలు చేశారు. రాష్ట్ర శాసనసభ ఆమోదం కూడా అమరావతే రాజధాని నగరంగా పొందటమే కాకుండా దాదాపు 220 స్క్వేర్ కి.మీ.లలో ఆర్థిక నగరం, నాలెడ్జి నగరం, ఆరోగ్య నగరం, స్పోర్ట్స్ నగరం, సాంస్కృతిక నగరం, ఎలక్ట్రానిక్స్ నగరం, టూరిజం నగరం లాంటివి నిర్మించటానికి బృహత్తర ప్రణాళికలతో అన్నీసిద్ధం చేసుకొని, సెక్రటేరియట్, అసెంబ్లీ, హైకోర్టు, ఆల్‌ఇండియా సర్వీసు ఆఫీసర్ల నివాసాలు, గవర్నమెంటు ఉద్యోగుల భవనాలు, సి.ఆర్.డి.యే లాంటి వ్యవస్థలను కూడా నెలకొల్పగలిగారు. సరైన ప్రణాళికలతో విజన్ డాక్యుమెంట్‌ను కూడా సిద్ధపర్చారు. రైతుల దగ్గర తీసుకున్న భూములకు బదులుగా, వారికి కొంత ఏన్యుయిటీ పేమెంట్, నివాసాల కమర్షియల్ ప్లాట్లు, మరికొన్ని సదుపాయాలు కూడా ఇస్తామని అప్పటి చంద్రబాబు ప్రభుత్వం హామీ ఇచ్చింది. అన్ని విధాల రైతులకు భూమిని ఇచ్చిన వారికి లాభం చేకూర్చడానికి రాజధాని నిర్మాణానికి నడుం కట్టి కొంత మేరకు పనులు చేస్తున్నదశలో, 2019లో అప్పటి ప్రభుత్వం ఓడిపోవడం వల్ల దిగిపోవల్సి వచ్చింది. కొత్త ప్రభుత్వం అమరావతిని రాజధాని కాకుండా మూడు రాజధానుల పథకం అమలు చేయడానికి తలపెట్టడంతో అంతకు మునుపు జరిగిన నిర్మాణాలు ఆగిపోయాయి. కేంద్రవ్యవస్థలు, కార్పొరేట్ సంస్థలు అన్నీ వెనక్కిపోయాయి. రైతులు బజారున పడి అనేక రకాల ఉద్యమాలు చేపట్టారు. ప్రతిపక్షాలు అమరావతిని రాజధానిగా సపోర్టు చేసినా వైయస్‌ఆర్‌సిపి ప్రభుత్వం మూడు రాజధానులకే కట్టుబడి ఉండటమే కాకుండా కోర్టులలో ఈ సందర్భంగా వ్యాజ్యాలను కూడా ఎదుర్కోవలసి వచ్చింది. దానితో రాజధాని వ్యవహారం ముందుకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. 2024 కొత్త ప్రభుత్వం కూటమి ఆధ్వర్యంలో చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి కావడంతో రాజధాని అమరావతి అనే తేల్చిచెప్పి నిర్మాణాన్ని త్వరితగతిన సాగించడానికి పూనుకున్నారు. అయితే అప్పటి ప్రభుత్వం జరుగుతున్న నిర్మాణాలు ఆపేయడంతో నిర్మాణ దశలో ఉన్న పనులు ఖర్చు మరింతగా పెరిగింది. చాలావరకు డ్యామేజీ అయిన నిర్మాణాల ఖర్చు సహజంగానే ఇబ్బడి ముబ్బడి అయింది. ప్రస్తుతం చంద్రబాబు ఎంత వేగంగా రాజధాని నిర్మాణం పూర్తి చేయాలనుకున్నా వనరులను తిరిగి సమకూర్చుకోవడంతోపాటు పెట్టుబడిదారుల నమ్మకాన్ని తిరిగి పొందటం అత్యవసరంగా మారింది. అయిదు సంవత్సరాలలో అతి ముఖ్యమైన నిర్మాణాలు ఛాలెంజీగా మారిపోయాయి. వివిధ మార్గాలలో పనులను చేయసాగుతేనే ఫలితాలు వస్తాయి. జరగాల్సిన పనులు ఏవిధంగా ముందుకు తీసుకెళ్లాలనే స్పష్టమైన ప్రణాళిక మొదటి అవ



సరంగా మారింది. అధికార యంత్రాంగానికి స్పష్టమైన విధుల ఆదేశంతో పాటు ఆర్థిక వనరులు కూడా సమకూర్చాలి. కేంద్రం గ్రాంట్స్ అప్పులు, ఇన్వెస్టర్స్, సహకారం అన్నిట్లోనూ స్పష్టత వచ్చి అమలు చేయగలిగినప్పుడే ప్రభుత్వం రూపకల్పన చేసే రాజధాని నిజరూపంలో, అయిదుసంవత్సరాలలోపు సాక్షాత్కరించే అవకాశం ఉంది. ప్రస్తుతం అర్జెంట్‌గా అమరావతి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు ఒక రూపంఇవ్వాలి. గవర్నమెంటు కట్టడాలు, నివాస గృహాలు, బిజినెస్ నిర్మాణాలు అందుబాటులోకి తేవాలి. పట్టణం అభివృద్ధిని చూపించే విధంగా త్వరితగతిన ఒక రూపు తేగలిగితే పరిశ్రమలు, వాటంతట అవే వస్తాయి. ఇన్వెస్టర్లకు విశ్వాసం కుదిరితే అమరావతిని వారు తప్పక అభివృద్ధి చేయడానికి నడుం బిగిస్తారు. అయితే కేపిటల్ సిటీ నివాస యోగ్యంగా ఉండటానికి గృహ సౌకర్యం, విద్యా సౌకర్యం, పార్కులు ఆహ్లాదకరమైన వాతావరణం ఒకటేమిటీ అన్నీ ఉండక తప్పదు. ముఖ్యంగా ఉపాధి అవకాశాలు మెండుగా రాజధాని ఇవ్వగలుగుతేనే అమరావతి ప్రయోజనకారిగా ప్రజలందరినీ ఆకర్షిస్తుంది. బహుళ సంఖ్యలో ప్రజలందరూ ఆమోదించినప్పుడు ఆర్థికంగా రాజధాని స్వయం ప్రతిపత్తిని ఏర్పరుచుకోగలుగుతుంది. అనుభవజ్ఞుడైన చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఇవ్వన్నీ రెట్టించిన ఉత్సాహంతో సాధించగలరు. కానీ అధికారుల తోడ్పాటు, ఆర్థిక వసతులు, కేంద్ర ప్రోత్సాహం, న్యాయపరంగా లిటిగేషన్లు ఉత్పన్నం కాకుండా ఉండే అదృష్టం, వేగవంతమైన నిర్మాణాలకు న్యాయనిపుణుల సలహాలు ఉండటం ఒక ఎత్తు. ప్రజలు ఇతోధికంగా ముందుకొచ్చి ఈసారి అమరావతి నిర్మాణం చేజారిపోనివ్వకూడదనే దృఢ సంకల్పంతో చంద్రబాబు ప్రభుత్వానికి అరమరికలు లేకుండా అన్ని విధాలా సహకరించడం మరో ఎత్తుగా భావించాలి. ఈసారి పార్టీ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు కార్యకర్తలకు ఆమోదయోగ్యంగా ఉండే కొన్ని ఆచరణాత్మక ఆదేశాలు పార్టీకార్యకర్తల సమావేశంలలో నిజాయితీతోపాటు క్లారిటీతో ఇవ్వగలుగుతున్నారు. కూటమి స్నేహం దృఢతరంగా ఉండేందుకు అందరికృషి అవసరం అని నొక్కి చెప్పడంతోపాటు, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కూ, ఆ పార్టీ కార్యకర్తలకు తనతో, పార్టీతో మంచి అవినాభావ సంబంధం ఏర్పరచడంలో కృతకృత్యులయ్యారు. బిజెపి విషయంలో కేంద్రంలోని ముఖ్యనాయకులను తరచూ కలుస్తూ స్నేహ బంధాన్ని దృఢపరుస్తున్నారు. ప్రభుత్వం ఒక గాడిలో పడాలంటే ఏమేమీ కావాల్సో అభ్యర్థించడంతోపాటు ఆ విషయాలను మీడియాపరంగా ప్రజల దృష్టికి తెస్తున్నారు. విభిన్నమైన విషయాల మీద శ్వేతపత్రాలు గణాంకాలతో ప్రజల ముందుకు తేవటం వల్ల, కేవలం మాటలనే విమర్శలుగా మల్చుకోవటం లేదు. అప్పటి అధికార పక్షం చేతల వల్లనే పెక్కు అవరోధాలు అభివృద్ధి పరంగా ఏర్పడ్డాయని సాక్ష్యాధారాలతో ప్రజలకు విషయాలను తేటతెల్లం చేస్తున్నారు. ప్రజల్లో కొన్ని రోజుల తర్వాత సహజంగా రాబోయే ద్వైద్వీభావాలు ఈ ప్రయత్నాలకు అడ్డుకట్టవేయడానికిఆస్కారం ఉంది. అమరావతి నిర్మాణం పూర్తి కావడానికి కూటమిలోని పార్టీలతోపాటు ప్రతిపక్షం సహజంగానే ఏర్పరిచే అనుమానాలను ఎప్పటికప్పుడు తొలగించుకుంటూ ముందుకు వెళ్తేనే రాజధాని అనుకున్న విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్షను నెరవేరుస్తుంది. కార్యకర్తలు, అధికారంలోకి వచ్చాం గదా అని ప్రత్యర్థుల మీద దాడులు ఎట్టి పరిస్థితులలోనూ తలపెట్టకూడదని హెచ్చరించడం ఒక గొప్ప నాయకుడి లక్షణంగా ఉదహరించక తప్పదు. చట్టప్రకారమే ఏది చేసినా అన్న విధానం స్పష్టపరచటం వల్ల పథ నిర్దేశం చేసినట్లయింది. ఏదో సామెత మాదిరి అసలుపోయి కొసరు మిగలకూడదు. లక్ష్య దృష్టిని మరల్చే ఎత్తుగడలో చిక్కుకోకుండా ఉండటమే నాయకుడి లక్షణం. అధినేతకు సహ కరించడం పార్టీనాయకుల కార్యకర్తల బాధ్యత. నిజంగానే 1995 చంద్రబాబు 2024లో వేగంగా అన్నిరంగాలలోనూ పరిగెత్తుతున్నారు. ఆయన వేగానికి అవరోధాలు కల్పించకుండా అడ్డుపడకుండా ఉంటేచాలు అమరావతి, పోలవరం ప్రాజెక్టులే కాదు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని భారతదేశంలో అభివృద్ధి సాధిస్తున్న మొదటి రాష్ట్రాల వరుసలో ముందు నిలపగలరు. సహకరించడం అందరివంతు. ఫలితం బంగారు పళ్లెంలోఎపి ప్రజలకు అందించడం ముఖ్యమంత్రి చంద్రబాబు వంతు.

# విద్యాహక్కు పరిరక్షణ అందరి బాధ్యత

సంగన భట్ల రామ కిష్టయ్య


విద్యను పొందడం మాత్రమే హక్కు కాదు. సరైన ఉపాధ్యాయుడి వద్దవిద్యను అభ్యసించడం కూడాహక్కే. కాలం ఎంతగా మారినా మన సమాజం ఉత్తమ ఉపాధ్యాయులను అధికంగా తయారు చేయలేకపోతుందనేది సత్యం. సాధారణ ఉపాధ్యాయుడు పాఠాల్నిబోధిస్తాడు. మంచి ఉపాధ్యాయుడు వాటిని వివరిస్తాడు. ఉత్తమ ఉపాధ్యాయుడు విశదీకరిస్తాడు. గొప్ప ఉపాధ్యాయుడు స్ఫూర్తిని అందిస్తాడు. గురువులలో బోధనతోనే విద్యార్థులు ప్రపంచాన్ని తెలుసుకుంటారు. ఉన్నత వ్యక్తులుగా ఎదుగుతారు. ప్రపంచంలో సుమారు 80కోట్ల మంది నిరక్షరాస్యులు ఉండగా అందులో 23.8 కోట్ల మంది మనదేశంలోనే ఉన్నట్లు వెల్లడైంది. ప్రపంచవ్యాప్తంగా ఎంతోమంది ప్రసిద్ధ గురువులు ఉన్నారు. న్యూటన్, పైథాగరస్, సర్వేపల్లి రాధాకృష్ణన్ మొదలైన వారు ఆదర్శంగా నిలిచారు. విశ్వామిత్రుడు, సాందీపుడు, పరశురాముడు, ఆది శంకరాచార్యులు, ద్రోణాచార్యులు, పరమహంస మొదలైన వారంతా పేరొందిన గురువులు. విద్యఅనే ఆస్తిని సమానంగా పంచగలశక్తి ఒక ఉపాధ్యాయుడికే ఉంది. ప్రజాదరణ, అపారమైన గౌరవం ఉన్న కారణంగానే ఎంతో మంది ఉపాధ్యాయులు నాయకులయ్యారు. వీరిలో ముఖ్యంగా చెప్పుకోవాల్సిన వారు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్. ఒక అధ్యాపకుడు భారతదేశానికి రాష్ట్రపతిగా పనిచేసిన ఘనత ఆయనకే చెల్లింది. ఆయన పుట్టిన రోజును మనదేశంలో ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటాం. ప్రఖ్యాత శాస్త్రవేత్త అబ్దుల్ కలాం రాష్ట్రపతిగా పదవీకాలం ముగియగానే చెన్నైలోని అన్నా విశ్వవిద్యాలయంలో అధ్యాపకుడిగా చేరారు. బోధన చేస్తూనే ఆయన తుదిశ్వాస విడిచారు. యావత్ ప్రపంచానికి ఆయన గొప్ప సందేశాన్ని అందించారు. జ్ఞానసముపార్జన గురువు బోధన వలనే సంపూర్ణంగా సిద్ధిస్తుంది. 'గు' శబ్దంధకారే స్యాత్, 'రు' శబ్దంతి నిరోధతః' అంధకార నిరోధితం గురురీత్య బిదీయతే. అనే ఆర్యుల మాటలను పరికించి చూస్తే 'అజ్ఞానమనే అంధకారాన్ని పారద్రోలి జ్ఞానమనే కాంతులను వెలిగించే వారినే నిజమైన గురువులుగా భావించవచ్చు. నీతివంతమైన జీవనానికి అలవాటుపడే విద్యార్థులను ఉపాధ్యాయులు తీర్చిదిద్దగలగాలి. సమాజాలు మారొచ్చు. సిద్ధాంతాలు మారొచ్చు. కానీ విద్యార్థి ఉపాధ్యాయుల మధ్య సంబంధం శాశ్వతమైనది. ఈవిషయాన్ని యువ ఉపాధ్యాయులు గుర్తుంచుకోవాలి. విద్యార్థుల భవిష్యత్‌పైనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. సమాచారం అందివ్వడంతోనే ఉపాధ్యాయుడి పాత్ర ముగియదని నిజానికి ఉపాధ్యాయుడు రకరకాల నైపుణ్యాల్ని విద్యార్థులకు అందించవలసి ఉంటుందని కొఠారి కమిషన్ పేర్కొంది. జాతి నిర్మాణంలో తల్లిదండ్రుల తర్వాత కీలకపాత్ర పోషించేది గురువే అవుతాడు. అనేక మంది గురువులు విద్యార్థుల మదిలో ప్రముఖస్థానాన్ని ఏర్పరుచుకున్నారు. తల్లిదండ్రుల తరువాతి స్థానం గురువుదే అని స్పష్టం చేశారు. ఉపాధ్యాయవృత్తిలో అడుగు పెట్టేవారు తమ వృత్తిని ప్రేమించే లక్షణం కలిగిఉండాలి. తాము భావి పౌరులను తీర్చిదిద్దుతున్నామనే భావన ఉండాలి. విద్యార్థి ఎగిరే గాలిపటమయితే దానికి ఆధారమైన దారం గురువు. ఉపాధ్యాయులు తమ మేధోసంపత్తిని పెంపొందించుకోవాలి. తమ జీవిత కాలంలో కనీసం నాలుగు తరాల భవిష్యత్తు ఆధారపడి ఉంటుందనే విషయాన్ని గమనించాలి. వృత్తి నైపుణ్యాల పెంపు, కంప్యూటర్ వినియోగం, డిజిటల్ లిటరసీ కార్యక్రమాలను నిర్వహించాలి. బాలబాలికల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు కృషిచేయాలి. ఉపాధ్యాయుడు తన బోధనా పద్ధతుల్ని పునఃసమీక్షించుకొని తదనుగుణంగా విద్యార్థులను నవసమాజానికి అందించాలి. ఒకప్పుడు గుమస్తాలను తయారు చేసే విధంగా విద్యాలక్ష్యం ఉండేది. నేడు సామాజిక ప్రాధాన్యతలు మారిపోయాయి. దేశానికి పరిశోధకులు కావాలి. వ్యక్తుల స్వభావాన్ని, సామర్థ్యాన్ని, వారి భవిష్యత్తును తీర్చిదిద్దే పవిత్రమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని ప్రవచించిన అబ్దుల్‌కాలం పలుకులకు సార్థకత చేకూర్చాలి. నేటి యువ ఉపాధ్యాయులు అందుకు కంకణబద్ధులై వృత్తిని నిబద్ధతతో నిర్వర్తించాలి.

# ఆదాయ అసమానతలు తగ్గేదెన్నడు?



డాక్టర్ ఎనుగొండ నాగరాజనాయుడు

నూటనలభైనాలుగు కోట్ల జనాభాలో 11శాతం ప్రజలు అంటే 16 కోట్ల మంది ప్రజలు పేదరికంలో ఉన్నారని ఒక అంచనా. అయితే మన స్థూల జాతీయోత్పత్తి ప్రకారం తలసరి ఆదాయం 2400డాలర్లు. అంటే సుమారు రెండు లక్షల రూపాయలు. ఆ మేరకు అందరూ దేశంలో ఆదాయాలు పొందడం లేదు. అందుకే 80 కోట్ల మందికి ఉచితంగా ఐదు కిలోల బియ్యం ఇస్తున్నారు. పేదలు అయితేనే కదా. పేదరికం గురించి మాట్లాడే వారే లేరు. పేదరికపు లెక్కలు అసలే లేవు. దేశంలో ఉన్నత ఆదాయ వర్గాల వారికి ఒకే ఒక శాతం దగ్గర 40 శాతంపైగా దేశ సంపద ఉందని మరొక అంచనా. ఆక్స్‌ఫామ్ నివేదిక ప్రకారమైతే ఉన్న ఆదాయ వర్గాల 10 శాతం జనాభా దగ్గర 77 శాతం జాతీయ సంపద ఉన్నది. ఆదాయాలు అందరికీ సమానంగా అందడం లేదు. పెరుగుతున్న ఆదాయాలను పేదలు పొందలేకపోతున్నారు. ఇలా పేదలు ఆదాయాసమానతలతో పేదరికంతో నిరుద్యోగంతో ఉన్నది ఎవరు? వెనుకబడిన కులాలే కదా. వారి ఆర్థిక పరిస్థితులు తెలుసుకోవాలంటే కులగణన అవసరమే కదా. లేకపోతే ఆదాయ అసమానతలు పేదరికాన్ని ఎలాతొలగించగలవు. అనేక గణాంక వివరాల ప్రకారం కులసంఘాల ప్రకారం దేశంలో 80శాతం జనాభా ప్రభుత్వ రాయితీలతో అభివృద్ధిలోకి రావాలని తాపత్రయపడుతున్నారు. లోపభూయిష్టమైన వృద్ధి ఫలితం ఇది. ప్రభుత్వ ఉద్యోగాలు గణనీయంగా తగ్గి పోయాయి. పేదరికం పెరిగిపోయింది. కులాల గణాంకాలు లేకపోతే పేదరికం నిరుద్యోగాన్ని అంచనా వేయలేం. చక్ర వ్యూహంలో చిక్కుకున్న అభిమన్యులాగా ప్రభుత్వం గతి ఇటు రాజ్యాంగం అటు ప్రజాస్వామ్యం వైఫల్యంతో దేశంలో 80 శాతం మంది తమను ఆదుకోవాలని అంటున్నారు. ప్రజల్లో ఈ దుస్థితి మార్చాలి. కులం వర్గం ఒకటిగా ఉన్నా మన సమాజాన్ని సమసమజంగా ఎలా మార్చేది? నిలువునా చీలిన సమాజాన్ని సమాంతర పరిచేదెవరు? కులాల సామాజిక ఆర్థికస్థితులు తెలియకుంటే ప్రభుత్వాలు చేపట్టే పథకాలు ఉపాధి అవకాశాలు ఎలా పేదలకు చేరు తాయి. కులగణన ఓబిసి రిజర్వేషన్ పెంపు 2024లోక్‌సభ ఎన్నికల్లో జాతీయ అంశాలుగా మారాయి. కులం అనేది సామాజిక వర్గం. అది వెనుకబడినదైతే ఆర్టికల్ 16(4) ప్రకా రం వెనుకబడిన కులంగా ప్రభుత్వం గుర్తించాలి. ఆర్టికల్ 15(4), 15(5) ప్రకారం సామాజికంగా విద్యాపరంగా వెనుక బడిన వారిని షెడ్యూల్ కులాల, తెగలకన్నా వేరేగా గుర్తించి వారికి ప్రభుత్వాలు సహాయ సహకారాలు అందించి అభివృద్ధి పరచాలి. వెనుకబడిన కులాలను గుర్తించడం లెక్కించడం



రాజ్యాంగ పరిధిలోనిదే అని అనుకొని అభివృద్ధి పథంలో నడిపించాలి. అందుకే కులాల సెన్సెస్ లేదా జనాభా లెక్కలు వారి విద్యాఉద్యోగ ఆదాయ రాజకీయ తదితర అంశాలు పరిశీలనను ఎప్పటికప్పుడు చేయాలి. యాభై శాతం రిజర్వేషన్లకు పరిమితి కావాలా ఎక్కువశాతం జనాభా పేదరికంలో ఉంటే యాభై శాతం రిజర్వేషన్లు పెంచాలి కదా? అందరూ నేడు రాజాజ్యాంగం గురించి మాట్లాడుతున్నారు. భారత రాజ్యాంగంలోని 39వ సూత్రం ప్రకారం పాలకులు పౌరులకు తగిన జీవనాధారం కల్పించాలి. కొందరు మాత్రమే కోటీశ్వరులుగా ఎందుకు మిగిలినారు. నిరుపేదలకు నిరుద్యోగులుగా చాలీచాలని ఆదాయాలతో బతకడమే కష్టంగా ఎందుకు ఉన్నదో తెలుస్తున్నా పాలకులు పట్టించుకోకపోవడం రాజ్యాంగ ఉల్లంఘన కదా? ఆకలి ఎక్కువగా ఉన్న దేశాలలో హంగర్ ఇండెక్స్‌లో 125 దేశాలలో 111వ స్థానం మనది. ప్రభుత్వాలు అన్నివర్గాల వారికి ప్రతినిధులుగా ఉన్నారా? లేదా ధనికులకేనా? అందరికీ సమాన అవకాశాలు కల్పించాలని భారత రాజ్యాంగంలోని 17వ సూత్రం చెబుతుంది. 23,24 సూత్రాలలో దోపిడీ ఉండకూడదని చెబుతుంటే దేశంలో ఇంత ఆదాయ అసమానతలు ఎందుకు ఉన్నాయి. ఉన్నత ఆదాయ వర్గాలవారి ఒక శాతం జనాభా దగ్గర 40 శాతం పైగా జాతీయ సంపద ఉంటే అల్పాదాయ వర్గాల యాభై శాతం జనాభా దగ్గర 15శాతం జాతీయ ఆదాయం కూడాలేదు. సగం జనాభా పేదరికంలో ఉన్నారు. 47వ సూత్రం ప్రకారం దేశంలో పౌరులందరికీ పౌష్టికాహారం లభించే విధంగా చూసే బాధ్యత ప్రభుత్వానిదే. మనదేశంలో 70 శాతం మంది పౌష్టికాహార లోపంతో ఉన్నారు. పౌష్టిక ఆహార లోపంతో 40 శాతం పిల్లలు బాధపడుతున్నారు. భవిష్యత్తులో వీరు దేనికి ఉపయోగపడతారో తెలియనిస్థితి. దీనికి అంతా కారణం ఆదాయ అసమానతలు. సంపద కొంత మంది చేతుల్లో కేంద్రీకరణ జరగడం, ఆదాయ అసమానతల రీత్యా 146 దేశాలలో మనదేశం 123వది. ప్రజల కనీస అవసరాలని తీర్చే విధంగా పాలన చేసేదే రాజ్యం. కులమతాలకు తావులేని వాదంప్రజలు నిర్ణీత ప్రాంతం ప్రజానాయకులు ప్రభుత్వ యంత్రాంగం పరిపాలన ఇంతేకదా స్టేట్ అంటే. స్టేట్ అంటే నిర్దిష్ట సమాజ రాజకీయ వ్యవస్థ పరిపాలన విధానాలు చట్టాలద్వారా అందరికీ క్షేమం అందించేదే రాజ్యం పరిపాలన ఎలా చేయాలనేదే ముఖ్యం అంటు రాచరిక వ్యవస్థకు ఇటు కమ్యూనిస్టు వ్యవస్థకు మధ్యమార్గమే ఇప్పటిప్రజాస్వామ్య రాజకీయ వ్యవస్థ. ఇదే నేడు మనుగడలో ఉంది. లాభాన్ని ఉద్దేశించి ప్రభుత్వాలు ఎప్పుడూ పెట్టుబడులుపెట్టవు. ఉద్యోగాలు కల్పించేందుకు ఆదాయాలు పెరిగేందుకు ఆర్థిక వృద్ధి సాధించేందుకు సంక్షేమ రాజ్యాన్ని సాధించేందుకు మాత్రమేనని పాలకులు గమనించాలి. ఇలా శతాబ్దాలుగా ప్రభుత్వాలు తమ దిశ దశ మార్చుకుంటూ ప్రజలను కాపాడుకుంటూ సంక్షేమ రాజ్యాంగా మారాయని మరువరాదు. పాలకులు ఎప్పుడూ ప్రజల కోసం పనిచేయాలి. బడుగు, బలహీన వర్గాలుగా ఎవరున్నారో అనేది తెలుసుకోవాలంటే కులగణన తక్షణ అవసరం. అప్పుడు పేదలేవరో తెలుస్తుంది. తద్వారా ఉత్పత్తి పద్ధతులు ఎంపిక చేయాలి. ఆ విధంగా పెట్టుబడులు పెట్టాలి. తద్వారా ఆదాయ కల్పనలు జరగాలి. అదే సంక్షేమ రాజ్యం.

# ప్రైవేటు రంగంలో 100% రిజర్వేషన్లు!

## వెంటనే పోస్టు కూడా డిలిట్ చేసిన కర్ణాటక సిఎం



**బెంగళూరు, జులై 17:** కర్ణాటకలో అన్ని గ్రూప్ సి, గ్రూప్ డి పోస్టుల్లో ప్రైవేటు కంపెనీలతో సహా రాష్ట్రంలో నూరుశాతం రిజర్వేషనన్లు అమలు చేస్తామని ప్రకటించి సోషల్‌మీడియా ఖాతాలో పోస్టుపెట్టిన ముఖ్యమంత్రి సిద్ధరామయ్య వెను వెంటనే ఆ పోస్టును డిలిట్‌చేసారు. అయినా కూడా ఆపోస్టు భారీగా వైరల్ అయిపోయింది. ప్రైవేటు సంస్థల్లో రిజర్వేషన్లు 70శాతానికి పరిమితిచేస్తామని, మేనేజ్‌మెంట్ కాని స్థాయి పదవుల్లో 50శాతం, మేనేజ్‌మెంట్ స్థాయి ఉద్యోగులకు 50శాతం వంటివి అమలుచేస్తామని కార్మిక మంత్రి సంతోష్ లాడ్ వివరణ ఇచ్చారు. మేనేజ్‌మెంట్ స్థాయిలో రిజర్వేషన్లు 50శాతానికి అమలుచేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఇక ఇతర కోటాలో 70శాతం వరకూ రిజర్వేషన్లు అవసరం అవుతాయని చెపుతున్నారు.

ఈరిజర్వేషన్ పూల్‌లో అర్హులైన అభ్యర్థులు లభించనిపక్షంలో రాష్ట్రం బయటినుంచి తీసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. కన్నడిగుల్లో నిపుణులైన వారు లభించనిపక్షంలో ఔట్‌సోర్సింగ్‌లో నియమించుకోవచ్చన్నారు. స్థానికులకే ఉద్యోగాల్లో ప్రాధాన్యం ఇవ్వాలన్నదే తమ అభిమతమని అన్నారు. నిపుణులైన ఉద్యోగులకోసం ప్రత్యేకచట్టం తీసుకునిరానున్నట్లు తెలిపారు. కర్ణాటకలో నిపుణులైన ఉద్యోగులు ఉన్నారని, మంచి ప్రతిభ కలిగిన ఉద్యోగులున్నారని, అనేక ఇంజనీరింగ్‌కళాశాలలు కూడా ఉన్నాయని, వైద్యకళాశాలలు, అంతర్జాతీయ స్కూళ్లు ఎన్నో ఉన్నాయన్నారు. అందువల్లనే మేం స్థానికులకు 70శాతం రిజర్వేషన్ అమలుచేయాలనికోరుతున్నట్లు తెలిపారు. ప్రతిభ అందుబాటులో లేనిపక్షంలో వారు బయటినుంచి ఎలాగూ తీసుకుంటారని కార్మిక మంత్రి చెప్పారు. ముందురోజు సిద్దరామయ్య 100శాతం రిజర్వేషన్ ప్రకటిస్తామని ఎక్స్‌లో ప్రకటించారు.

కేబినెట్ సమావేశంలోనే కన్నడిగులకు నూరు శాతం రిజర్వేషన్లు అమలుచేయాలని చట్టం తీసుకువచ్చేందుకు ఆమోదం లభించిందని, కేటగిరీ, సీ, డి గ్రేడ్ పోస్టుల్లో అన్ని ప్రైవేటు పరిశ్రమల్లో ఈ రిజర్వేషన్ అమలుచేయాల్సి ఉంటుందని తెలిపారు. కన్నడిగులు తమ సొంత రాష్ట్రంలో సంతోషకరమైన జీవనం సాగించాలన్నదే తమ అభిమతమని అన్నారు. కన్నడ భూమిలో ఉపాధికోసం వెంపర్లాడాల్సి పరిస్థితి రాకూడదన్నారు. అయితే బిజినెస్ లీడర్లు మాత్రం ఈ విధానంపై తీవ్ర వ్యతిరేకత చూపించారు. ఐటి రంగంపరంగా బెంగళూరు క్యాపిటల్‌గా నడుస్తోంది. అత్యంత నిపుణులైనవారికి మినహాయింపు ఉండాలని పారిశ్రామికవేత్త కిరణ్ మజుందార్‌షా అన్నారు. కిరణ్‌మజుందార్‌షా కంపెనీ రిజిస్టరు కార్యాలయంలో బెంగళూరు ఎలక్ట్రానిక్స్ నగరంలో ఉంది. 800 ఎకరాల విస్తీర్ణంలోని టెక్నాలజీ హబ్‌లో ఉంది. ఇక్కడే విప్రో,ఇన్ఫోసిస్; టెక్‌మహీంద్ర మరికొన్ని సంస్థలున్నాయి. బయోకాన్ పరిశ్రమలో 16,500 మందికిపైగా పనిచేస్తున్నారు. కర్ణాటక అసోచామ్ కోఛైర్మన్ ఈ నిర్ణయం హ్రస్వదృష్టితో కూడుకున్నదని గేలిచేసారు.



### నా కొడుకు తప్పు చేసి ఉంటే

# ఉరి తీయండి

### కర్ణాటక మాజీ మంత్రి రేవణ్ణ

**బెంగళూరు, జులై 17:** 'నా కొడుకు తప్పు చేసి ఉంటే ఉరి తీయండి' అంటూ శాసనసభలో మాజీ మంత్రి, జెడిఎస్ నేత రేవణ్ణ విరుచుకు పడ్డారు. ప్రతిపక్షనేత అశోక్ వాల్మీకి కార్పొరేషన్‌కు సంబంధించిన అవినీతి కేసును విచారిస్తున్న సిట్ అధికారుల తీరుకు, ప్రజ్వల్ రేవన్న కేసులో సిట్ ప్రవర్తించిన విధానాన్ని పోల్చారు. ఇదే సందర్భంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రిజ్వాన్ అర్షద్, నారాయణస్వామి, నరేంద్రస్వామి తదితరులు అదేం చిన్న కేసా? అంటూ మండిపడ్డారు. ఒకానొక దశలో మహిళ మర్యాద వెనక్కొస్తుందా అంటూ ప్రశ్నించారు. కోట్ల రూపాయలు అవినీతి ఉంటే కట్టించవచ్చు అన్నారు. ఇదే సందర్భంలో రేవన్న జోక్యం చేసుకుని తన పేరు ప్రస్తావించారని, తాను మాట్లాడాలంటూ అభ్యంతరం తెలిపారు. తన కుమారుడు తప్పు చేసి ఉంటే ఉరి తీయనీ, డిజి ఆఫీసులో ఓ మహిళ చేత ఫిర్యాదు రాయించారని ఆరోపించారు. పోలీసు అధికారుల పట్ల అనుచితంగా మాట్లాడారంటూ అధికార పక్ష సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో మరోసారి సభ గందరగోళమైంది.

### పోలీస్ స్టేషన్‌లోనే తల్లికి

# నిప్పంటించిన తనయుడు



**లక్నో, జులై 17:** ఆస్తి తగాదాల నేపథ్యంలో పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన ఒక వ్యక్తి అక్కడ తన తల్లికి నిప్పంటించాడు. షాకైన పోలీసులు మంటలు ఆర్పి ఆమెను కాపాడేందుకు ప్రయత్నించారు. అయితే తీవ్రంగా కాలిన గాయాలైన ఆ మహిళ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించింది. ఉత్తరప్రదేశ్‌లోని ఆలిగఢ్‌లో ఈ సంఘటన జరిగింది. మధ్యాహ్నం రెండు గంటల సమయంలో భూమి వివాదం నేపథ్యంలో ఒక కుటుంబం ఖైర్ పోలీస్‌స్టేషన్‌కు చేరుకుంది. ఒక మహిళ, ఆమె కొడుకు ఒక పక్కకువెళ్లారు. ఆమహిళ తన ఒంటిపై పెట్రోలు పోసుకుంది. లైటర్‌తో నిప్పంటించుకుంటానని బెదిరించింది. కాగా పోలీసులు ఆమహిళప్రయత్నాన్ని అడ్డుకునాను. ఆమె చేతిలోని లైటర్‌ను లాక్కోగా కిందపడింది.

అయితే మొబైల్ ఫోన్‌లో విడియో రికార్డుచేస్తున్న మహిళ కుమారుడు వెంటనే కిందపడిన లైటర్‌తీసుకున్నాడు. ఆ లైటర్‌తో తన తల్లికి నిప్పంటించాడు. మంటల్లో ఆమె కాలుతుండటాన్ని మొబైల్‌ఫోన్‌లో రికార్డు చేసాడు. మరోవైపు ఇది చూసి పోలీసులు షాక్ అయ్యారు. మంటల్లో కాలుతున్న ఆమహిళను కాపాడేందుకు ప్రయత్నించారు. గోనెసంచులు కప్పి, మట్టిచల్లి మంటలు ఆర్పి వేసారు.

40శాతం కాలినగాయాలయిన ఆమెను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్సపొందుతూ ఆ మహిళ మరణించింది. మృతురాలిని హేమలతగా పోలీసులు గుర్తించారు. తల్లికి నిప్పంటించిన 22 ఏళ్ల కుమారుడు గౌరవ్‌ను అరెస్టుచేసారు. ఈ సంఘటనపై కేసునమోదుచేసి దర్యాపు చేస్తున్నారు. పోలీస్ స్టేషన్‌ప్రాంగణంలోని సిసిటివిల్లో రికార్డయిన విడియో క్లిప్ సోషల్‌మీడియాలోవైరల్ అయింది.

# ఉద్యోగాలకోసం తొక్కిసలాట

**ముంబయి, జులై 17:** ఉద్యోగాలకోసం నిర్వహించిన రిక్రూట్‌మెంట్ డ్రైవ్ తొక్కిసలాటగా మారింది. 2216 ఉద్యోగాలకోసం 25వేల మంది అభ్యర్థులు హాజరుకావడంతో ముంబయిలో ఎయిర్ ఇండియా ఆవరణ మొత్తం తొక్కిసలాటగా మారింది. వీరందరిని నియంత్రించేందుకు ఎయిర్ ఇండియా ఎయిర్‌పోర్టు సర్వీసెస్ లిమిటెడ్ సిబ్బంది ఎంతో సతమతం అయ్యారు. భారత్‌లోని మేజర్ ఎయిర్‌పోర్టుల్లో గ్రౌండ్ హ్యాండ్లింగ్ సేవలు ఈ కంపెనీ అందిస్తున్నది.

అభ్యర్థులు ఒకరినొకరు తోసుకుంటూ ఫారం కౌంటర్లవద్దకు చేరుకోవడం కనిపించింది. అభ్యర్థులు నీరు ఆహారం లేకుండా గంటలకొద్దీ వేచి ఉండేపరిస్థితి ఏర్పడింది. విమానాల్లోకి లగేజి, కార్గో లోడింగ్ అన్‌లోడింగ్ సేవలు అందిస్తుంది. బ్యాగేజి బెల్ట్‌లు, ర్యాంప్ ట్రాక్టర్లను కూడా ఈ సిబ్బంది నిర్వహిస్తారు. ప్రతి విమానానికి కనీసం ఐదుగురు లోడర్లు అవసరం అవుతారు. లగేజి,కార్గో, ఆహారసరఫరాకోసం వీరిని నియమిస్తారు. ఎయిర్‌పోర్టు లోడర్లకు 20 వేలనుంచి 25 వేలు ఉంటుంది. ఓవర్‌టైమ్ అలవెన్సులు అన్నీ కలుపుకుంటే 30 వేలవరకూ ఉంటుంది. విద్యార్హతలు కేవలం బేసిక్ అర్హతలుంటే చాలు. అయితే అభ్యర్థుల మంచి శారీరక దారుఢ్యంతో ఉండాలి. అయితే ఈ పోస్టులకు డిగ్రీ హోల్డర్లు, పిజి హోల్డర్లు కూడా హాజరయ్యారు. గతవారంలోనే గుజరాత్ బారుచ్ జిల్లాలోని అంక్లేశ్వర్‌లో ఉద్యోగార్థులకోసం నిర్వహించిన ఇంటర్వ్యూలకు వందలాది మంది తోసుకుని రావడం విడియోలు వైరల్ అయిన సంగతి తెలిసిందే. ఒకప్రైవేటు సంస్థలో పది ఉద్యోగలకు 1800 మంది అభ్యర్థులు దరఖాస్తుచేసుకున్నారు. అయితే ముంబయి తొక్కిసలాటపై ఎయిర్ ఇండియా ఇప్పటివరకూ స్పందించలేదు. ఇదే అదనుగా దేశంలో నిరుద్యోగ సమస్య



ఎంతగా పెరిగిందో అర్థం అవుతోందంటూ విపక్ష ఎంపిలు, విపక్ష మంత్రులు మండిపడుతున్నారు. బిజెపి హయాంలో నిరుద్యోగం ఎంత ప్రబలిపోయిందో తెలుస్తోందని దేశవ్యాప్తంగా ఇదే తీరును మోడీ ప్రభుత్వం అమలుచేయాలని చూస్తున్నదంటూ విమర్శలతో ధ్వజమెత్తారు.

# యుపి సిఎం, డిప్యూటీ సిఎం మధ్య విభేదాలు!



**లక్నో, జులై 17:** సార్వత్రిక ఎన్నికల ఫలితాల అనంతరం ఉత్తరప్రదేశ్‌లోని బిజెపి యూనిట్‌లో లుకలుకలు బయటపడుతున్నాయి. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, డిప్యూటీ సిఎం కేశవ్ ప్రసాద్ మౌర్యకు మధ్య బేదాభిప్రాయాలు ఉన్నాయంటూ కొంతకాలంగా వార్తలు వినిపిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే బిజెపి జాతీయాధ్యక్షుడు జెపి నడ్డాతో కేశవ్‌ప్రసాద్ ఢిల్లీలో ఒంటరిగా భేటీ అయ్యారు. వీరి భేటీ ఈ ఊహాగానాలకు మరింత ఊతమిస్తోంది. అంచనాలకు భిన్నంగా ఇటీవల లోక్‌సభ ఫలితాలు వెలువడ్డాయి. దీంతోపాటు రాష్ట్రంలో త్వరలో ఉప ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో నడ్డాతో కేశవ్ ఒంటరిగా ఢిల్లీలో సమావేశం కావడం చర్చకు దారి తీసింది. గంటపాటు జరిగిన ఈ భేటీలో 10 అసెంబ్లీ స్థానాల్లో జరగనున్న ఉప ఎన్నికలపై నేతలు చర్చించినట్లు తెలుస్తోంది. ఈ భేటీలో సిఎం పదవిలో మార్పు గురించి ఎలాంటి చర్చ జరగలేదని సమాచారం. అయితే ఉప ఎన్నికల అనంతరం యోగి ఆదిత్యనాథ్ మంత్రివర్గంలో మార్పులు జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి కొన్ని స్థానాల్లో పరాజయం పాలైంది. దీనికి యోగి పనితీరు కూడా ఒక కారణమని పార్టీ నేతలు విమర్శించారు. బిజెపి అతి విశ్వాసమే ఓట్లు కోల్పోయేలా చేసిందని యోగి ఇటీవల చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చకు దారితీశాయి. యుపి బిజెపి చీఫ్ భూపేంద్రచౌదరి కూడా నడ్డాతో విడిగా సమావేశమైనట్లు సమాచారం. పార్టీలో నెలకొన్న అంతర్గత విభేదాలను తొలగించేందుకు కృషి చేయాలని నడ్డా సూచించినట్లు వర్గాల పేర్కొన్నాయి. యుపి బిజెపి యూనిట్‌లోని అంతర్గత విభేదాలు బయటకురావడంతో ప్రతిపక్ష సమాజ్‌వాది పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ విమర్శలు గుప్పించారు. కాషాయ పార్టీ అంతర్గత విభేదాల ఊబిలో చిక్కుకుపోయింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల గురించి ఆలోచించడం మానేసింది అని విమర్శించారు.

# పూజా ఖేడ్కర్ ఇంటిపైకి బుల్డోజర్

## అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ కార్పొరేషన్ చర్యలు

**ముంబయి, జులై 17:** అధికార దుర్వినియోగం, యూపిఎస్సీకి తప్పుడు అఫిడవిట్ సమర్పించారన్న ఆరోపణలతో మహారాష్ట్రకు చెందిన ట్రెయినీ ఐఎఎస్ పూజా ఖేడ్కర్ వివాదంలో చిక్కుకున్నారు. తాజాగా పుణెలోని ఆమె కుటుంబం నివాసం బయట ఉన్న అక్రమ నిర్మాణాలపై పుణె మున్సిపల్ కార్పొరేషన్ చర్యలు చేపట్టింది. ఆ ఇంటికి ఆనుకుని ఉన్న నిర్మాణాలను బుల్డోజర్‌తో కూల్చివేసింది. ఇందుకు సంబంధించిన పిఎంసి ఇప్పటికే నోటీసులు ఇచ్చినా ఆ కుటుంబంనుంచి ఎలాంటి స్పందనా రాలేదని అధికారులు వెల్లడించారు. పుణెలో బ్యూరోక్రాట్‌గా పదవిని దుర్వినియోగం చేయడం, ఇతర డిమాండ్లతో కొద్దిరోజుల క్రితం ఖేడ్కర్ పేరు వార్తల్లోకి ఎక్కింది. ఆమె తన ప్రైవేట్ ఆడి కారుకు సైరన్, మహారాష్ట్ర ప్రభుత్వ స్టిక్కర్, విఐపి నంబర్ ప్లేట్లను అనుమతి లేకుండా వాడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. దీంతో ఆమెను మహారాష్ట్ర ప్రభుత్వం వాసిమ్‌కు బదలి చేసింది.

వాస్తవానికి ప్రొబెషన్‌లో ఉండే జూనియర్ అధికారులకు ఈ సౌకర్యాలు లభించవు. ఇక ఆ వివాదం తర్వాత నుంచి ఆమెకు సంబంధించి రోజుకో కొత్త విషయం వెలుగులోకి వస్తోంది. తన దివ్యాంగ ధృవీకరణకు చూపిన పత్రాల్లో కూడా అవకతవకలు ఉన్నట్లు సమాచారం. ఆమె చూపిన ఓ పత్రాల్లో ఇంటి చిరునామా కాకుండా ఓ ఫ్యాక్టరీ అడ్రెస్ ఉన్నట్లు తాజాగా బయటకు వచ్చింది.

సదరు ఇంజనీరింగ్ కంపెనీ స్థానిక పురపాలక సంఘానికి రూ.2.7 లక్షల పన్నులు బకాయి ఉన్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే పుణె కలెక్టర్ సుహాస్ దివాసె తనను వేధిస్తున్నారని ఖేడ్కర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వాసిమ్‌లోని పోలీసులకు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. ఆమె తండ్రి దిలీప్ ఖేడ్కర్‌పై కూడా ఆరోపణలు వస్తున్నాయి.

ఆయన మహారాష్ట్ర ప్రభుత్వం పనిచేసిన సమయంలో ఆదాయానికి మించిన ఆస్తుల్ని కూడబెట్టారని వాటి సారాంశం. ప్రస్తుతం ఈ వ్యవహారంలో అవినీతి నిరోధక సంస్థ ఇప్పటికే దర్యాప్తు ప్రారంభించింది.

# యేడాదికి రెండుసార్లు సిబిఎస్ఇ పరీక్షలు!

**న్యూఢిల్లీ,జులై 17:** సిబిఎస్ఇ పది, 12వ తరగతి బోర్డుపరీక్షలను ఏడాదికి రెండుసార్లు నిర్వహించేలా కేంద్ర విద్యాశాఖ కొంతకాలంగా ముమ్మర కసరత్తుచేస్తోంది. 2025-26విద్యాసంవత్సరం నుంచే ఈ సరికొత్త విధానాన్ని అమలుచేసేలా వ్యూహరచన చేయాలని ఇప్పటికే సిబిఎస్ఇని కోరింది. ఈ క్రమంలోనే 12వ తరగతి పరీక్షలపై త్వరలోనే ఒక నిర్ణయానికి రానున్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం మార్చిలోఒకసారి, జూన్‌లో రెండోసారి నిర్వహించే అంశాన్ని కేంద్రం పరిగణనలోకి తీసుకున్నట్లు సమాచారం. ఏడాదిలో రెండుసార్లు బోర్డుపరీక్షలనునిర్వహించే అంశంపై పాఠశాలల ప్రిన్సిపాళ్లతో సిబిఎస్ఇ విస్తృత చర్చలు జరిపింది. ఇందులో సెమిస్టర్ విధానంపై చర్చించగా దానిపైఏకాభిప్రాయం కుదరలేదు. ఎప్పటిలాగే ఫిబ్రవరి మార్చిలో 12వ తరగతి విద్యార్థులకు బోర్డుపరీక్ష నిర్వహించి ఆ తర్వాత జూన్‌లో మరోసారి అవకాశం ఇవ్వాలని నిర్ణయించింది. ఈ సిఫారసులను కేంద్ర విద్యాశాఖ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం 12వ తరగతి విద్యార్థులకు ఫిబ్రవరి మార్చిలో బోర్డు పరీక్షలు నిర్వహిస్తూ మేనెలలో ఫలితాలు విడుదలచేస్తున్నారు. ఆ తర్వాత విద్యార్థులు ఏదైన ఒక సబ్జెక్టులో మాత్రమే మార్కులను పెంచుకునేందుకు సప్లిమెంటరీ పరీక్షలు రాయవచ్చు.

పాస్‌కాని కంపార్ట్‌మెంట్ విద్యార్థులకు సప్లిమెంటరీ రాసే విధానం ఉంది. ఇపుడు కొత్త విధానం అమలుకువస్తే మార్చిలో పరీక్షలురాసిన విద్యార్థులు జూన్‌లోమరోసారి అన్ని పరీక్షలు రాసేందుకు వీలుంటుంది. అయితే అదిపూర్తిగా విద్యార్థుల ఐచ్ఛికమే కానీ తప్పనిసరేంకాదట. ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశపరీక్ష జెఇఇ మాదిరిగానే విద్యార్థులు తమ ఉత్తమ స్కోరును ఎంచుకునే అవకాశం కల్పించనున్నట్లు తెలుస్తోంది. రెండోసారి అన్నిపరీక్షలు కాకుండాతమకు మార్కులు తక్కువ వచ్చిన ఒకటో, రెండోపరీక్షలు కూడా రాసుకునే వెసులు బాటు ఇస్తారని అంచనా.సిబిఎస్ఇ బోర్డు పరీక్ష లను సంస్కరించడం ఇదితొలిసారేమీ కాదు. 2009లో పదో తరగతికి సిసిఇవిధానంప్రవేశపెట్టారు. 2017లో దీన్నిఎత్తివేసి మళ్లీ పాతవిధా నమే అమలుచేసారు. కొవిడ్‌సమయంలోనూ 10,12 తరగతుల వార్షిక పరీక్షలను రెండుసార్లు నిర్వహించి తిరిగి పాతపద్ధతినే కొనసాగిస్తున్నారు.



భారీ వర్షాలతో గోరక్‌పూర్‌లోని పలు ప్రాంతాలు వరదనీటిలో మునిగిన దృశ్యం

# పూరీలో నేడు తెరుచుకోనున్న రహస్య గది

## తాత్కాలిక స్ట్రాంగ్ రూంకు సంపద తరలింపు

**భువనేశ్వర్, జులై 17:** ఒడిశాలోని పూరీ శ్రీక్షేత్ర రత్న భాండాగారం రహస్య గది తలుపులు గురువారం తెరుచుకోనున్నాయి. ఇందుకు ఉదయం 9.15 నుంచి 12.15 గంటల వరకు శుభముహూర్తంగా నిర్ణయించారు. దీంతో దేశమంతా ఇప్పుడు ఆసక్తిగా చూస్తోంది. శ్రీక్షేత్ర కార్యాలయంలో భాండాగారం అధ్యయన సంఘం అధ్యక్షుడు జస్టిస్ బిశ్వనాథ్ రథ్ నేతృత్వంలో నిర్వహించిన సమావేశంలో ఈ మేరకు నిర్ణయించారు. సమావేశం అనంతరం జస్టిస్ రథ్, ఆలయ పాలనాధికారి అరవింద పాడి విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 14న భాండాగారంలోని తొలి రెండు గదుల్లో ఉన్న పురుషోత్తముని సంపద బయటకు తీసి తాత్కాలిక స్ట్రాంగ్‌రూంకు తరలించాం. ఇదంతా వీడియోగ్రఫీ చేయించాం. ఈ నెల 18న రహస్య గదిని తెరిచి, అందులోని సంపదను మరో తాత్కాలిక స్ట్రాంగ్‌రూంలో భద్రపరుస్తాం. అనంతరం ఈ భాండాగారాన్ని పురావస్తు శాఖకు మరమ్మతుల నిమిత్తం అప్పగిస్తాం. పనులు పూర్తయ్యాక సంపదనంతా మళ్లీ రహస్య గదికి తెచ్చి, ఆభరణాల లెక్కింపు చేపడతామని వెల్లడించారు. రహస్య గది తెరుస్తున్న కారణంగా శ్రీక్షేత్రంలోకి గురువారం ఉదయం నుంచి భక్తుల ప్రవేశాన్ని నిలిపివేసినట్లు ఆలయ పాలక మండలి ప్రకటించింది.

# హర్యానాలో అగ్నివీర్‌లకు 10% రిజర్వేషన్



### సిఎం నాయబ్‌సింగ్ సైనీ

**చండీఘడ్, జులై 17:** హర్యానాలోని పోలీస్, మైనింగ్ గార్డు ఉద్యోగాల్లో అగ్నివీర్‌లకోసం పది శాతం ఉద్యోగాలు రిజర్వుచేస్తున్నట్లు ముఖ్యమంత్రి నాయబ్‌సింగ్ సైనీ ప్రకటించారు. అగ్నిపథ్ స్కీంపై కేంద్రం, విపక్షాలమధ్య నడుస్తున్న వివాదం నేపథ్యంలో బిజెపి పాలిత రాష్ట్రాలు అగ్నివీర్‌కు రిజర్వేషన్లప్రకటిస్తున్నాయి. వచ్చే అక్టోబరులోనే రాష్ట్రం ఎన్నికలకు వెళుతున్నందున ప్రభుత్వం ఇప్పటినుంచే ఓటర్లను ఆకర్షించే కార్యక్రమాలు ప్రారంభించింది. 2022లో ప్రారంభించిన అగ్నిపథ్ స్కీంతో స్వల్పకాలింగా సాయుధ బలగాల్లోకి అభ్యర్థులుప్రవేశించే వీలుంటుంది. 17.5 నుంచి 21 ఏళ్ల వయసువారు నాలుగేళ్ల కాలానికి మిలిటరీలో పనిచేసే వీలు కలుగుతుంది. అయితే సైనికాధికారుల విచక్షణమేరకు వీరిలో 25శాతం మందిని 15ఏళ్లపాటు కూడా కొనసాగించుకోవచ్చు. మిగిలినవారికి ఆర్థిక ప్యాకేజిని ప్రకటించి పంపిస్తారు. ఈ పథకం కింద రిక్రూట్ అయినవారిని అగ్నివీర్‌లని పిలుస్తారు. ఇదే విషయమై ముఖ్యమంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఈ పథకంపై అనవసర రాద్ధాంతం చేస్తోందని నిపుణులైన యువతకోసం ప్రధానిమోడీ అన్ని వర్గాలతో చర్చలు జరిపి ఈ పథకం ప్రారంభించారని అన్నారు.

గ్రూప్‌సి, గ్రూప్‌డి పోస్టుల్లో మరో మూడేళ్ల వీరికి వయోపరిమితి సడలింపులు కూడా ఇస్తున్నట్లు తెలిపారు. అయితే మొదటి బ్యాచ్ అగ్నివీర్‌లకు ఐదేళ్లపాటు వయోపరిమితి సడలింపు ఉంటుందనికూడా సైనీచెప్పారు. ఒక అగ్నివీర్‌కు ప్రైవేటు కంపెనీ 30 వేల వరకూ జీతం చెల్లిస్తుంటే ప్రభుత్వం ఆ కంపెనికి 60వేల వరకూ వార్షిక సబ్సిడీ అందిస్తుందని సీఎం తెలిపారు. వివిధ కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీలు, విభాగాలుకూడా మాజీ అగ్నివీర్‌లను ఎంపికచేసుకునేందుకు ముందుకు వచ్చాయని తెలిపారు.

# అమెరికాలో భారత రాయబారిగా వినయ్‌క్వాత్రా

**న్యూఢిల్లీ,జులై 17:** రిటైర్డ్ దౌత్యవేత్త వినయ్ క్వాత్రాను కేంద్ర ప్రభుత్వం అమెరికా తదుపరి రాయబారిగా నియమించింది. అతిత్వరలోనే అమెరికా అధ్యక్ష ఎన్నికలకు వెళుతున్న తరుణంలో కొత్తరాయబారి నియామకం రెండుదేశాలమధ్య దౌత్యబంధాన్ని మరింత పెంచుతుందని భారత్ విశ్వసిస్తోంది. ఈనెలలోనే వినయ్‌క్వాత్రా భారత విదేశాంగశాఖ కార్యదర్శిగా పదవీ విరమణచేసారు. ఆయన్ను ఇపుడు కొత్త అమెరికా రాయబారిగా నియమించడంవల్ల అమెరికాలో నవంబరు ఎన్నికల తర్వాత నాయకత్వ మార్పు వస్తే రెండుదేశాలమధ్య సంబంధాలను పటిష్టంచేయడంలో క్వాత్రా కీలకంగా వ్యవహరించగలరని కేంద్రం అంచనా వేస్తోంది.

గడచిన రెండు దశాబ్దాలుగా భారత్, అమెరికాలు ఎంతో సన్నిహిత సంబంధాలతో కొనసాగుతున్నాయి. గత ట్రంప్, ప్రస్తుత బైడెన్ హయాంలో కూడా మంచి సంబంధాలే నడిచాయి. అంతేకాకుండా అమెరికాలో 2019లో




నిర్వహించిన ర్యాలీలో ఆనాటి అధ్యక్షుడు ట్రంప్‌తోపాటు మోడీ కూడా పాల్గొన్నారు. గతంలో చైనా రాయబారిగా కూడా పనిచేసారు. విదేశాంగశాఖ కార్యదర్శిగా పదవీ విరమణచేసిన తర్వాత ఫ్రాన్స్ రాయబారిగా కూడా పనిచేసారు. ప్రస్తుత అమెరికా రాయబారి తరన్‌జిత్ సింగ్ సంధు తన పదవీకాలం జనవరిలోనే పూర్తిచేసుకోవడంతో ప్రస్తుతం ఖాళీగా ఉంది. అందుకే కేంద్రంతక్షణమే ఈ ఖాళీని భర్తీచేసింది.

### ధోవతి, తలపాగాతో వచ్చిన రైతును

# అడ్డగించిన మెట్రోమాల్ సెక్యూరిటీ

### సోషల్ మీడియాలో వైరల్ కావడంతో దిగివచ్చిన మేనేజ్‌మెంట్



**బెంగళూరు,జులై 17:** మెట్రోపాలిటన్ నగరంలో పంచెచొక్కా కండువాతో వచ్చిన ఒక వృద్ధరైతును మాల్ నిర్వాహకులు సిబ్బంది లోపలికి ప్రవేశించకుండా నిలిపివేసారు. కేవలం పంచకట్టుకుని వచ్చినందుకే ఈ రైతును నిలిపివేసారని నెటిజన్లు తీవ్ర విమర్శలతో ధ్వజమెత్తారు. జిటి మాల్‌కు వచ్చిన ఆ రైతు తన కుమారుడితో కలిసి సినిమా చూడాలని వచ్చాడు. అయితే సెక్యూరిటీ గార్డులు ఆతడి ధోతీ చొక్కాలను చూసి లోనికి అనుమతించలేదు. పంచెలుకట్టుకున్నవారిని అనుమతించవద్దని మేనేజ్‌మెంట్ నిబంధనలు ఉన్నాయని, లోనికి వెళ్లాలంటే ప్యాంట్లు వేసుకుని రావాల్సిందేనని సెక్యూరిటీ గార్డులు స్పష్టంచేయడం మరింత విడ్డూరంగా ఉంది. అయితే ఈ విడియోలు వైరల్ కావడంతో సెక్యూరిటీ సిబ్బంది రైతు ఆతని కుమారుడికి క్షమాపణలు చెప్పారు. సోషల్ మీడియాలోకూడా అనేకమంది మేనేజ్‌మెంట్‌పై ధ్వజమెత్తారు.

ఒక వయోవృద్ధుడిపట్ల ఇదేనా మేనేజ్‌మెంట్ అనుసరించే వైఖరి అంటూ నిప్పులు చెరిగారు. రైతు సంఘాలుకూడా జిటిమాల్ ఎదుట బుధవారం ఉదయం భారీ ఎత్తున నిరసన ప్రదర్శన నిర్వహించారు. మాల్ నిర్వాహకులపై పోలీసులు తక్షణమే చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో వేలాదిగా రైతులు ఉద్యమిస్తారని రైతునేత కురుబురు శాంతకుమార్ స్పష్టం చేసారు. అలాగే బెంగళూరులోని రాజాజినగర్ స్టేషన్‌లో తలపాగా చుట్టుకుని వచ్చిన ఒక రైతును మెట్రో రైలు సిబ్బంది అడ్డగించారు. అప్పుడు కూడా విడియోలు వైరల్ కావడంతో తర్వాత ఆ రైతును ప్లాట్‌ఫామ్‌పైకి అనుమతించారు.

# పద్మావతి మహిళావర్సిటీలో జాతీయ స్థాయి సెమినార్

**తిరుపతి విద్య, జులై 17, ప్రభాతవార్త** శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం తిరుపతిలో మహిళా అధ్యయన కేంద్రం, ఎస్వీ యూనివర్శిటీ విద్యా విభాగం, ఇండియన్ అడల్ట్ ఎడ్యుకేషన్ అసోసియేషన్ న్యూఢిల్లీ వారి సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ స్థాయి సెమినార్ ఎడ్యుకేషన్ పాలసీ 2020 ఫాత్ వే ఫర్ ద ట్రాన్స్ఫర్మేషన్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ స్టేటస్, చాలెంజ్స్, స్టాటజీస్ 17,18వ తేదీలలో నిర్వహిస్తున్నారు. నేడు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. డాక్టర్ డి. ఉమాదేవి సెమినార్ యొక్క థీమ్‌ని వివరించారు. ముఖ్యంగా భారతదేశంలో నైపుణ్యాలతో కూడిన విద్య చాలా అవసరమని ఎన్ఈపి 2020లో సామాజిక అవసరాలతో కూడిన విద్య పాలసీలు తీసుకురావల్సిన ఆవశ్య కత. ఈ సెమినార్ యొక్క ముఖ్య ఉద్దేశ్యమని వివరించారు. ప్రొఫె సర్ ఎల్. రాజా ఫార్మల్ డీన్, జీఆర్ఐ, ప్రెసిడెంట్ ఐఏఈఏ ఈ కార్యక్రమానికి ప్రెసిడెంట్‌గా వ్యవ హరించారు. ఆయన నైపుణ్యాలు, సాధికారత, ట్రాన్స్ఫర్మేషన్ గురించి తెలిపారు. డాక్టర్ పార్ధసారథి, అసిస్టెంట్ డైరెక్టర్ భారతి దాసన్ విశ్వవిద్యాలయం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఉన్నారు. ప్రాథమిక స్థాయి వ్యవస్థ ఎదుర్కొంటున్న సమస్యల గురించి వివరించారు. విద్యకి బడ్జెట్ ఎక్కువ కేటాయించాలని అప్పుడే దేశం అభ్యున్నతి స్థాయిలో ఉంటుందన్నారు. తదుపరి కేసి చైదరి, అడ్వైజర్ ఐఏఈఏ, న్యూఢిల్లీ మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో విద్య నేర్చుకోవడానికి వయస్సుతో సంబంధం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సావనీరు రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమానికి జాతీయ స్థాయిలో భారతదేశంలోని మహారాష్ట్ర, గుజరాత్, వెస్ట్ బెంగాల్, కేరళ, డిల్లీ నుంచి వివిధ విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న ఆచార్యులు, విద్యార్థులు, మహిళా విశ్వవిద్యాలయం వెంకటేశ్వరా విశ్వవిద్యాలయం తదితరులు పాల్గొన్నారు.



జాతీయస్థాయి సెమినార్‌లో పాల్గొన్న ప్రొఫెసర్లు

# భూసారం పెంపునకు ప్రాధాన్యత

## - వ్యవసాయ శాఖ కమిషనర్ ఢిల్లీరావు



వ్యవసాయ శాఖ కమిషనర్ ఢిల్లీరావుకు అభినందనలు తెలుపుతున్న సిబ్బంది

**విజయవాడ,జూలై17,ప్రభాతవార్తప్రతినిధి:** శతాబ్దాల కాలం నుంచి అన్నపూర్ణగా పేరుగాంచిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతులు ఆదాయం పెంపే లక్ష్యమని నూతనంగా వ్యవసాయ శాఖ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన ఎస్.డిల్లీరావు అన్నారు. వ్యవసాయ శాఖ ప్రధాన కార్యా లయంలో వేద పండితుల పూర్ణకుంభ స్వాగ తంతో కార్యాలయంలోకి కార్యాలయ ఉద్యోగులు ఆహ్వానించారు. అనంతరం కార్యాలయంలో విధులకు సంబంధించిన దస్త్రంపై సంతకం చేసి బాధ్యతలు స్వీకరించిన అనంతరం మీడియా ప్రతినిధుల తో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లకు వ్యవసాయశాఖ మంత్రి కె.అచ్చంనాయుడు అధికారులకు ధన్యవాదాలను కమీషనర్ ఎస్.ఢిల్లీరావు తెలి పారు. రైతు ప్రయో జనాల కోసం వ్యవ సాయ శాఖ తీసుకో నున్న చర్య లను వివరిం చారు. విస్తరిస్తున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయడానికి ఉన్న అవకాశాలను పరిశీలించి ఎక్కడెక్కడ సాంకేతిక పరిజ్ఞానం వినియోగించే పరిస్థితులు ఉన్నాయో లాభ నష్టాలను బేరీజు వేసుకొని రైతులకు ప్రయోజ నకరంగా ఉండేలా అమలు చేస్తా మన్నారు. ము ఖ్యంగా పెట్టుబడి వ్యయం తగ్గిం చేందుకు సాంకేతిక పరిజ్ఞానం విని యోగాన్ని పెంచేందుకు అవసరమైన కార్యాచరణను అమలు చేస్తామన్నారు. ఇటీవల ప్రకృతి వ్యవసాయంలో మన రాష్ట్రానికి లభించిన అంతర్జాతీయ పురస్కారం "గుల్బెంకియన్ ప్రైజ్ ఫర్ హ్యూమానిటీ' స్ఫూర్తితో ప్రకృతి వ్యవసాయానికి మరింత ప్రోత్సాహం లభించేలా రైతులను సిద్ధం చేస్తా మన్నారు. రాష్ట్రంలోని రైతుల జీవితాలలో మరింత మార్పు తెచ్చేలా శాఖ పనితీరు ఉంటుందన్నారు. దేశానికి రైతే వెన్నెముక అనే సూత్రానికి త్రికరణ శుద్ధిగా తాను నమ్ముతానన్నారు.

అనంతరం చిర్రావూరు గ్రామానికి చెందిన పోకల పాములు, వీరిశెట్టి శివయ్య, శ్రీనివాసరావు, చిన్న వడ్లపూడి గ్రామానికి చెందిన గూడూరు గోపాలరావు, రాయంకుల వెంకటేశ్వరరావు, వలివేటి జగన్మోహన్ రావులను కమీషనర్ ఢిల్లీరావు సన్మానించారు. కార్యక్రమంలో శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఆర్ వి వి స్వర్ణ జయలక్ష్మి, రాష్ట్ర వ్యవసాయ విస్తరణ మరియు శిక్షణ కేంద్రం డైరెక్టర్ బి.ప్రసాద్,

ఆత్మ డైరెక్టర్ వివి విజయలక్ష్మి, జాయింట్ డైరెక్టర్ వి.శ్రీధర్, సూపరింటెండింగ్ ఇంజనీర్ జి.బాలసుబ్రమణ్యం, జె.జగ్గారావు, జిల్లా వ్యవసాయ అధికారులు ఎస్.నాగమణెమ్మ వెంకటేశ్వర్లు విజయ భారతి బాల భాస్కర్ ఎటిఎ సంఘం కార్యదర్శి ప్రవీణ్ పలువురు అధికారులు సిబ్బంది కమీషనర్ ఢిల్లీరావు కు శుభాకాంక్షలు తెలిపారు.

# పొదల్లో బాలిక మృతదేహం

### అత్యాచారమా, హత్యా?

### ఒకరిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

**దొరవారిసత్రం, జూలై 17 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా, దొరవారిసత్రం మండల పరిధిలోని నెలబల్లి గ్రామ సరిహద్దులో వున్న రైస్‌మిల్ అడవి పొదల్లో 8 సంవత్సరాల బాలిక కామాంధుడి చెరలో అత్యాచారానికి గురై మృతి చెంది వున్న సంఘటన బుధవారం చోటుచేసుకుంది. వివరాలిలా వున్నాయి. చెన్నై-కలకత్తా జాతీయ రహదారి పక్కనే వున్న రైస్‌మిల్‌లో పనిచేసేందుకు బీహార్ రాష్ట్రానికి చెందిన పలువురిని కూలీల నిమిత్తం తీసుకు వచ్చారు. వారికి వంట వార్పు చేసేందుకు లాలూక్ (32) అను అతన్ని వంటమాస్టర్‌గా నియమించుకున్నారు. ఇతనికి 8 ఏళ్ల వయసు గల కుమార్తె అనిక కుమారి ఉంది. చిన్నారి కనిపించకపోవడం, పరిసర ప్రాంతాల్లో వెతకడంతో చెట్ల పొదల్లో మృతిచెందిన పాపను కనుగొన్నారు. చనిపోవడానికి కారణాలేమని ఊహించిన వారికి అంతుపట్టలేదు. పోలీసులు రంగ ప్రవేశం చేసి వారి నుండి వివరాలు సేకరించారు. సిసి పుటేజీ పరిశీలించడంతో కూలీ పనికి వచ్చిన బీహార్ యువకుడు దిలీప్(21) ఉదయం 10 గంటల సమ యంలో చేయి పట్టుకుని శవమై పడివున్న ప్రాంతం వైపు తీసుకెళ్లినట్లు గుర్తించారు. అతడు గంజాయి మత్తులో ఉన్నట్లు కూలీలే ఆరోపిస్తున్నారు. అక్కడ పరిస్థితులు చూసి చిన్నారిపై అత్యాయత్నానికి పాల్పడి ప్రాణం తీసి ఉంటాడని పలు అనుమానాలకు తావిస్తోంది. దిలీప్ పలుమార్లు మత్తులో ఉంటున్నట్లు కూడా బీహార్ కూలీలు వాదనగా ఉంది. అభం శుభం ఎరుగని ఎనిమిదేళ్ల బాలికపై అఘాయిత్యానికి పాల్పడి చంపేసే ఉంటాడని ఆ గ్రామస్తులు కూడా పలు అనుమానాలు వ్యక్తపరుస్తున్నారు. ఈ సంఘటనపై నాయుడుపేట డిఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్ జగన్మోహన్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక ఎస్.ఐ తిరుమలరావులు బాలిక మృతి చెందిన పలుకోణాల్లో పరిశీలించి విచారణ చేపట్టారు. సిసి కెమెరా ద్వారా దిలీప్ దీనికి బాధ్యుడై ఉండాడని అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. బాలిక మృతదేహాన్ని నాయుడుపేట సామాజిక వైద్యశాలకు పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

# ప్రయాణికుడి ప్రాణాలను కాపాడిన నారా భువనేశ్వరి

**రేణిగుంట, జూలై 17 ప్రభాతవార్త:** హైదరాబాద్ నుంచి తిరుపతి వస్తున్న విమానంలో ఓ ప్రయాణికుడు తీవ్ర అస్వస్థతకు గురికాగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సతీమణి భువనేశ్వరి తక్షణం స్పందించి ఆయన ప్రాణాలను కాపాడి పలువురు మన్ననలను పొందిన సంఘటన బుధవారం జరిగింది. వివరాలు ఇలా... హైదరాబాద్ నుంచి తిరుపతి వస్తున్న విమానంలో శశిధర్ అనే ప్రయాణికుడు శ్వాస పీల్చుకోవడానికి ఇబ్బంది పడుతూ తీవ్రమైన అస్వస్థతకు గురయ్యారు. విమానంలో ప్రయాణిస్తున్న నారా భువనేశ్వరి పరిస్థితులను గమనించి సమాచారాన్ని సీఎం పేషికి తెలియజేశారు. సీఎంవో కార్యాలయం నుంచి వచ్చిన ఆదేశాల మేరకు విమానాశ్రయం అధికారులు వెంటనే విమానం వద్దకి వైద్యులతో అంబులెన్స్ తీసుకెళ్లారు. విమానం ల్యాండ్ కాగానే అస్వస్తతకు గురైన శశిధర్‌ను యుద్ధ ప్రాతిపదికన విమానం నుంచి నేరుగా అంబులెన్స్‌లోకి దింపారు. అందులోని వైద్యులు ప్రాథమిక చికిత్స చేసి విమానాశ్రయంలో ఉన్న అమర ఆస్పత్రి అవుట్ పేషెంట్ సెంటర్‌లో చికిత్స అందించడంతో శశిధర్ కోలుకున్నాడు. ఆయన నారా భువనేశ్వరికి ధన్యవాదాలు తెలిపారు.



అస్వస్థతకు గురైన శశిధర్

# ఎడారిలో కష్టాలు పడ్డ శివకు విముక్తి

### రాష్ట్ర మంత్రి చొరవతో సొంతూరుకు చేరుకున్న శివ, కుటుంబంలో వెల్లువిరుస్తున్న ఆనందం, ఆదుకున్న అందరికి పాదాభివందనం



కుటుంబ సభ్యులతో కువైట్ బాధితుడు శివ

**పీలేరు, జూలై 17 ప్రభాతవార్త:** గత వారం రోజులుగా తెలుగురాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గం వాల్మీకిపురం మండలం చింతపర్తి గ్రామానికి చెందిన వ్యవసాయ కూలి శివ గత ఏడాది క్రితం భార్య పిల్లలను పోషించుకోవాలని భావించి అధిక వడ్డీలకు అప్పుచేసి జీవనోపాధికోసం గల్ఫ్ దేశాలకు వెళ్లిన విషయం విధితమే. అయితే నమ్మిన ఏజెంటే నట్టేట ముంచి శివ కు మాయమాటలు చెప్పడమే కాకుండా మోసగించి ఇరాన్ సరిహద్దులలో మేకల కాపరిగా ఏడారిలో ఉద్యోగం వేయించాడు. అయితే కుటుంబ పోషణ కోసం గత కొన్ని నెలలుగా అష్టకష్టాలు పడి ఉద్యోగం చేస్తున్నా అక్కడి కువైట్ యజమాని శివను మరింత దుర్భర జీవితంలోకి నెట్టివేయడంతో ఆకలికి అలమటిస్తూ నిరుపేదను ఆదుకోవాలని తమ కష్టాలను సెల్‌ఫోన్‌లో చిత్రీకరించి సోషియల్ మీడియాలో ప్రచారం చేశారు. ఇది చూసిన, విన్న రాష్ట్ర మంత్రి నారా లోకేష్, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌లు స్పందించి ఇండియా ఎంబసీతో మాట్లాడి శివను ఇండియాకు రప్పించి ప్రాణాలను కాపాడారు. కుటుంబ స్థితి గతులను తెలుసుకుని గల్ఫ్ దేశాలలో ఉన్న ఎన్ఆర్ఐ తెలుగుదేశం అనుబంధ సంఘాల నాయకులతో చర్చించి ఎట్టికేలకు శివకు విముక్తి కల్పించారు. వివిద పార్టీల నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికసాయంతో పాటు సరుకులు అందజేసి మానవత్వం చాటుకున్నారు. జనసేన పార్టీ బాధిత కుటుంబాన్ని ఆదుకోవడంలో కీలకపాత్ర పోషించింది. జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి బెజవాడ దినేష్, నవీన్, చిరంజీవి బాధిత కుటుంబానికి అండగా నిలిచి భరోసా కల్పించారు.

# మొహరం పండుగ వేళ.. కనిగిరిలో తీవ్ర ఉద్రిక్తత

### - పీర్ల ఊరేగింపులో ఇరు సామాజిక వర్గాల మధ్య గొడవ - పీర్లతో రోడ్డుపై బైఠాయించిన ముస్లిం సోదరులు - పోలీసులతో ఇరు వర్గాల తీవ్ర వాగ్వాదం - ఎమ్మెల్యే ఉగ్ర రాకతో తప్పెట్లతోనే పీర్ల ఊరేగింపు



**కనిగిరి, జులై17, ప్రభాతవార్త** కుల మతాలకు అతీతంగా జరుపుకునే మొహరం పండుగ.. కనిగిరిలో తీవ్ర ఉద్రిక్తకు దారి తీసింది. పీర్ల ఊరేగింపులో ఇరు సామాజిక వర్గాల మధ్య జరిగిన వాదన చిలికి చిలికిగాలి వానలా మారింది. ముస్లిం సోదరులు ఒక అడుగు ముందుకేసి ఒంగోలు బస్టాండ్ ప్రధాన రహదారిపై రెండు దఫాలుగా బైటాయించడంతో ట్రాఫిక్ భారీ స్థాయిలో నిలిచింది. పోలీసులు వరు సామాజిక వర్గాల వారితో సంప్రదింపులు జరిపి సర్ధిచెప్పిన వినకపోవడంతో పోలీసులకు తలనొప్పిగా మారింది. దీంతో గంటల తరబడి కనిగిరి బొడ్డు చావిడి వద్ద పీర్ల ఊరేగింపు.. సలాం తీసుకునే పక్రియ గంటల తరబడి ఆలస్యమైంది. బొడ్డు చావిడి వద్ద బుధవారం కనిగిరిలో జరిగిన మొహరం పండుగ వేడుకలు ముస్లిం, ఆర్యవైశ్యల సామాజిక వర్గాల మధ్య జరిగిన వాధన తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. కనిగిరి శంఖవరం పీర్ల బొడ్డు చావిడి వద్ద సలాం అందుకొనే సాంప్రదాయం ఉంది. ఈ క్రమంలో ఆర్యవైశ్యులు బొడ్డుచావిడి వద్ద తప్పెట్లు కొట్టకుండా సలాం అందుకోవాలని కోరారు. దీంతో పాటుగా తొలిఏకాదశి పండుగ సందర్భంగా దేవాలయాల వద్ద తప్పెట్లు కొట్టుకుండా వెళ్లాలని పట్టు పట్టారు. పీర్లను ఊరేగించే ముస్లిం సోదరులు మాత్రం ఆనవాయితీగా తప్పెట్లు కొడుతూ సలాం అందుకునే సాంప్రదాయం ఉంది. కాబట్టి తప్పెట్లతోనే వెళ్తామని భీష్మించుకుని కూర్చున్నారు. తొలుత రెండు సార్లు ముస్లిం సోదరులు పీర్లతో పాటు తప్పెట్లు మోగించుకొని రావడంతో ఆర్యవైశ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో ఇరు వర్గాల మధ్య వాదనలు పోలీసులు ఇరు సామాజిక వర్గాల పెద్దలను సంప్రదించి సర్ది చెప్పిన వినకపోవడంతో పోలీసులు పలు ఇబ్బందులు పడ్డారు. దీంతో పాటుగా పీర్ల ఊరేగింపులో కొంత మంది ఆకతాయిలు చేసిన చేష్టాలు, హావ బ.ా ఎా ల న్ ం నియంత్రించడంలో పోలీసులు అవస్థలు పడ్డారు. బొడ్డుచావిడి వద్ద ముస్లిం యువకులు పచ్చ జెండాను ప్రదర్శిస్తూ నృత్యాలు చేస్తుండగా, ఆర్యవైశ్యులు తప్పెట్ల మోత ఆపలేదని కోపోద్రిక్తులై .. జై శ్రీరామ్ అంటూ కాషాయ జెండాలను ప్రదర్శించారు. దీంతో పోలీసులు తీవ్ర స్థాయిలో ఇరు సామాజిక వర్గాలను నియంత్రించిన శాంతించలేదు. అనంతరం ముస్లిం సోదరులు ఒంగోలు బస్టాండ్ ప్రధాన రహదారిపై రెండు దఫాలుగా బైటాయించడంతో వాహనాల రాకపోకలు భారీ స్థాయిలో నిలిచాయి. పోలీసులు ఇరు వర్గాల పెద్దలతో చర్చలు జరిపినా ఫలించలేదు. తర్వాత సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని ఇరు సామాజిక వర్గాలు సమన్వయం పాటించాలని, ఇరు వర్గాలు గొడవలు పడరాదని, ముస్లిం సోదరులతో మాట్లాడి పీర్లతో సహా తప్పెట్లు మోతతో బొడ్డుచావిడి వద్దకు చేరుకున్నారు. అనంతరం ఉగ్ర ఆర్యవైశ్యులతో మాట్లాడారు. ఎప్పటి లాగానే పీర్లు తప్పెట్ల మోతలతో ముస్లిం సోదరులు కోలాహాల మధ్య సలాం అందుకుని రామాలయం మీదుగా వెళ్ళటం జరిగింది. ఈ క్రమంలో ఆర్యవైశ్యులు వారి మనోభావాలు దెబ్బతిన్నాయని పలువురు చర్చించుకోవడం కనిపించింది. దేవాలయాల వద్ద తప్పెట్లను మోగించడం భావ్యం కాదని,

అభ్యంతరం వ్యక్తం చేస్తున్న ముస్లిం సోదరులు వినలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ఉగ్ర దగ్గరుండి తప్పెట్లతోనే పీర్లను తీసుకుని రావడం బాధాకరమని ఆర్యవైశ్యులు చర్చించు కుంటున్నారు. ఉగ్ర గెలుపులో అత్యధిక మెజార్టీ తెచ్చిన రామాలయం వార్డులో ఇలా జరగడం పలువురు ఆర్యవైశ్యులు జీర్ణించుకోలేక పోతు న్నారు. తొలి ఏకాదశి పండుగ రోజున మానసిక వేదనకు గురవుతున్నామని చర్చించుకోవడం కొసమెరుపు.

# ఫ్యాక్టరీల్లో ప్రమాద ఘటనలు విషాదకరం

### - వైఎస్సార్సీ నేతలు, అధికారుల అవినీతితోనే నేడు ప్రమాదాలు
### - అన్ని ఫ్యాక్టరీలు, బాయిలర్స్‌ను పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించాం:కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్

**అమరావతి, జూలై 17, ప్రభాతవార్త ప్రతినిధి:** గత ఐదేళ్లలో వైఎస్సార్సీపాలనలో అనుభవం లేని అధికారులను నియమించి, థర్డ్‌పార్టీ చేతిలో సేఫ్టీ ఆడిట్‌ను పెట్టి లంచాలు కొల్లగొట్టటంతోనే నేడు రాష్ట్రంలో ఫ్యాక్టరీల్లో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, రాష్ట్ర కార్మిక, కర్మాగార, బాయిలర్స్, వైద్య బీమా సేవల శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. బుధవారం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఉచిత ఇసుకపై వైఎస్సారీనస నేతల మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నాయని అన్నారు. ఇసుక గురించి జగన్‌రెడ్డి మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. గత ఐదేళ్ల ఇసుక మాఫియాను గుప్పిట్లో పెట్టుకుని కోట్లు కొల్లగొట్టిన వ్యక్తి జగన్‌రెడ్డి అని అన్నారు. ఇసుకను గుప్పిట్లో పెట్టుకుని భవన నిర్మాణ కార్మికుల పొట్టకొట్టారన్నారు. సుమారు 30 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులు వైఎస్సార్సీ అరాచక పాలనలో రోడ్డునపడ్డారన్నారు. వైఎస్సార్సీ పాలనలో ఇసుకలో రూ.9,750 కోట్లు కొట్టేశారన్నారు. రైతుల గురించి మాట్లాడే హక్కు వైఎస్సార్సీ కి లేదన్నారు. ఆ పార్టీ అరాచక పాలనలో రైతుల ఆత్మహత్యల్లో ఏపి దేశంలో మూడోస్థానంలో ఉందన్నారు. ఖజానాను ఖాళీ చేసి ధాన్యం డబ్బులు కూడా చెల్లించుకుండా రైతులను ఇబ్బంది పెట్టారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.వెయ్యి కోట్లు చెల్లించి రైతులను ఆదుకున్నామని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం 1వ తేదీన రూ.7వేల పింఛన్ ఇచ్చామని మంత్రి తెలిపారు. ఓటమిని జీర్ణించుకోలేని వైఎస్సార్సీ నేతలు ఉలిక్కిపడుతున్నారని అన్నారు. అబద్ధాలతో అవగాహనలేని ప్రెస్‌మీట్‌లు పెడుతున్నారని వ్యాఖ్యానించారు. నిరుద్యోగుల సమస్యలపై జగన్‌రెడ్డి మాటలు హాస్యాస్పందంగా ఉన్నాయన్నారు. వికాస సంస్థతో ద్వారంపూడి దోపిడి గురించి అందరికీ తెలిసిందే అన్నారు. సూపర్ సిక్స్‌లో భాగంగా నిరుద్యోగ భృతి, మెగా డిఎస్సీ విడుదల చేస్తామని చెప్పామని, అన్నట్టుగానే మెగా డిఎస్సీకి ఏర్పాట్లు జరుగుతున్నామని మంత్రి పేర్కొన్నారు. దానిపై సిఎం చంద్రబాబునాయుడు అధికారం చేపట్టిన వెంటనే సంతకం చేశారని గుర్తుచేశారు. నిరుద్యోగ భృతికి మేం కట్టుబడి ఉన్నామని, స్కిల్ సెన్సెస్‌తో ఉపాధి కల్పనకు కృషిచేస్తామని తెలిపారు. చంద్రబాబు పాలనలో కచ్చితంగా ఐదు లక్షల ఉద్యోగాలు ఇస్తామని, మీ అవినీతి, అరాచక పాలనకు ఫలితమే. మీకు వచ్చిన 11 సీట్లు అని అన్నారు.





ఏకలవ్య జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

# చంద్రబాబు పాలనలో గిరిజనుల అభివృద్ధి

**విజయవాడ, జూలై 17, ప్రభాత'వార్త' :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో గిరిజనులు ఎంతో అభివృద్ధి సాధించారని ఎస్సి, ఎస్టి కమీషన్ మాజీ సభ్యులు కొండారెడ్డి నరహరి వరప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం విజయవాడ సింగ్‌నగర్‌లో జరిగిన ఏకలవ్య జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఈరోజు రాష్ట్రంలో 108 నియోజకవర్గాల్లో ఏకలవ్యుని విగ్రహాలకు జయంతి వేడుకలు నిర్వహిస్తున్నా మన్నారు. పట్టుదల, గురుభక్తి కలిగిన మహనీయుడు, గిరిజనులకు మూలపురుషుడు అయిన ఏకలవ్యుడుని స్ఫూర్తిగా తీసుకుని ముందుకెళుతున్న గిరిజన సోదరులందరికి శుభా కాంక్షలు తెలిపారు. గత ఐదు సంవత్సరాల కాలంలో వైసిపి ప్రభుత్వ హాయంలో జగన్ మోహన్‌రెడ్డి అనుచరులు, ప్రజాప్రతినిథులు గిరిజనులపై దాడులు చేసి ట్రాక్టర్లతో గిరిజన మహిళలను తొక్కించి వారి భూములను ఆక్రమించుకున్నారని, ఉన్నత విద్యనభ్యసించి ఉద్యోగాల్లో వున్న వారి కుటుంబాలను ప్రలోభాలకు గురిచేసి వారి కాపురాలు చిన్నాభిన్నం చేస్తున్నారని, గిరిజన మహిళలను ఆటబొమ్మలుగా చూస్తున్నారన్నారు.

# నాయకత్వ నైపుణ్యానికి నిండైన నిదర్శనం

### - కెనరా బ్యాంకు ఓఎ జనరల్ సెక్రటరీగా రవికుమార్ సత్కార సభలో ప్రముఖుల అభినందన



రవికుమార్‌ను సత్కరిస్తున్న అసోసియేషన్ నేతలు

**అమరావతి, జూలై 17, ప్రభాతవార్త ప్రతినిధి:** బ్యాంకింగ్ రంగంలో ఛాంపియన్ ఆఫ్ ఛేంజ్: ఎ రిమారకబుల్ యూనియన్ లీడర్‌గా కె.రవికుమార్ గణనీయమైన ప్రభావాన్ని చూపారు. 2021లో ఆయన సిబిఓఎలో అతిపిన్న వయస్సులోనే జనరల్ సెక్రటరీగా విశేష ఘనత సాధించారు. అదనంగా ఎఐబిఓసి ఇటీవల త్రైవార్షికంలో, ఆయన సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా ఎన్నికయ్యారు. పరిశ్రమలో ఆయన వేగంగా ప్రతిభాపాటవాలతో ఎదగటం ఆయన అంకిత భావానికి, నాయకత్వ నైపుణానికి నిదర్శనంగా పలువురు ప్రముఖులు ప్రస్తుతించారు. కాగా బుధవారం సిబిఓఎ విజయవాడ ఆధ్వర్యంలో రవికుమార్ సాధించిన విజయాన్ని పురస్కరించుకుని సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సమావేశానికి సిబిఓఎ ఉపాధ్యక్షుడు పి.రామప్రసాద్ అధ్యక్షత వహించారు. విజయవాడ సర్కిల్ ఆఫీస్ జిఎం పి.రవివర్మ, విజయవాడ ప్రాంతీయ కార్యాలయం ఎజిఎం జిఎన్‌బి ఆనంద్‌కుమార్‌లను సన్మానించారు. జెజిఎస్, సిబిఓఎ జీవన్ సత్య ప్రకాష్ ప్రారంభోత్సవ ఉపన్యాయం చేశారు. రవికుమార్ ఎఐబిఓసి త్రైవార్షిక సదస్సు కార్యక్రమాలను చర్చించారు. అనంతరం సమావేశంలో సిబిఓఎ ప్రాముఖ్యతను వివరించారు. ముఖ్యఅతిథులు జిఎం రవివర్మ, ఎజిఎం ఆనంద్‌కుమార్ తదితరులు సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా పదోన్నతి పొందిన రవికుమార్‌ను ప్రశంసించారు. ఎఐబిఓసిలో సిబిఓఎ పాత్రను అభినందించారు. మేనేజ్‌మెంట్‌కు సిబిఓఏ అందించిన మద్దతు మరియు రవికుమార్ నాయకత్వంలో సాధించిన విజయాలను పేర్కొన్నారు. సిబిఓఎ వైస్ ప్రెసిడెంట్ రామ ప్రసాద్ రవికుమార్ పదోన్నతిపై అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా రవికుమార్ కెనరా బ్యాంకులో తన ప్రయాణం గురించి పలు అంశాలను గుర్తుచేసుకున్నారు. ప్రస్తుతం తనకు లభిస్తున్న గుర్తింపు కేవలం కెనరా బ్యాంకు మద్దతు వల్లనే అని అన్నారు. రోజువారీ కార్యకలాపాల్లో సమగ్రత, అప్రమత్తత ప్రముఖ్యత, వర్తమానంలో జీవిచంటం ప్రాముఖ్యతల గురించి తెలిపారు. తనకు జరిగిన సత్కారం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

# టిడిపి ఎంపవర్మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో

### ముగ్గురు ఐటిఐ విద్యార్థులకు గల్ఫ్‌లో ఉద్యోగాలు



జాబ్ ఆఫర్స్ లెటర్లు అందజేస్తున్న మంత్రి సవిత

అమరావతి, జూలై 17, ప్రభాతవార్త ప్రతినిధి: టిడిపి ఎంపవర్మెంట్ సెంటర్‌లో శిక్షణ పొందిన ముగ్గురు విద్యార్థులు గల్ఫ్‌లో ఉద్యోగాలు సాధించారు. ఉద్యోగాలు పొందిన వారిలో ఈపూరి హరీష్‌బాబు (గుంటూరు), షేక్ వలీ (బాపట్ల), చింతా హరినాథ్ (యలమంచిలి) ఉన్నారు. వీరు ఎలక్ట్రీషియన్ కోర్సులో ఉచితంగా శిక్షణ పొందటంతోపాటు టిడిపి ఎంపవర్మెంట్ సహకారంతో ఉద్యోగాలు సాధించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బిసి సంక్షేమశాఖ మంత్రి సవిత బుధవారం ఇక్కడి టిడిపి కేంద్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమం వీరికి జాబ్ ఆఫర్ లెటర్స్ అందజేశారు.

విద్యార్థులను మంత్రి అభినందిస్తూ సిఎం చంద్రబాబునాయుడు పేరు నిలబెట్టేలా పనిచేయాలని అన్నారు. కార్యనరకమంలో టిడిపి బ్రాహ్మణ సాధికారిత విభాగం రాష్ట్ర కో-ఆర్డినేటర్ కె.బుచ్చిరామ్ ప్రసాద్, బిసి వెల్ఫేర్ విభాగం కో-ఆర్డినేటర్ వి.గురుమూర్తి, టిడిపి ఎంపవర్మెంట్ సెంటర్ ట్రైనింగ్ కో-ఆర్డినేటర్ యామిని, ట్రైనర్లు వి.భాను, అధికారి ఉమామహేశ్వరి ప్రతినిధులు డివి రావు, డొమ్నిక్ తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ మార్షల్ లుధియారావు హఠాన్మరణం



### - నేడు బాపట్ల జిల్లా అల్లూరులో అంత్యక్రియలు

**బాపట్ల, జూలై 17, ప్రభాతవార్త:** బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెం మండలం అల్లూరుకు చెందిన అసెంబ్లీ మార్షల్ కె.లుధియారావు (39) విధి నిర్వహణలో బుధవారం గుండెపోటుతో మృతిచెందారు. విధుల్లో ఉన్న ఆయన అకస్మాత్తుగా గుండెపోటు రావటంతో మంగళగిరి ఎన్నారై ఆసుపత్రికి తరలిస్తుండగా మృతిచెందినట్లు పోలీసువర్గాలు తెలిపాయి. ఎపిఎస్పీ విభాగంలో చేరిన లూధియారావు గ్రేహౌండ్స్ ఏఆర్‌లో పనిచేఇస్తూ, అసెంబ్లీలో మార్షల్‌గా విదులు నిర్వహిస్తున్నారు. మృతుడికి భార్య మెస్సీ గ్రేస్, ఇద్దరు పిల్లలు ఉన్నారు. లూధియారావు అంత్యక్రియలు గురువారం పోలీసు అధికార లాంఛనాలతో పిట్లలవానిపాలెం మండలం, అల్లూరులో నిర్వహించటానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

# భక్తిప్రపత్తులతో వైభవంగా తొలి ఏకాదశి వేడుకలు

**జగ్గయ్యపేట, జూలై 17, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రాంతంలో తొలి ఏకాదశి వేడుకలు, డాక్టర్ ఏపిజె అబ్దుల్‌కలాం అంతర్జాతీయ పురస్కార గ్రహీత, ప్రముఖ తాత్వికులు గెంటేల వెంకటరమణ జన్మదిన వేడుకలు శోభాయమానంగా జరిగాయి. సద్గుణ సంపదను సాధించుకోవటం ద్వారా శాంతి లభిస్తుందని, అహంకారంతో కూడిన వ్యక్తిత్వమే సర్వ అనర్థాలకు మూలమని తత్వోపదేశం చేసిన శ్రీగెంటేల వెంకటరమణ ప్రస్తుతం లండన్ ఆధ్యాత్మిక ధర్మప్రచార యాత్రలో ఉన్నారు. బుధవారం ఉదయం జగ్గయ్యపేట. మండలం లోని బలుసుపాడు శ్రీగురుధామ్‌లో సద్గురు శ్రీశివానందస్వామి సన్నిధానంలో ప్రత్యేక గుర్వారాధన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా తాత్వికులు వెంకటరమణ-వసంతలక్ష్మీ గురుదంపతులు లండన్ నుండి భక్తులకు ఆన్‌లైన్‌లో శుభాశీస్సులు అందజేశారు. శ్రీశివానందగురు ఎడ్యుకేషనల్, కల్చరల్ ట్రస్టు ప్రతినిధి గెంటేల రాజానారాయణరావు దంపతులు సద్గురు శ్రీశివానంద భగవాన్ల ఆరాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. సద్గురు మూర్తికి రుద్రాభిషేకం, రుద్రహోమం, పూర్ణాహుతి, నక్షత్ర హారతి కార్యక్రమాలను దివ్యంగా నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదగోష్టి కొనసాగింది. జగ్గయ్యపేట పట్టణంలోని పాలేటి ఒడ్డున వేంచేసివున్న పంచాయతన క్షేత్రం (మఠం శివాలయం) పునర్నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి.



## నీతి ఆయోగ్ ప్రత్యేక ఆహ్వానితుడిగా కేంద్రమంత్రి కింజరపు రామ్మోహన్‌నాయుడు

విజయవాడ,జులై17, ప్రభాతవార్తప్రతినిధి: కేంద్ర పౌరవిమానయానశాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు నీతి ఆయోగ్ ప్రత్యేక ఆహ్వానితులుగా నియమితులయ్యారు. కేంద్రంలో కొత్త మంత్రివర్గం ఏర్పడిన నేపథ్యంలో నీతి ఆయోగ్ కూర్పును సవరించారు. ఎక్స్‌ఆఫీషియో సభ్యుల జాబితాలో కొత్త వ్యవసాయ, గ్రామీణ భివృద్ధి శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను చేర్చారు. ప్రత్యేక ఆహ్వానితుల జాబితాలో కొత్త మంత్రులు జేపీ నడ్డా (వైద్య ఆరోగ్యం), కింజరాపు రామ్మోహన్‌నాయుడు (పౌరవిమానయానం), హెచ్‌డీ కుమారస్వామి (ఉక్కు, భారీ పరిశ్రమలు), జితన్ రాం మాంఝీ (ఎంఎస్ఎంఈ), రాజీవ్ రంజన్ సింగ్ (పంచాయతీ రాజ్, పశుసంవర్ధకం), జువెల్ ఓరం (గిరిజన వ్యవహారాలు), అన్నపూర్ణాదేవి (మహిళా, శిశు సంక్షేమం)ను చేర్చారు.

# ప్రభుత్వ ఉద్యోగుల జిపిఎస్ జిఒ,గెజిట్ విడుదలల్లో కుట్రకోణం!

### -ఇద్దరు అధికారులను అనుమానిస్తున్న అధికార యంత్రాంగం, పలు శాఖల పేషీల్లో కోవర్టులున్నారనే దిశలో విచారణ

విజయవాడ,జులై17,ప్రభాతవార్తప్రతినిధి: ప్రభుత్వ అనుమతి లేకుండా జీవీలు జీపీఎస్ జీవో,గెజిట్ విడుదలపై చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు.ఈ గెజిట్ జీవోలను తాత్కాలిక రద్దు చేసారు. ఈ వ్యవహారంపై విచారణ జరపాలని సీఎం చంద్రబాబు చేస్తూ ఆదేశాలు ఇచ్చారు.తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నెలరోజులైన రోజునే జీపీఎస్ జీవో విడుదలయిందంటే అందులో కుట్రకోణం ఉందని సీఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో సీఎంవో అధికార యంత్రాంగం విచారణ నిర్వహిస్తుంది. ఆర్థికశాఖ,న్యాయశాఖల్లో పనిచేసే వాళ్ళలో ఎవరు దీనికి కారకులనే దిశలో విచారణ జరుపుతున్నారు.ఆర్థిక శాఖ డిప్యూటీ సెక్రటరీ శాంతి కుమారి, న్యాయశాఖలో సెక్షన్ ఆఫీసర్ హరిప్రసాద్‌రెడ్డి పాత్రపై వివరాలు సేకరిస్తున్నారు. ఇద్దరు అధికారుల గత చరిత్రపైన ఉన్నతాధికారులు వివరాలు తెలుసుకుంటున్నారు. అనుమానిత అధికారులు బిజినెస్ రూల్స్ పాటించారా,లేదా అనే అంశంపై విచారించగా, బిజినెస్ రూల్స్ ఉల్లంఘన జరిగినట్లు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు.పాత ప్రభుత్వంలో చివరి అసెంబ్లీ కాలంలో అమలు కాని నిర్ణయాలను అధికారులు కట్టబెడుతూ కొత్త ప్రభుత్వంలో ఉండాలని నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. అమలులో లేని పాత ప్రభుత్వ నిర్ణయాలకు కొత్త ప్రభుత్వ అనుమతి తప్పని సరి నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి.జీపీఎస్ జీవో జారీ చేయడం,గెజిట్ అప్‌లోడ్ చేయడం వెనుక ప్రభుత్వాన్ని అభాసు పాలు చేసే కుట్రకోణం ఉన్నట్లు ప్రాథమిక విచారణ అనంతరం అధికార యంత్రాంగం అనుమానిస్తోంది. వివిధ శాఖల్లో మంత్రులు, అధికారుల పేషీల్లో ఇంకా ఎవ్వరైనా కోవర్టులు న్నారా ప్రభుత్వం విచారిస్తోంది.



హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రీనివాసరెడ్డి ఆయన కుటుంబసభ్యులకి దుర్గమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఇఓ

# తొలి ఏకాదశి దుర్గమ్మ దర్శనానికి వెల్లువెత్తిన భక్తజనం

### - జయజయ నాదాలతో దుర్గమ్మకు ఆషాడం సారె
### - శాకంబరి ఉత్సవాలకు విరాళాలు

ఇంద్రకీలాద్రి, జులై 17, ప్రభాత'వార్త': అమ్మలగన్నమ్మ బెజవాడ దుర్గమ్మ ను పవిత్ర తొలి ఏకాదశి సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి దర్శించుకున్నారు. వారికి త్వరితంగా దర్శనమయ్యేలా శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఒ కెఎస్ రామారావు చర్యలు తీసుకున్నారు.

- దుర్గమ్మ సేవలో ఏపి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రీనివాసరెడ్డి:

దుర్గమ్మ ను రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రీనివాసరెడ్డి కుటుంబసభ్యులతో కలిసి బుధవారం దర్శించుకున్నారు. ఆయనకు దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటో లను శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఒ కెఎస్ రామారావు అందించారు. వేదపండితులు ఆశీర్వచనాలు పలికారు.

- నిత్యాన్నదానికి విరాళం:

చెన్నైకు చెందిన ఎంఏ వైద్యనాథన్ దంపతులు రు.1,08,000ల విరాళాన్ని బుధవారం దుర్గమ్మ ఆలయంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి విరాళంగా అందించారు. వారికి దుర్గమ్మ దర్శనం ఏర్పాటు చేసిన అధికారులు, దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటో అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

- వేడుకగా ఆషాడం సారె:

ఆషాఢ పవిత్ర మాసం సందర్భంగా దుర్గమ్మకు ఆషాడం సారె సమర్పించడానికి వస్తున్న భక్తజనం బుధవారం వేడుక నిర్వహిస్తూ సారెను సమర్పించారు. ఆషాడం సారె తెచ్చిన భక్తబృందాలకు ఇఒ కెఎస్ రామారావు మంగళ వాయిద్యాలు, మేళతాళాలు, వేదమంత్ర పఠనాలతో స్వాగతాలు పలికారు. భక్తబృందాలవారు దుర్గమ్మ దర్శనాన్ని చేసుకున్నారు. అనంతరం 6వ అంతస్తులోని దుర్గమ్మ వారికిష్ఠ ఆషాడం సారెనుండి పూజలు నిర్వహించారు. బుధవారం సాయంత్రం 6 గంటల వరకు విజయవాడకు చెందిన బి సుభాషిణి బృందం 200 మంది, దాసరి శివనాగమణి బృందం 200 మంది, కోయన్న మాధవరావు బృందం 100 మంది, శివకుమారి బృందం 50 మంది,



దుర్గమ్మకు ఆషాడం సారె తెచ్చిన భక్తబృందాలు

గణపవరం బాపట్ల నుండి పులుగు ధనలక్ష్మి 75 మంది బృందం, పలు ప్రాంతాలనుండి మొత్తం 43 బృందాలవారు 1300 మంది సభ్యులు దుర్గమ్మకు ఆషాడం సమర్పించుకున్నారు

ఈనెల 19నుండి 21 వరకు మూడు రోజుల పాటు దుర్గమ్మవారు శాకంబరిగా దర్శనమిస్తారని ఇఒ కెఎస్ రామారావు వెల్లడించారు. ఈ సందర్భంగా పలువురు దుర్గమ్మ ఆలయ అలంకరణ నిమిత్తం కూరలు, పండ్లు విరాళాలుగా సమర్పించుకున్నారు.

# పూజారులను బదలీ చేయొద్దు

### బ్రాహ్మణ పరిషత్‌కు నిధులను కేటాయించండి మాజీ ఎమ్మెల్యే ఎన్‌వివిఎస్ ప్రభాకర్

హైదరాబాద్, జులై 17 ప్రభాతవార్త: రాష్ట్రంలోని దేవాలయాల్లో పూజారులను బదిలీ చేయవద్దని బిజెపి మాజీ ఎమ్మెల్యే ఎన్‌వివిఎస్ ప్రభాకర్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. బదిలీ వర్గలను ప్రభుత్వం మాను కోవాలని సూచించారు. ఇంత వరకు బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌కు ప్రభుత్వం నిధులు కేటాయించలేదన్నారు. స్వయంభూదే వాల యాలతో పాటు ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగిన దేవాలయాల్లో పూజారులను బదిలీ చేయడం తగదన్నారు. దేవాలయాల్లో పూజారులు మార్పే విషయంలో ప్రభుత్వానికి కోర్టు మొట్టికాయ వేసిందన్నారు.

హైదరాబాద్, జులై 17 ప్రభాతవార్త: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు మెచ్చుకున్నారు. రైతులకు సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులను స్పష్టమైన తెలుగులో జారీ చేయడంపై వెంకయ్యనాయుడు హర్షం వ్యక్తం చేస్తూ ఎక్స్ వేదికగా అభినందించారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు పోస్టుపై స్పందించిన రేవంత్‌రెడ్డి వెంకయ్యనాయుడికి హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం ఉత్తర్వులు తొలిసారి తెలుగులో జారీ చేయడం చాలా సంతోషకరం.తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వ ఉత్తర్వులు సహా పరిపాలనకు సంబంధించిన అంశాలు తెలుగులో జారీ చేయాలని నేను ఎప్పటి నుంచో సూచిస్తూనే ఉన్నాను అన్నారు. తెలంగాణ ప్రభుత్వం తొలిసారిగా తెలుగులో, అందులోనూ రైతులకు సంబంధించిన రుణమాఫీ మార్గదర్శకాలపై ఉత్తర్వులు జారీ చేయడం అభినందనీయం అన్నారు. ప్రజల కోసమే పరిపాలన అయినప్పుడు వారికి సులువుగా అర్థమయ్యే భాషలోనే ప్రభుత్వం ఉత్తర్వులు, పరిపాలనకు సంబంధించి ఇతర సమాచారం ఉండాలని నేను ఎప్పటి నుంచో చెబుతున్నాను అన్నారు. ప్రజల సౌలభ్యానికి ప్రాధాన్యతనిస్తూ తెలుగులో ఉత్తర్వులు జారీ చేసినందుకు తెలంగాణ ప్రభుత్వానికి ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డికి, వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్‌రావుకు ఈ ఉత్తర్వుల రూపకల్పనలో పాలుపంచుకున్న ఇతర అధికారులు, సిబ్బందికి అభినందనలు. రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు ఇక నుంచి అన్ని ఉత్తర్వులను, సమాచారాన్ని పూర్తిగా తెలుగులోనే అందించాలని ఆకాంక్షిస్తున్నానని ఎక్స్‌లో పేర్కొన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమమే సిఎం రేవంత్‌రెడ్డి ధ్యేయం

### 100 శాతం అక్షరాస్యత సాధిద్దాం

### మంత్రులు శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావు



నూతన పాఠశాలను ఎమ్మెల్యేలతో కలిసి ప్రారంభించిన మంత్రులు శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావు

కల్వకుర్తి, జులై 17 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం విద్యపై ప్రత్యేక దృష్టి సారించిందని,పోటీ పరీక్షలను వాయిదా వేస్తే నిరుద్యోగులకే నష్టమని ఐటి శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. కల్వకుర్తి మండల కేంద్రంలో రూ 3.5 కోట్లతో నూతనంగా నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని రాష్ట్ర మంత్రుల శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావు, ఎంపి మల్లురవి, స్థానిక ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ కస్తూర్బా గాంధీ విద్యాలయాలను ప్రారంభించింది కాంగ్రెస్ హయాంలోనే అని గుర్తు చేసు కున్నారు. పది సంవత్సరాల తర్వాత రాష్ట్రంలో గ్రూప్-1ను ప్రశాంతంగా నిర్వహించిన ప్రభుత్వం కాంగ్రెస్‌దేనని, నిరుద్యోగులు ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోవద్దని, ప్రణాళిక బద్ధంగా చదివి పోటీ పరీక్షల్లో విజయం సాధించాలని పిలుపునిచ్చారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ కల్వకుర్తి నియోజక వర్గాన్ని విద్య, వైద్యరంగంలో అభివృద్ధి పరుస్తానని హామీ ఇచ్చారు. కల్వకుర్తి మండల పరిధిలో ఉన్న జమ్ములబావి తండాలో మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులతో కలసి చెంచు రైతులకు 26 మందికి బోరు మోటార్ పంపిణీ చేశారు. రుణమాఫీ ప్రక్రియను ఆగస్టు 15 వరకు పూర్తి చేస్తామని మంత్రులు శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావు అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 31 వేలకోట్ల రైతుబంధు రుణాన్ని పూర్తి చేస్తామని అన్నారు. అంతకు ముందు వన మహోత్సవంలో భాగంగా మంత్రులు, ఎమ్మెల్యేలు కలిసి మొక్కలను నాటారు. మంత్రుల పర్యటన నేపథ్యంలో కల్వకుర్తి పట్టణ కేంద్రంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పొల్యూషన్ కమిటీ సభ్యులు బాలాజీసింగ్, సింగిల్‌విండో ఛైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, జిల్లా కలెక్టర్ శశాంక్, అడిషనల్ కలెక్టర్ ప్రతిమసింగ్, ఆర్డీఓ సూరజ్‌కుమార్, విద్యాధికారి సుశీందర్‌రావు, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రామేశ్వరిదేవి, ఎంఈఓ సర్దార్ నాయక్, తహసీల్దార్ ముంతాజ్‌బేగం పాఠశాల ప్రిన్సిపల్ అనిత, ఏటీడీఓ వెంకయ్య, పిసిసి సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యాట నరసింహా, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## ఆగస్టు 6న రవీంద్ర భారతిలో గద్దర్ ప్రథమ వర్ధంతి సభ

హైదరాబాద్,జులై 17,ప్రభాతవార్త: ఆగస్టు 6న రవీంద్రభారతిలో గద్దర్ మొదటి వర్ధంతి సభను నిర్వహించనున్నట్లు ఆయన కుమారుడు గద్దర్ ఫౌండేషన్ చైర్మన్ సూర్యకిరణ్ తెలిపారు. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆగస్టు 6న రవీంద్రభారతిలో జరిగే ఈకార్యక్రమానికి సిఎం రేవంత్‌రెడ్డి, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, మంత్రులు, వివిధ రాజకీయ పార్టీల అధ్యక్షులు,ప్రజాకవులు, సంఘాల నాయకులతో పాటు యావత్ భారత దేశంలో గద్దర్‌తో కలిసి పనిచేసిన ప్రతి ఒక్కరినీ ఆహ్వానిస్తున్నామన్నారు. కావున గద్దర్ వర్ధంతికి ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ట్రికార్ చైర్మన్ బెల్లయ్యనాయక్, గాదె ఇన్నయ్య, ఏపూరి సోమన్న, పాశం యాదగిరి,వృద్ధిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



బుధవారం ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిని పరామర్శిస్తున్న కేటీఆర్

## సుధీర్‌రెడ్డికి అస్వస్థత: పరామర్శించిన కెటిఆర్

హైదరాబాద్ (ఎల్.బి.నగర్, జులై 17 ప్రభాతవార్త: ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అస్వస్థతకు గురయ్యారు. బిపి సుగర్‌తో బాధపడుతున్న సుధీర్‌రెడ్డి హైదరాబాద్‌లోని ఏఐజి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అనారోగ్యానికి గురై చికిత్స పొందుతున్నాడనే సమాచారం తెలిసి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బుధవారం ఆస్పత్రికి వెళ్లి సుధీర్‌రెడ్డిని పరామర్శించారు. సుధీర్‌రెడ్డి ఆరోగ్య పరిస్థితి గురించి కేటీఆర్ వైద్యులను అడిగి తెలుసు కున్నారు. చికిత్స పొందుతున్న సుధీర్‌రెడ్డిని ధైర్యంగా ఉండాలని కేటీఆర్ సూచించారు. ఆవిధంగా సుధీర్‌రెడ్డి సతీమణి కుమారుతో ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. కేటీఆర్‌తో పాటు ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజక వర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్‌నాయక్ ఆసుపత్రికి వచ్చారు.

### బడా కంపెనీల్లో పెట్టుబడుల పేరిట అమాయకులకు టోకరా

# సిసిఎస్‌కు చిక్కిన బడా కేటుగాడు

హైదరాబాద్, జులై 17, ప్రభాతవార్త: బడా కంపెనీల్లో పెట్టుబడులు పెడితే మంచి లాభాలు వస్తాయని చెబుతూ అమాయకులను టోకరా వేస్తూ కోట్లది రూపాయలను దండుకుంటున్న ఓ కీలక ముఠాలో బడా కేటుగాడిని సైబర్ క్రైం పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఇతని వద్ద నుంచి చెక్‌బుక్కులతో పాటు సెల్‌ఫోన్లు, డెబిట్ కార్డులను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సైబర్ క్రైం డిసిపి కవిత మీడియాకు వెల్లడించారు. రాజస్థాన్‌లోని జైపూర్‌కు చెందిన యష్ దుడి (22), మోహిత్ గేర్, ఆదిత్య దయాల్‌లు ఒక ముఠాగా ఏర్పడి దేశ వ్యాప్తంగా అమాయకులను ఒక పథకం ప్రకారం ఎంచుకుని వారిని బడా కంపెనీల్లో వ్యాపారాల కోసం పెట్టుబడులు పెట్టాలని ప్రచారం చేస్తారు. తాము సూచించిన కంపెనీల్లో పెట్టుబడులు పెడితే మంచి లాభాలు వస్తాయని నమ్మిస్తారు. ఇందుకోసం ఈ ముగ్గురు నేరగాళ్లు ఒక వాట్సాప్ గ్రూప్‌ను ప్రారంభించి తమ మాయమాటలకు నమ్మిన వారిని అందులో పుండేలా చూస్తారు. అనంతరం వారి నుంచి మొదట ఐదు లక్షల రూపాయల వరకు పెట్టుబడులు తీసుకుని కొంతమేర లాభాలు ఇస్తారు. ఆ తరువాత 10 లక్షల వరకు తీసుకుని ఇంకొంత లాభాలు అందిస్తారు.

దీని తరువాత 50 లక్షల రూపాయల నుంచి కోటి రూపాయల వరకు తీసుకుని బిచాణా ఎత్తేస్తారు. ఇలా వీరిని నమ్మి హైదరాబాద్‌కు చెందిన వికాస్ అగర్వాల్ (43) మోసపోయాడు. ఇతగాడు కోటి 23 లక్షల 14 వేల 500 రూపాయలను ఈ మోసగాళ్ళ ముఠా సూచించినట్లు వారు చెప్పిన కంపెనీల బ్యాంకు ఖాతాలలో పెట్టుబడులుగా పెట్టి నిండా మునిగాడు. వాస్తవానికి ఈ మోసగాళ్లకు ఎలాంటి కంపెనీలు తెలియవు. ఈ ముగ్గురితో వారికి తెలిసిన కొందరి బ్యాంకు ఖాతాలను అమాయకులకు వీరు ఇస్తుంటారు.

ఈ ఖాతాలన్నీ కంపెనీల పేరిట కరెంట్ ఖాతాలుగా వుంటాయి. కాగా హైదరాబాద్ వ్యాపారి వికాస్ అగర్వాల్ తాను మోసపోయిన వైనంపై సైబర్ క్రైం పోలీసు లకు ఫిర్యాదు చేయగా దీనిపై విచారించిన పోలీ సులు లోతుగా విచారించగా రాజస్థాన్‌కు చెందిన మోసగాళ్ల భాగోతం రట్టయ్యింది. ఈ కేసులో యష్ దుడి అరెస్టవగా అతని వద్ద నుంచి మూడు బ్యాంకుల చెక్ బుక్కులు, నాలుగు డెబిట్ కార్డు లు, మూడు సెల్‌ఫోన్లు జప్తు చేశారు. మిగతా నిందితులు పారిపోగా వారి కోసం గాలిస్తున్నారు.

## ఐడిఎఫ్‌సితో ఎల్ఐసి టైఅప్


హైదరాబాద్, జులై17, ప్రభాతవార్త: ప్రైవేటు రంగంలోని ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కంపెనీ (ఐడిఎఫ్‌సి) ఫస్ట్ బ్యాంక్‌తో ఎల్ఐసీ టైఅప్ చేసుకుంది. 2047 నాటికి అందరికీ జీవిత బీమా కవరేజిని అందించేందుకుగాను ఐడిఎఫ్‌సితో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. తద్వారా కోటి రూపాయల కంటే ఎక్కువ మంది పాలసీదారుల సేవలను సులభతరం కానుంది. ఈ బ్యాంకు ద్వారా ఎల్ఐసీ పాలసీలను కొనుగోలు చేయడం, డిజిటల్ ఆన్ బోర్డింగ్ ప్రయాణం ఇప్పటికే ప్రారంభమైంది. వినియోగదారులు ఎల్ఐసీ పాలసీలను ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసే వీలుంటుంది. బ్యాంక్ వెబ్ సైట్‌ను సందర్శించడం ద్వారా 95 శాతం కంటే ఎక్కువ లావాదేవీలు నిర్వహించే వీలుంటుంది. అలాగే సాంకేతిక పరిజ్ఞానం కలిగిన బ్యాంక్ ద్వారా పాలసీదారులకు ఎండ్ టు ఎండ్ కలిగిన సేవలను అందించనుంది. ఎల్ఐసీ యొక్క 3,600 కంటే ఎక్కువ శాఖలు, కాలిటెలిట్ కార్యాలయాల విస్తృతమైన నెట్ వర్క్‌తో పాటు, తాజాగా ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్‌కు ఉన్న 1,000కి పైగా బ్రాంచ్‌ల ద్వారా దేశ వ్యాప్తంగా జీవిత బీమా వ్యాప్తిని సుభతరం చేయడం తదుపరి ఎల్ఐసీ విడుదల చేసిన ప్రకటనలో తెలిపింది.

### వీధి కుక్కల దాడిలో గాయపడ్డ బాలుడు

# గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి

### మున్సిపల్ కార్యాలయం ముందు కుటుంబ సభ్యుల ఆందోళన

### బాలుడి కుటుంబాన్ని ఆదుకోవాలంటూ అఖిలపక్ష నాయకుల ధర్నా





మృతి చెందిన బాలుడు విహాన్ (ఫైల్), జవహర్‌నగర్ మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న అఖిలపక్ష నాయకులు

జవహర్‌నగర్, జులై17, ప్రభాతవార్త: జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వీధి కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడిన విహాన్ (18) నెలల బాలుడు గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ సంఘటనపై బాలుడి కుటుంబ సభ్యులు, అఖిలపక్ష నాయకులు తీవ్రంగా మండిపడుతున్నారు. సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి ప్రాంతానికి చెందిన భరత్, లక్ష్మిలకు విహాన్ (18నెలలు) తో పాటు ఇద్దరు కుమార్తెలతో కలసి బ్రతుకు దెరువుకు నిమిత్తం జవహర్‌నగర్‌కు వచ్చి జీవనం సాగిస్తున్నారు. మంగళవారం రాత్రి తండ్రి పని నిమిత్తం బయటకు వెళ్లగా, తల్లి మందుల షాపుకు వెళ్లింది. అదే సమయంలో బాలుడు ఇంటి గేట్ దాటి బయటకు రాగా వీధి కుక్కలు బాలుడిపై దాడికి దిగి సమీపంలోని చెట్ల పొదలకు ఈడ్చుకుంటూ వెళ్ళాయి. స్థానికులు ఎవ్వరు గుర్తించకపోవడంతో జుట్టు ఊడిపోయి, ఒంటుకు లేకుండా పడిపోయాడు. అనంతరం బాలుడిని చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తీసుకువెళ్ళగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పేర్కొన్నారు.

మున్సిపల్ కార్యాలయం వద్ద అఖిలపక్షం నాయకుల ఆందోళన:అఖిలపక్ష నాయకులు బుధ వారం జవహర్‌నగర్ మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళన చేసి బాలుడి కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉందని కొద్ది రోజుల క్రితమే కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డికి వినతి పత్రం అందించినప్పటికీ ఎటువంటి స్పందన లేకపోవడంతో స్థానికులు మండిపడ్డారు. కాలనీలో విద్యుత్ కొరత తీవ్రంగా ఉందని దానిని వెంటనే పరిష్కరించాలని వారుడిమాండ్ చేసారు.

సీఎం రేవంత్ రెడ్డి విచారం

వీధికుక్కల దాడిలో బాలుడు మృతి చెందిన విషాద ఘటన తనని కలచివేస్తోందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచారం వ్యక్తంచేశారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని, జీహెచ్ఎంసీ పరిధిలోని అన్ని అర్బన్ హెల్త్ సెంటర్లు, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆసుపత్రుల్లో కుక్కల దాడులకు తక్షణమే అవసరమైనా మందులను అందుబాటులో ఉంచాలని వైద్యఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు.

# కొనసాగుతున్న రాధాకిషన్ రావు కస్టడీ విచారణ

### క్రియా హెల్త్ కేర్ షేర్ల బదలాయింపు కేసు

హైదరాబాద్, జులై 17, ప్రభాతవార్త: ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడుగా వున్న హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ మాజీ డిసిపి రాధాకిషన్ రావును క్రియా హెల్త్ కేర్ కంపెనీ షేర్ల బదలాయింపు కేసులో జుబ్లీహిల్స్ పోలీసులు విచారిస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసు వెలుగులోకి వచ్చిన తరువాత రాధాకిషన్ రావు అరెస్టవడం తెలిసిందే. దీని తరువాత క్రియా హెల్త్ కేర్ కంపెనీ ఎండి వెన్నెపాటి వేణుమాధవ్ పోలీసులను ఆశ్రయించి రాధాకిషన్ రావు టాస్క్‌ఫోర్స్ డిసిపిగా వున్న సమయంలో తన కంపెనీకి చెందిన కోటి రూపాయల షేర్లను తన కంపెనీ మాజీ డైరక్టర్లు చంద్రశేఖర్, కృష్ణ, గోపాల్, రాజ్, రవి, బాలాజీలపై బలవంతంగా బదలాయించారని ఫిర్యాదు చేయడం విదితమే. రాధాకిషన్ రావు టాస్క్‌ఫోర్స్ డిసిపిగా వున్న సమయంలో తనను టాస్క్‌ఫోర్స్ కార్యాలయానికి పిలిపించి షేర్ల బదలాయింపును బలవంతంగా చే యించారని వేణుమాధవ్ తన ఫిర్యాదులో తెలిపారు. ఈ సమయంలో నాటి టాస్క్‌ఫోర్స్ ఇన్స్‌పెక్టర్ గట్టు మల్లు, ఎస్ఐ మల్లికార్జున్ కూడా వున్నారని బాధితుడు తెలిపాడు. దీనిపై జుబ్లీహిల్స్ పోలీసులు రాధాకిషన్ రావు సహా గట్టు మల్లు, మల్లికార్జున్‌తో పాటు కంపెనీ మాజీ డైరక్టర్లు చంద్రశేఖర్, కృష్ణ, గోపాల్, రాజ్, రవి, బాలా జీలను నిందితులుగా చేశారు. అయితే ఈ కేసు నమోదు కాకముందే కంపెనీ మాజీ డైరక్టర్లు చంద్రశేఖర్, కృష్ణ, గోపాల్, రవి, బాలాజీలు విదేశాలకు పారిపోగా వారి కోసం లుకవుట్ నోటీసులు జారీ చేశారు. అయితే ఈ కేసు నమోదైన సమయంలో రాధాకిషన్ రావు ఫోన్ ట్యాపింగ్ కేసులో చంచలగూడ జైల్లో రిమాండులో వున్నారు. ఆయన వృత్తికి ఆయనను ఈ కేసులో జుబ్లీహిల్స్ పోలీసులు అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. కాగా ఈ కేసులో మరిన్ని వివరాలను సేకరించేందుకు నా రాధాకిషన్ రావును ఐదు రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని జుబ్లీహిల్స్ పోలీసులు కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా కోర్టు మాత్రం రెండున్నర రోజులు మాత్రమే అనుమతిచ్చింది. కోర్టు ఆదేశాల మేరకు మంగళవారం మధ్యాహ్నం రాధాకిషన్ రావును జుబ్లీహిల్స్ పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు.బుధవారం నాడు కూడా ఈ విచారణ సాగింది. గురువారం సాయంత్రం వరకు రాధాకిషన్ రావును క్రియా హెల్త్ కంపెనీ షేర్ల బదలాయింపు కేసుపై విచారించనున్నారు. అనంతరం ఆయనను తిరిగి చంచల్‌గూడ జైలుకు తరలించనున్నారు.

## మళ్లీ పెరిగిన టమాట ధర

హైదరాబాద్, జులై 17, ప్రభాతవార్త: టమా టా ధరలు మార్కెట్లో మళ్లీ పెరుగుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో టమాటా ధర మళ్లీ పరుగులు పెడుతోంది. తగ్గినట్లే తగ్గి తిరిగి పుంజుకున్న టమాట రేటు హైదరాబాద్ రైతు బజార్లలోనే కిలో 50 రూపాయలు దాటింది. ఇక బయట మార్కెట్లో 60 రూపాయలకు పైగా అమ్ముతున్నారు వారం క్రితం కిలో 9 రూపాయల నుండి 10 రూపాయలకు విక్రయించిన ధరలు ఇప్పుడు దాదాపు ఐదు రెట్లు దాటిపోయింది. ఇక ఢిల్లీ, ముంబై తదితర నగరాల్లో అయితే కిలో టమాట 90రూపాయల మేర రేటుపలుకుతోంది.పంట సమయంలో వర్షాలు లేక, పంట చేతికి వచ్చే సమయంలో అకాల వర్షాలు ఇలా పంట దిగుబడి చేతికందడం లేదని రైతులు చెబుతున్నారు. దీని ఫలితమే టమాటా ధరలు పెరగడానికి కారణమైందని అధికారులు అంటున్నారు.



## బాధ్యతలు స్వీకరించిన నేరెళ్ల శారద శుభాకాంక్షలు తెలిపిన మంత్రులు

హైదరాబాద్ (బేగంపేట), జులై 17,ప్రభాతవార్త: రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్ పర్సన్‌గా నేరెళ్ల శారద బుధవారం బాధ్యతలు స్వీకరించారు.ఈ మేరకు హైదరాబాద్ బుద్ధ భవన్ లోని మహిళా కమిషన్ ప్రధాన కార్యాలయంలో ఆమె ప్రత్యేక పూజలు చేసిన అనంతరం బాధ్యతలను చేప ట్టారు. ఈ కార్యక్రమానికి పలువురు మంత్రులు ముఖ్య అతిథులుగా హాజరై నేరెళ్ల శారదను శాలు వాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలి యజేసారు.ఆమెకు శుభాకాంక్షలు తెలియ జేసిన వారిలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, సీతక్క, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి,ఎమ్మెల్యే దానం నాగేందర్ తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ మహిళా సంక్షేమానికి ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసికెళ్లాలని కోరారు.కార్యక్రమంలోమంత్రులు,అధికారులు,ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రియల్ స్టోరీ 'ది బర్త్‌డే బాయ్'

దర్శకుడు విస్కీ



రవికృష్ణ, సమీర్ మళ్లా, రాజీవ్‌కనకాల ముఖ్య పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'ది బర్త్‌డే బాయ్'. ఈ చిత్రాన్ని బొమ్మ బొరుసా పతాకంపై ఐ.భరత్ నిర్మిస్తున్నారు. జులై 19న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా దర్శకుడు విస్కీ, నిర్మాత భరత్.ఐ పాత్రికేయులతో ముచ్చటించారు. ఈ సందర్భంగావిస్కీ మాట్లాడుతూ, 2020లో ఈ కథతో సినిమా చేద్దామని అనుకున్నాను. అయితే ఈ కథకు ఆధారమైన రియల్ ఇన్‌సిడెంట్ మాత్రం జరిగింది 2016లో. ఈ నాలుగేళ్ల గ్యాప్‌లో యుఎస్ లోనే ఉండి అక్కడ జాబ్ చేస్తూ మనీ సేవ్ చేసుకున్నాను. ఆ మనీతో ఇండియాకు వచ్చి ఈ సినిమా నా స్నేహితుడు భరత్‌తో కలిసి చేశాను. సినిమా కథ 80 శాతం వాస్తవ సన్నివేశాలు ఉంటాయి. అయితే సినిమాటిక్‌గా అనిపించడానికి, కమర్షియల్ వాల్యూస్ కోసం ఇరవైశాతం ఫిక్షన్‌ను జోడించాను. అయితే ఫిక్షన్ కూడా నా లైఫ్ వేరే సందర్భంలో జరిగిన సన్నివేశాలు యాడ్ చేశాను. సినిమా ట్రయిలర్ చూసి అందరూ సీరియస్ ఇష్యూని కామెడీగా డీల్ చేస్తున్నారా అని అడిగారు. అయితే రియల్‌లైఫ్‌లో జాలీగా, హ్యాపీగా ఉన్నా మాకు ఆ సంఘటన జరుగుతుందని అసలు తెలియదు అన్నారు. నిర్మాత భరత్ మాట్లాడుతూ కథే ఈ సినిమా చేయడానికి రీజన్, నేను దర్శకుడు ఇద్దరం యుఎస్‌లో ఉండేవాళ్లం. ఒకసారి తన లైఫ్‌లో జరిగిన ఈ సంఘటన నాకు చెప్పి సినిమా తీద్దాం అన్నాడు. అతను ఈ రియల్ కథ చెప్పగానే నేను ప్రొడ్యూస్ చేయాలని అనిపించింది. ఈ కథను నేను ఎమోషనల్‌గానే ఫీల్ అయి చేస్తున్నానుఅన్నారు. ఇందులో మేసేజ్ ఏమీలేదు.జరిగిన సంఘటన చూపించి దీనివల్ల లైఫ్‌లు ఎలాపోయాయి అనేది చూపిస్తున్నాం. బర్త్‌డే పేరు మీద జరుగుతున్న కొన్ని వింత పోకడలు చూపిస్తున్నాం.

# 'పేక మేడలు' ప్రీ రిలీజ్ ఈవెంట్



క్రేజీ యాంట్స్ ప్రొడక్షన్స్ సంస్థ నుంచి రాకేష్ వర్రే నిర్మాతగా వినోద్ కిషన్ హీరోగా అనూష కృష్ణ హీరోయిన్‌గా నీలగిరి మామిళ్ల దర్శకత్వంలో వస్తున్న సినిమా పేకమేడలు. ఉమెన్ ఎంపవర్మెంట్‌ని బేస్ చేసుకున్న సినిమా ఇది. ఇటీవలే వైజాగ్, విజయవాడలో వేసిన స్పెషల్ షోస్‌లో పబ్లిక్ రెస్పాన్స్ చాలా బాగుంది. ప్రతి ఒక్కరూ సినిమా చూసే విధంగా రూ.100 టికెట్లు రేట్లు ఉండడం సినిమాకి ప్లస్. ఈ సినిమాని తెలుగులో నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ ధీరజ్ మొగిలినేని రిలీజ్ చేస్తున్నారు. ఈ నెల 19న పేకమేడలు సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ సందర్భంగా నిర్మాత డిస్ట్రిబ్యూటర్ ధీరజ్ మొగినినేని మాట్లాడుతూ. ఈ సినిమా చూసి నచ్చి ఇంకా బాగా ప్రమోట్ చేయొచ్చు అనిపించింది. ఇలాంటి సినిమాని మంచి ప్రమోట్ చేసి ప్రేక్షకులు ముందుకు తీసుకెళ్తే విజయం అవుతుంది. ఈ సినిమాకోసం టికెట్ రేట్లను 100కు తగ్గించాం. చూసిన ప్రతిఒక్కరూ బాగుందని ప్రశంసిస్తున్నారు. ఈ నెల 19న విడుదలవుతున్న ఈ సినిమా కచ్చితంగా ప్రేక్షకులందరికీ నచ్చుతుంది అని నమ్మకం నాకుందది అన్నారు. డైరెక్టర్ నీలగిరి మామిళ్ల మాట్లాడుతూ, మా సినిమా సపోర్ట్ చేసి ఇంత మంచిగా ప్రమోట్ చేస్తున్న మీడియాకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. ఈ సినిమాచూసి మమ్మల్ని సపోర్ట్ చేయడానికి వచ్చిన ధీరజ్‌కు కృతజ్ఞతలు. కచ్చితంగా ఈ సినిమా ప్రేక్షకులందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నారు. హీరోయిన్ అనూష కృష్ణ మాట్లాడుతూ, సినిమాని సపోర్ట్‌చేసిన అందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను అన్నారు.హీరో వినోద్ కిషన్ మాట్లాడుతూ, వైజాగ్, విజయవాడ ప్రీమియర్స్‌కి వస్తున్న రెస్పాన్స్ చూసి చాలా ఆనందంగా ఉంది. నిర్మాత రాకేష్ మాట్లాడుతూ, ఈ సినిమా రిలీజ్ అనుకున్నప్పటి నుంచి మీడియా సపోర్ట్ చేస్తున్న విధానం బాగుంది అన్నారు.

నిత్యామీనన్ నయా లుక్



# నవీన్ పొలిశెట్టి స్పెషల్ మెసేజ్..



బాక్సాఫీసు దగ్గర మూడు వరుస బ్లాక్‌బస్టర్స్‌తో మెప్పించిన యంగ్ సెన్సేషన్ నవీన్ పొలిశెట్టి. థియేట్రికల్‌గానే కాకుండా ఓటీటీలోనూ నవీన్ నటించిన సినిమాలు ప్రేక్షకాదరణ పొందాయి. దంతో ఆయనతో సినమా చేయడానికి నిర్మాతలు ఆసక్తి చూపించారు. నవీన్ పొలిశెట్టి ఇండస్ట్రీలోకి తనకు తాను ఎవరి అండదండలు లేకుండా ఎంట్రీ ఇచ్చిరు ఒక్కో మెట్టు ఎదుగుతూ కష్టం, ప్రతిభతో తన కంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్నారు. అయితే ఇటీవల దురదృష్టవశాత్తు ప్రమాదానికి గురయ్యారు నవీన్. ఈ నేపథ్యంలో కొన్నాళ్లు షూటింగ్‌లో పాల్గొనలేని పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో ఓ భావోద్వేగ భరితమైన ప్రకటన వెలువరిచారు నవీన్. గాయల నుంచి జరుగుతున్న ఫిజియోథెరపి చికిత్స గురించి తెలియజేస్తూ కష్టం మీద కోలుకుంటున్నానని పేర్కొన్నారు. అసలు నవీన్ పొలిశెట్టి ఎక్కడున్నారంటూ అడగడం మొదలు పెట్టారు. దీంతో అసలు కారణాన్ని ప్రకటించారు. ప్రమాదంలో చేయికి బలమైన గాయాలు తగిలాయని, కొన్ని నెలలుగా ఉపయోగించడం చాలా కష్టంగా మారిందని నవీన్ అభిమానులు, ప్రేక్షకుల ప్రేమా భిమానాలే తనను ముందుకు నడిపిస్తున్నాయని అన్నారు. ప్రస్తుతం నవీన్ పని చేయాలనుకుంటున్న సినిమాలకు సంబంధించిన మేకర్స్ మంచి కంటెంట్, గ్రిప్పింగ్ కథ, కథనాల కోసం రెండేళ్ల సమయాన్ని కేటాయిస్తున్నారు. ఇది యాదృచ్ఛికంగానే జరిగింది. నవీన్ కూడా అంతే. ఎక్కువ సినిమాలు చేయడం కంటే మంచి క్వాలిటీ ఉన్నకంటెంట్ సినిమాలను ప్రేక్షకులకు అందచేయాలనేది ఆయన లక్ష్యం. దీన్ని ఆయన ముందు నుంచి ఫాలో అవుతున్నారు. అందువల్లనే మంచి సినిమాలను నవీన్ అందించగలిగారు.

# 'బచ్చల మల్లి' 'మా ఊరి జాతరలో' విడుదల

యూనిక్ మాస్, యాక్షన్ ఎంటర్‌టైనర్ 'బచ్చల మల్లి' మేకర్స్ ముందుగా అనౌన్స్ చేసినట్టుగా సెప్టెంబర్‌లో ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఫస్ట్‌లుక్, అల్లరి నరేష్ బర్త్‌డే స్పెషల్ గ్లింప్స్ సినిమాపై చాలా క్యురియాసిటీని పెంచాయి. మేకర్స్ ఇప్పుడు మ్యూజిక్ జర్నీ కిక్ స్టార్ట్ చేశారు. ఈ సినిమా ఫస్ట్ సింగిల్ మా ఊరి జాతరలో రిలీజ్ అయ్యింది. సీతారామం ఫేమ్ కంపోజర్ విశాల్ చంద్రశేఖర్ ఫోక్, ఫంక్ బ్లెండ్ చేస్తూ పాటను స్కోర్ చేసారు. ఈ మెలోడీని సింధూరి విశాల్‌తో కలిసి హను – మాన్ కంపోజర్ గౌరా హరి మెస్మరైజింగ్ పాడారు. అల్లరి నరేష్, అమృత అయ్యర్‌ల అద్భుతమైన బాండింగ్‌ని లిరిసిస్ట్ శ్రీమణి చాలా ఆకర్షణీయంగా అందించారు. లీడ్ పెయిర్ ఒకరినొకరు ఎంతగా ప్రేమిస్తున్నారో ఈ పదాలు వివరిస్తాయి. నరేష్ తన భార్యకు ఏదో ఒక స్పెషల్ ప్రెజెంట్ చేయాలని కోరుకుంటుండగా, ఆమె తన జీవితాంతం అతనితో గడపాలని కోరుకుంటుంది. విజువల్స్ కంపోజిషన్ బ్యూటీ ఫుల్‌గా ఉన్నాయి. అల్లరి నరేష్, అమృతఅయ్యర్ అద్భుతమైన కెమిస్ట్రీని షేర్ చేసుకున్నారు. ఇది ఖచ్చితంగా మీ ప్లేలిస్టులో న్యూఫేవరెట్. ఈ చిత్రానికి సోలో బ్రతుకే సో బెటర్ ఫేమ్ సుబ్బు మంగదేవి దర్శకత్వం వహిస్తున్నారు. సామజవరగమన, ఊరు పేరు భైరవకోన వంటి బ్లాక్ బస్టర్‌లను అందించిన హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా, బాలాజీ గుత్తా నిర్మించారు. రోహిని, రావురమేష్, అచ్యుత్‌కుమార్, బలగం జయరామ్, హరితేజ్, ప్రవీణ్, వైవా హర్ష ముఖ్యపాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రానికి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. మానాడు, రంగం, మట్టి కుస్తి వంటి చిత్రాలకు పనిచేసిన రిచర్డ్ ఎం నాథన్ డీవోపీగా చేస్తున్నారు. ఛోటా కె ప్రసాద్ ఎడిటర్, బ్రహ్మ కదలి ప్రొడక్షన్ డిజైనర్. కథ, డైలాగ్స్ సుబ్బు స్వయంగా అందించగా, విప్పర్తి మధు స్క్రీన్‌ప్లే, ఎడిషనల్ స్క్రీన్‌ప్లే విశ్వనేత్ర అందించారు. బచ్చలమల్లి ఈ ఏడాది సెప్టెంబర్ విడుదల కానుంది.



నటీనటులు: అల్లరినరేష్, అమృత అయ్యర్, రోహిణి, రావురమేష్, అచ్యుత్‌కుమార్, బలగం జయరామ్, హరితేజ, ప్రవీణ్, వైవా హర్ష తదితరులు. సాంకేతిక సిబ్బంది: కథ, మాటలు, దర్శకత్వం – సుబ్బు మంగదేవి, నిర్మాతలు – రాజేష్ దండా, బాలాజీగుత్తా, బ్యానర్ : హాస్య మూవీస్, స్క్రీన్‌ప్లే : విప్పర్తి మధు, ఎడిషనల్ స్క్రీన్‌ప్లే : విశ్వనేత్ర, సంగీతం : విశాల్ చంద్రశేఖర్ డీవోపీ రిచర్డ్ ఎమ్.నాథన్, ఎడిటింగ్ : ఛోటా కె ప్రసాద్, ప్రొడక్షన్ డిజైన్ – బ్రహ్మకడలి, పీఆర్వో – వంశీ –శేఖర్, మార్కెటింగ్ – ఫస్ట్ షో.

# 'డబుల్ ఇస్మార్ట్' సెకండ్ సింగిల్ రిలీజ్

ఉస్తాద్ రామ్ పోతినేని, డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ సెన్సేషనల్ హిట్ ఇస్మార్ట్ శంకర్ సినిమా థియేటర్లలో విడుదల కాకముందే మ్యూజికల్ హిట్ అయ్యింది. అదేవిధంగా ఈ డెడ్లీ కాంబినేషన్‌లో సెకండ్ మూవీ ఆల్బమ్ కూడా విడుదలకు ముందే చార్ట్‌బస్టర్‌గా మారింది. ఇస్మార్ట్ శంకర్‌కి సీక్వెల్ అయిన డబుల్ ఇస్మార్ట్ చిత్రానికి మ్యూజిక్ అందిస్తున్న మణిశర్మ, మరో మాసన-ఆపీలింగ్ చార్ట్‌బస్టర్ ఆల్బమ్‌ను స్కోర్ చేశారు. ఫస్ట్ సింగిల్ స్టెప్పా మార్‌కి థంపింగ్ రెస్పాన్స్ వచ్చింది. సినిమా సెకండ్ సింగిల్ మార్ ముంత చోడ్ చింత విడుదలైంది. కాసర్ల శ్యామ్ రాసిన లిరిక్స్ పెక్యులర్‌గా ఉన్నాయి. హైదరాబాద్ యాసలో అద్భుతంగా ఆకట్టుకున్నాయి. ఇది దేశీయ పార్టీ నంబర్‌కి వైబ్‌ని యాడ్ చేస్తోంది. మణి శర్మ కంపోజిషన్ వెరీ నేటివ్ ఫోక్‌తో ఆకట్టుకుంది. బీట్స్ చాలా హైగా ఉన్నాయి. ఇన్‌స్ట్రుమెంట్స్ హై ఎనర్జీని ఇస్తున్నాయి. రాహుల్ సిప్లిగంజ్, ధనుంజన్ సీపాన, కీర్తన శర్మ త్రయం ఈ పాటకు వోకల్స్ అందించారు. వారి వోకల్స్ పాటలోని ఎనర్జీకి పెర్ఫెక్ట్‌గా మ్యాచ్ అయ్యాయి. రామ్ ఎనర్జీ నెక్స్ట్ లెవల్‌లో ఉంది. అతని డ్యాన్స్ కన్నుల పండువగా ఉంది. హుక్ స్టెప్ ఇన్స్టంట్‌గా పాపులర్ అయ్యింది. రామ్‌తో పాటు కాలు కదిపిన కావ్య థాపర్ ఈ పాటలో పెర్ఫెక్ట్ గ్లామర్‌ని యాడ్ చేశారు. లైవ్లీ సెట్స్‌లో షూట్ చేశారు. దేశీయ పార్టీస్ టైంలో ఈ పాట ప్రతి ఒక్కరికీ ప్రైమ్ చాయిస్ అవుతుంది. పూరి కనెక్ట్స్ బ్యానర్‌లో పూరి జగన్నాథ్, ఛార్మీ కౌర్ నిర్మించిన ఈ సినిమాలో సంజయ్ దత్ పవర్‌ఫుల్ పాత్రలో నటించగా, రామ్ సరసన కావ్య థాపర్ హీరోయిన్‌గా నటించింది. ఈ చిత్రానికి సామ్ కె.నాయుడు, జియాని గియానెలీ సినిమాటోగ్రఫీ అందించారు. ఈ పాన్ ఇండియా మూవీ ఆగస్టు 15న గ్రాండ్‌గా విడుదల కానుంది.



నటీనటులు: రామ్ పోతినేని, సంజయ్ దత్, కావ్య, థాపర్, అలీ, గెటప్ శ్రీను తదితరులు. సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: పూరిన జగన్నాథ్, నిర్మాతలు: పూరి జగన్నాథ్, ఛార్మీ కౌర్, బ్యానర్: పూర్తి కనెక్ట్స్, సిఇఒ: విష్, సంగీతం: మణిశర్మ, సినిమాటోగ్రఫి: సామ్ కె నాయుడు, జియాని జియాన్నెలి, స్టండ్ డైరెక్టర్: కేచ, రియల్ సతీష్, పీఆర్వో: వంశీ–శేఖర్, మార్కెటింగ్: హ్యాష్‌ట్యాగ్ మీడియా.

# సైమా 2024 నామినేషన్స్ అనౌన్స్‌మెంట్

సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్ (ఎస్ఐఎమ్ఎ) తన 12వ ఎడిషన్‌తో సౌత్ ఇండియన్ సినిమాలోని బెస్ట్ సెలబ్రేట్ చేసుకోవడానికి సిద్ధమౌతోంది. ఎస్ఐఎమ్ఎ సౌత్ సినిమాకి నిజమైన ప్రతిబింబం, గ్లోబల్ సౌత్ ఇండియన్ ఫిల్మ్ ఫ్యాన్స్‌ని సౌత్ ఇండియన్ ఫిల్మ్ స్టార్స్‌కి కనెక్ట్ చేస్తుంది. ఎస్ఐఎమ్ఎ 2024, 2023 క్యాలెండర్ ఇయర్‌లో విడుదలైన చిత్రాల నుంచి నామినేషన్లను అనౌన్స్‌చేసింది. సైమా 2024 ఈవెంట్ 2024 సెప్టెంబర్ 14, 15 తేదీల్లో దుబాయ్‌లో జరుగనుంది.

సైమా ఛైర్‌పర్సన్ బృందాప్రసాద్ అడుసుమిల్లి 2023లో విడుదలైన చిత్రాలకు సైమా నామినేషన్‌లను అనౌన్స్ చేశారు. నామినేషన్ల గురించి బృందా ప్రసాద్ మాట్లాడుతూ 'గత రెండు సంవత్సరాలుగా సౌత్ ఇండియన్ ఫిల్మ్ మేకర్స్ లాంగ్వేజ్ బారియర్‌ని అధికమించి జాతీయ స్థాయిలో విజయాన్ని సాధించారు. ఎస్ఐఎమ్ఎ 2024 స్ట్రాంగ్ కంటెడర్స్‌లిస్టుని కలిగి ఉంటుంది' దసరా (తెలుగు), జైలర్(తమిళం), కాటేరా, (కన్నడ), 2018 (మలయాళం) మోస్ట్ పాపులారిటీ కేటగిరీలలో ఎస్ఐఎమ్ఎ నామినేషన్‌లలో ముందున్నాయి. తెలుగులో నాని, కీర్తిసురేష్ జంటగా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో రూపొందిన 'దసరా' 11 నామినేషన్లతో ముందంజలో ఉండగా, నాని, మృణాల్ ఠాకూర్ జంటగా నటించిన 'హాయ్ నాన్న' 10 నామినేషన్లతో క్లోజ్‌గా ఉంది. తమిళంలో రజనీకాంత్ హీరోగా నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన 'జైలర్' 11 నామినేషన్లతో ముందంజలో ఉండగా, ఉదయనిధి స్టాలిన్, కీర్తిసురేష్ జంటగా నటించిన 'మామన్నన్'9 నామినేషన్‌లతో దగ్గరగా వుంది. కన్నడలో, దర్శన్ నటించిన తరుణ్‌సుధీర్ దర్శకత్వం వహించిన 'కాటేరా' 8 నామినేషన్లతో ముందంజలో ఉండగా, రక్షిత్‌శెట్టి, రుక్మిణివసంత్ నటించి 'సప్తసాగరదాచే ఎల్లో సైడ్ ఎ' 7 నామినేషన్లతో దగ్గరగా ఉంది. మలయాళంలో, టోవినో థామస్, అసిఫ్ అలీ నటించిన జూడ్ ఆంథనీ జోసెఫ్ దర్శకత్వం వహించిన '2018' 8 నామినేషన్లతో ముందజలో ఉండగా, ముమ్ముట్టి, జ్యోతిక నటించిన 'కథల్ – ది కోర్' 7 నామినేషన్లతో దగ్గరగా ఉంది. ఆన్‌లైన్ ఓటింగ్ విధానంద్వారా విజేతలను ఎంపిక చేస్తారు.



# 'రాయన్' పవర్ ప్యాక్డ్ ట్రైలర్

నేషనల్ అవార్డ్ విన్నింగ్ సూపర్ స్టార్ ధనుష్ యాక్టర్‌గా తన 50 మైల్ స్టోన్ మూవీకి దర్శకత్వం వహిస్తు న్నారు. సన్ పిక్చర్స్ నిర్మిస్తు్న ఈ చిత్రంలో సందీప్ కిషన్, కాళిదాస్ జయరామ్ ఇతర లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. తాజాగా రాయన్ ట్రైలర్‌ని రిలీజ్ చేశారు మేకర్స్. 'అడవిలో బలమైన జంతువులు పులి, సింహాలే. కానీ ప్రమాదమైన జంతువు తోడేలు. ఎదురెదురుగా నిలబడితే సింహమే గెలుస్తుంది. కానీ తోడేలు చాలా జిత్తులమారిది. గుంపుగా చుట్టుముట్టి ఒక పథకం వేసి సింహాన్ని ఓడిస్తాయి' అనే పవర్‌ఫుల్ వాయిస్ ఇంట్రోతో మొదలైన ట్రైలర్ అండ్ అవుట్ యాక్షన్ ప్యాక్డ్ ఎలిమెంట్స్‌తో అదిరిపోయింది. 'బ్రహ్మరాక్షసుడిలా వస్తాడు. దహనం చేస్తాడు' అంటూ ధనుష్ క్యారెక్టర్ పవర్‌ఫుల్‌గా ఎంట్రీ ఇవ్వడం గూస్ బంప్స్ తెప్పించింది. ధనుస్ మేకోవర్, యాక్షన్ సీక్వెన్స్‌లు నెక్స్ట్‌లెవల్‌లో వున్నాయి. ట్రైలర్‌లో సందీప్ కిషన్ ప్రజెన్స్ చాలా ఇంట్రస్టింగా వుంది. ఎస్‌జే ఎస్‌జె సూర్య, ప్రకాష్‌రాజ్, సెల్వరాఘవన్, కాళిదాస్ జయరామ్ ఇంపార్టెంట్ రోల్స్‌లో కనిపించారు. ఆస్కార్ విన్నింగ్ కంపోజర్ ఎర్ఆర్ రెహమాన్ బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ బ్రిలియంట్‌గా వుంది. ఓం ప్రకాష్ విజువల్స్, ప్రసన్న జికె ఎడిటింగ్, సన్‌పిక్చర్స్ ప్రొడక్షన్ వాల్యూస్ టాప్ క్లాస్‌లో వున్నాయి. పీటర్ హెయిన్ యాక్షన్ కొరియోగ్రఫీ స్పెషల్ ఎట్రాక్షన్‌గా నిలిచింది. ఈ పవర్ ప్యాక్డ్ యాక్షన్ ట్రైలర్ సినిమాపై క్యురియాసిటీని నెక్స్ట్ లెవల్‌కి తీసు కెళ్లింది. జులై 26న రాయన్ ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్ ఎల్ఎల్‌పి తెలుగు వెర్షన్‌నుగ్రాండ్‌గా విడుదల చేయనుంది.



# బ్లాక్ బస్టర్ హిట్ 'సర్దార్ 2'

హీరో కార్తి 'సర్దార్' సినిమా తమిళం, తెలుగు భాషల్లో బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది. ఇటీవలే సర్దార్ 2 రెగ్యులర్ షూటింగ్ చెన్నైలో భారీ సెట్స్‌లో ప్రారంభమయింది. ప్రీక్వెల్‌కి దర్శకత్వం వహించిన పిఎస్ మిత్రన్ సర్దార్ 2కి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రిన్స్ పిక్చర్స్ నిర్మించనుంది. తాజాగా మేకర్స్ ఓ క్రేజీ అప్‌డేట్ ఇచ్చారు. ఈ చిత్రంలో స్టార్ యాక్టర్ ఎస్ జె సూర్య ఓ పవర్ ఫుల్ క్యారెక్టర్‌లో నటిస్తున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. కార్తీ, ఎస్ జె సూర్యలని స్క్రీన్‌పై చూడడానికి ఫ్యాన్స్ ఎక్సయిటింగ్‌గా ఎదురు చూస్తున్నారు. సర్దార్ 2 భారీ బడ్జెట్‌తో హ్యూజ్ స్కేల్‌లో తెరకెక్కనుంది. టాప్ టెక్నిషియన్స్ ఈ సినిమాకి పని చేస్తున్నారు. సర్దార్ 2 చిత్రానికి యువన్ శంకర్ రాజా సంగీతం అందించనున్నారు. జార్జ్ సి విలియమ్స్ ఫోటోగ్రఫీ డైరెక్టర్, దిలీప్ సుబ్బరాయన్ స్టంట్ డైరెక్టర్. రాజీవ్ నంబియార్ ప్రొడక్షన్ డిజైనర్. విజయ్ వేలుకుట్టి ఎడిటర్. ఎపి పాల్ పాండి ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్. ఎ వెంకటేష్ సహనిర్మాతగా, ఎస్.లక్ష్మణ కుమార్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. తారాగణం: కార్తి, ఎస్ జె సూర్య, సాంకేతిక సిబ్బంది: దర్శకత్వం: పిఎస్ మిత్రన్, నిర్మాత: ఎస్ లక్ష్మణ్ కుమార్, బ్యానర్: ప్రిన్స్ పిక్చర్స్, సహ నిర్మాత: ఎ వెంకటేష్, సంగీతం: యువన్ శంకర్ రాజా, డివోపి: జార్జ్ సి విలియమ్స్, ఎడిటర్: విజయ్ వేలుకుట్టి, ప్రొడక్షన్ డిజైనర్: రాజీవ్ నంబియార్, స్టంట్స్: దిలీప్ సుబ్బరాయన్.



# పర్యావరణానికి మేలు చేస్తూనే..



**తక్కువ ధరకే వస్తున్నాయని కొనడం.. ఆపై బోర్ కట్టేసింది, ఇదిప్పుడు ఫ్యాషన్ కాదు అని పక్కన పెట్టేయడం. చాలామంది చినగకపోయినా దుస్తులు పక్కన పడేయడానికి ప్రధాన కారనాలు ఇవేనట! ఇలాగైతే భూమిపై బోలెడు వృథా పేరుకుంటుందిగా? ఇక డిజైనర్లు, వస్త్ర పరిశ్రమల నుంచి వచ్చే వృథి సంగతి సరే సరి! దీన్ని అరికట్టాలనుకుంది అషితా సింఘాల్. పర్యా వరణానికి మేలు చేస్తూనే రూ.కోట్లనూ సంపాదిస్తోంది.**

ఉమ్మడి కుటుంబం. దీంతో అషితాకి ప్రతి వస్తువునీ జాగ్రత్తగా వాడుకోవడం చిన్నప్పటి నుంచే అలవాటైంది. ఇంట్లో చిన్నది. మురిపెంగా అన్నీ నేర్పేవారు. అలా గార్డెనింగ్ మెలకువలు నేర్చుకున్న తనకు పర్యావరణంపైనా ప్రేమ ఏర్పడింది. ఈమెది ఢిల్లీ. బీకాం ఆనర్స్ పూర్తయ్యాక పెరల్ యూనిర్సిటీ నుంచి ఫ్యాషన్ డిజైనింగ్‌లో పిజిలో చేరింది. అప్పుడే నేర్చుకునే క్రమంలో ఎంత వస్త్రం వృథా పేరిటచెత్తబుట్ట పాలవుతోందో అర్థమైంది. ఇక ఫాస్ట్ ఫ్యాషన్‌ఎంత చెత్తకు కారణమవుతోందో చూడా గ్రహించింది. దీనికి ఏదైనా పరిష్కారం కనుక్కోవాలి అనుకుంది. అషిత. సరిగా అప్పుడే ఆమెకు అమెరికాలోని 'లారెట్ ఇంటర్నేషనల్ యూని వర్సిటీ నెట్‌వర్క్' నిర్వహించే ఫ్యాషన్ పోటీలో పాల్గొనే అవకాశం వచ్చింది. దీనిలో ప్రపంచవ్యాప్తంగా ఫ్యాషన్ విద్యార్థులు పాల్గొంటారు. గెలిచినవారికి పెద్ద మొత్తంలో స్పాన్స ర్‌షిప్‌తోపాటు వ్యాపారం నిర్వహించుకోవడానికి అవసరమైన మెంటార్‌షిప్ కూడా దొరుకుతుంది.

**ఆ తికమకలో ...** సమస్యల్లా.. ఏం చేయాలనే! ఓ వైపు పెరుగుతున్న వృథా ఆమె బుర్రను తొలిచేస్తోంది. మరోవైపు వచ్చిన అవకాశాన్ని అందుకుని నిరూపించుకోవాల్సిన పరిస్థితి. ఆ తికమకలో ఉండగా.. పడేసే ఆ వస్త్రాల ముక్కలతోనే ఏదైనా చేస్తే అన్న ఆలోచన వచ్చింది. ఆలోచన రావడం తడవు డిజైనర్లు, నేతకారులు, వస్త్ర తయారీ సంస్థలను కలిసింది. ఏదో హాబీ కోసం చేస్తున్నావు. కొద్దిరోజుల్లో నువ్వే ఆలోచన మానుకుంటావనేవారు. కానీ తను పట్టు వదల్లేదు. నోయిడాలో చిన్న గది అద్దెకు తీసుకొని అయిదు గురు సహాయకులు, ఇద్దరు నేతకారులను నియమించుకుంది. వస్త్ర వృథాని తీసుకొచ్చి నేతకారులతో నేయించడం, ప్యాచ్‌ల్లా కుట్టించడం లాంటివి చేసిది. వాటితో దుస్తులు డిజైన్ చేసి, అంతర్జాతీయ పోటీలో రెండో స్థానంలో నిలవడమే



కాదు, రూ.20 లక్షలు నగదు బహుమతినీ అందుకుంది. ఆ మొత్తంతో 2018లో 'పైవాండ్ స్టూడియో' ప్రారంభించింది. సేకరించిన వస్త్రాన్ని రంగు, మెటీరియల్ ఆధారంగా వేరు చేస్తాం. వాటిని నేతకారులతో తిరిగి నేయిస్తాం. దాంతో వస్త్రాలు, బ్యాగులు, జాకెట్లు వగైరా రూపొందించి అమ్ముతున్నాం. విదేశీ ఫ్యాషన్ షోల్లోనూ పాల్గొన్నా. ఫ్యాషన్, ఇంటీరియల్ డిజైనర్లకు వస్త్రాలనూ అమ్ముతున్నాం. ఇప్పుడు నా దగ్గర 35 మంది పనిచేస్తున్నారు. గత ఏడాది టర్నోవర్ రూ.కోటికిపైనే! దానికంటే పర్యావరణానికి మేలు చేస్తున్నా అన్నది ఎక్కువ ఆనందాన్ని స్తోంది. 30వేల కేజిల వృథాని వస్త్రంగా మార్చాం. కొన్ని వేల లీటర్ల నీటిని ఆదా చేయగలిగా'మంటోన్న అషిత 2021లో ఫోర్బ్స్ 30 అండర్ 30, ఈ ఏడాది ఫోర్బ్స్ ఆసియా 30 అండర్ 30 జాబితాల్లో చోటునీ సంపాదించింది. ▢

# వృత్తి నైపుణ్యాలు నేర్పుతూ..



**అన్నం పెడితే ఆ రోజుకు వాళ్ల పొట్ట నిండుతుంది. అదే వాళ్లకు వృత్తి నైపుణ్యాలు నేర్పిస్తే.. జీవితాంతం ఆ ఆసరాతో బతుకుతారు అంటారు ఓర్నా సంస్థ వ్యవస్థాపకురాలు జుంకీ అయ్యంగార్. మహారాష్ట్రలోని నిరక్షరాస్యులైన గ్రామీణ మహిళలకు జూట్, కాంతా ఎంబ్రాయిడరీతో గృహోపకరణాలూ, యాక్సెసరీల తయారీలో శిక్షణ ఇచ్చి, అనేకమంది మహిళలను ఉపాధి బాట పట్టిస్తోందీమె.**

ఓర్నీ.. నా భావోద్వేగంలోంచి వచ్చిన ఆలోచన. రోజూ మా ఇంటి ముందు నుంచి సుందర్‌బాయి అనే మహిళ కట్టెల మోపు తలపై పెట్టుకుని వెళ్తుండేది. వెళ్తూ వెళ్తూ చిరువ్వుతో పలకరించేది. నేను మధ్య తరగతి కుటుంబంలో పుట్టినా అదృష్టం కొద్దీ బాగా చదువుకునే అవకాశం వచ్చింది. ఆమెకు ఆ అవకాశం రాక అలా ఉండిపోయింది. అందుకే అలాంటి వారికి ఏదైనా చేయాలనుకున్నా. 57 ఏళ్ల వయసులో 2018లో 'ఓర్నా' ఎంటర్‌ప్రైజ్‌ను ప్రారంభించా. ఇది నా జీవితానికి సరికొత్త అర్థాన్ని ఇస్తుందని భావించా' అంటారు 63 ఏళ్ల జుంకీ. రాజీలేకుండా... కొత్తగా నేర్చుకున్న వాళ్లయినా సరే.. నాణ్యత, డిజూనుల్లో రాజీ పడకుండా, గంటల కొద్దీ సమయం వెచ్చించి ఓపిగ్గా నేర్పిస్తున్నారు మరి.. పర్యావరణానికీ హానికలగకూడదు కదా! అందుకే స్క్రాప్ తోనూ ఉత్పత్తులు తయారుచేస్తున్నారు. ప్యాకేజింగ్ కోసం కూడా అప్‌సైకిల్ చేసిన చీరలనే ఉంచితే మంచి ఆదరణ లభించింది. సోషల్ ఇంపాక్ట్ వర్క్, మార్కెట్ ఇంక్యుబేటర్‌గానూ ఎంపికైంది. అందులోని రెండు ఉత్పత్తులు 'ది బెస్ట్ న్యూ ప్రొడక్ట్'గానూ ఎంపికయ్యాయి. అంతేకాదు, గ్రామీణ వ్యాపారుల సాధికారత కోసం పుణెలో జరిగే భీమతడీ యాత్రకూ 'ఓర్నా' డిజైన్లు ఎంపికయ్యాయి. గతేడాది ఈ ఉత్పత్తులను హైదరాబాద్, ఢిల్లీలో ఎగ్జిబిషన్లలోనూ ప్రదర్శనకు ఉంచారు. బొటిక్‌లకూ, విదేశాకు ఎగుమతి చేస్తూ, ఏటా రూ.10-12 లక్షల టర్నోవర్ సాధిస్తున్నారు. ఎంబ్రాయిడరీ మాత్రమే కాకుండా, ఆర్డర్లను మేనేజ్‌చేయడం, ఫొటోగ్రఫీ, అకౌంట్లు చూసుకోవడం, కస్టమర్లతో మాట్లాడడం, వంటి నైపుణ్యాలను మహిళలకు నేర్పిస్తూ ఆర్థిక స్వేచ్ఛ ఉండేలా చూస్తున్నారు జుంకీ. ▢



# ఆకట్టుకునే ప్యాంట్ ఫ్యాషన్










నెక్ ఏది పెట్టించుకోవాలి? వెనక మెడకి డోరీ బాగుంటుందా.. పాట్‌నెక్‌తో సరిపెడదామా? చేతులకేమో బెల్ స్లీవ్స్.. ఒక టాప్ కుట్టించడానికి ఎంత ఆలోచిస్తాం! ప్యాంట్ విషయానికి వచ్చేసరికి నిర్ణయం మాత్రం టైలర్‌కే వదిలేస్తా. వాళ్లు ఏది బాగుందనుకుంటే మనమై దానికే ఓటేస్తాం. సరిగా ఫిట్ అవదు, కుట్టించడం దండగ అనిపిస్తే లెగ్గింగ్‌ని జోడించేస్తాం. కానీ ప్యాంట్‌నీ ఓసారి పట్టించుకొని చూడండి. దుస్తులతోపాటు మీ అందం ఎంతగా పెరుగుతుందో మీకే అర్థమవుతుంది! అందుకు ఉదాహరణలే ఇవన్నీ. లేస్ ప్యాటర్న్, లిలాక్ నెట్, ఎంబ్రాయిడరీ, స్కాలోప్డ్, కశ్మీరీ క్రాస్‌డ్ స్టిచ్, లేయర్డ్ స్టిచ్. ప్రయత్నించాలే కానీ ఆకట్టుకునే సొగసులెన్నో! చేయాల్సిందల్లా కుర్తీ భారీతనాన్ని కొద్దిగా ప్యాంటుకీ అద్దడమే. సీక్వెన్స్, ముత్యాలు, రూబీలు, చమ్కీ అందాలను అక్కడక్కడా అద్దినా లుక్ ఇట్టే మారిపోతుంది. సాదా టాప్‌నీ స్టైలిష్‌గా మార్చేస్తుంది. కాబట్టి, పాత తరహా బాటమ్‌వేర్‌కి టాటా చెప్పేసి..

ఈ ఆధునిక అందాలకు హలో చెప్పండి! ఈ ప్యాంట్ ఫ్యాషన్ ప్రయాణాన్ని ప్రారంభించడానికి మీరూ సిద్ధమేనా మరి?















# ఆరు రకాలు ఒకే చెట్టుకు !

జామచెట్టుకు జామ, సపోటా చెట్టుకు సపోటాలే కాస్తాయి. ఈ చిట్టి చెట్టుకు అయితే పండు ఇంకొకటి రాదు కానీ.. ఒక చెట్టుకు ఆరు రకాల పండ్లు వస్తే ఇదేం ఫాంటసీ సినిమానా అనుకుంటున్నారా? అలాంటివి నిజం చేసి చూపిస్తున్నారు శాస్త్రవేత్తలు. ఆస్ట్రేలియాలో ఎక్కువ



అంట్లు కట్టడం (మల్టీ గ్రాఫెడ్) అనే పద్ధతిలో ఒక చెట్టుకు ఆరు రకాల పండ్లు వచ్చేలా అభివృద్ధి చేశారు. వీటిని ఫ్రూట్ సలాడ్ ట్రీస్' అంటారు. గమ్మత్తేమిటంటే ఒకే చెట్టుకు కాసినప్పటికీ ఆయా పండ్లు.. రంగు,రూపం, రుచి, వాసన.. ఎందులోనూ సహజత్వాన్ని కోల్పోవు. వీటని నేల మీదే కాదు కుండీల్లోనూ పెంచవచ్చు. ▢

## చెలి చిట్కా

ఉత్తరేణి సమూల భస్మమును నూనెతో కలిపి చెవిలో పోసిన చెవినొప్పి తగ్గును.

# ఉద్వేగ లోపాలు సరిదిద్దాలి!

**ప్రశ్న:** మన సమాజంలో ఆడ బిడ్డలపై అఘాయిత్యాలు పెరిగి పోతున్నాయి. ఇటీవల గుంటూరు జిల్లాలో ఒకే రోజు రెండు దురదృష్ట సంఘటనలు చోటు చేసుకున్నాయి. అలాగే ఏలూరు జిల్లాలో ఒక లైంగిక దాడి జరిగింది. గుంటూరు జిల్లా పత్తిపాడు మండలానికి చెందిన 13 ఏళ్ళ దళిత బాలికను అదే గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ పంట పొలాల్లోకి తీసుకెళ్ళి అత్యాచారం చేశాడు. ఫిరంగిపురం మండలంలో 17 ఏళ్ళ బాలిక యువకుడి వేధింపులు భరించలేక ఆత్మహత్య చేసుకున్నది. కొన్నాళ్ళ క్రితం ఆమెకు బంధువుల అబ్బాయితో పరిచయం అయ్యింది. అప్పటి నుంచి అతను ఆమెను ప్రేమపేరుతో వేధిస్తున్నాడు. ఇటీవల ఆమె తన బంధువు లతో కలిసి ఫిరంగిపురం తిరునాళ్ళకు వెళ్లింది. ఆ సమయంలో ఆ యువకుడు తన మిత్రులతో కలిసి వెళ్ళి ఆమెనుగూర్చి అసభ్యంగా మాట్లాడాడు. దీనితో ఆమె తండ్రి ఆ యువకుడిని మందలించాడు. ఆ యువకుడు మిత్రులను వెంట బెట్టుకుని ఆ గ్రామానికి వెళ్ళి బాలిక తండ్రిపై దాడి చేశాడు. దీనితో మనస్తాపానికి గురైన ఆమె పురుగుల మందుతాగి ఆత్మహత్యకు పాల్పడింది. దీనిపై పోలీసులు కేసుపెట్టడంతో ఆ యువకుడు అర్థరాత్రి ఎలుకల మందుతాగి ఆత్మహత్యా ప్రయత్నం చేశాడు. అయితే తల్లిదండ్రులు సకాలంలో గురించి చేర్పించడంతో చావు తప్పి చికిత్స పొందాడు. ఏలూరు జిల్లా బొర్రంపాలేనికి చెందిన 16 ఏళ్ళ బాలిక ఇంటర్ చదువుతోంది. ఈ నెల ఆరున ఆమెను ప్రేమిస్తున్న యువకుడు మరో ముగ్గురితో కలిసి కిడ్నాప్ చేసి ఓ హోటల్ గదిలో బంధించి లైంగికదాడి చేశారు. ఆమె హైస్కూలో చదువుతున్న సమయంలోనే 20 ఏళ్ళ యువకుడు ప్రేమపేరుతో వెంటపడి వేధించేవాడు. దీంతో తల్లిదండ్రులు ఆమెను హాస్టల్లో పెట్టి చదివిస్తున్నారు. అయితే ఇంటికి వచ్చిన యువతిని ఏమార్చి కిడ్నాప్‌చేసి దారుణానికి పాల్పడ్డారు. ఇలాంటి సంఘటను తెలిసినప్పుడు ఆడపిల్లల తల్లిదండ్రులకు భయం వేస్తుంది. మానసిక ఆందోళనకు గురికాక తప్పదు. ఈ తరహా నేరాలకు కారణాలు, పరిష్కారమార్గాలపై అవగాహన కల్పించండి. సామాజిక బాధ్యతగా ఈ ప్రశ్న అడిగాను.

**- ఒక సోదరి, తిరుపతి.**



**జవాబు :** అమ్మా మీ ఆవేధన అర్థమయ్యింది. సమాజంలో పెరిగి పోతున్న అత్యాచారాలను పలుకోణాలలో పరిశీలించ వలసి వుంది. మొదటిది ఉద్వేగ లోపాలు లేదా లైంగిక ప్రకోపాలు. సహజంగా బాల బాలికలు, యువకులలో ఒకరిపట్ల ఒకరికి ఆకర్షణ కలుగుతుంటుంది. దీనికి హార్మోన్లు మూలం అయితే సామాజిక విలువలు, సంస్కారాలు, ఆచార వ్యవహారాలు, కట్టుబాట్లు ఇతర అంశాలు ఆకర్షణలను కట్టడి చేస్తుంటాయి. అయితే కొందరిలో ఆకర్షణ తీవ్ర రూపం దాల్చి వ్యామోహంగా పరిణమిస్తుంది. కోర్కె, తపన పగ, ప్రతీకారానికి దారితీస్తాయి. వివేకం కోల్పోయి అత్యాచారాలకు పాల్పడుతుంటారు. దీనికి కూడ శరీరంలో ఉత్పత్తి అయ్యె కొన్ని హార్మోన్స కారణం. వాటి ఉతనపత్తి ఎక్కువ అయిన ప్పుడు, వివేకం కోల్పోయి వికృతంగా ప్రవర్తిస్తారు. కొన్ని సందర్భాలలో శృంగార పరమైన లేదా లైంగిక రుగ్మతలు ప్రేరకాలుగా పనిచేస్తాయి. కొన్ని సందర్భాలలో అబ్బాయిల తోపాటు అమ్మాయిలది కూడ తప్పు ఉంటుంది. కుటుంబ నేపథ్యం, పరిసరాల ప్రభావం, ఆధునిక సాంకేతికత కూడ ఇందుకు కారణంగా పరిణిమించే అవకాశాలు ఉన్నాయి. కాబట్టి బాల్యం, యవ్వనంలో ఉన్న పిల్లల ప్రవర్తనను తల్లితండ్రులు గమనించాలి. ఉద్వేగ లోపాలను సరిదిద్దాలి. అవసరం అయితే సైకాలజిస్టుల ద్వారా కౌన్సెలింగ్ చేయించాలి. సమాజం విద్యాసంస్థలలోని కొన్ని పరిస్థితులు నేరాలకు దారితసేలా చేస్తాయి. కాబట్టి బాల బాలికలు, యువతీయువకులకు జీవిత లక్ష్యాలపట్ల అవగాహన కల్పించాలి. తాత్కాలిక వ్యామోహాలకు గురి కాకుండా, సంస్కారాలు పెంచాలి. పోలీసు వ్యవస్థ కూడ కొంత కఠినంగా వ్యవహరించాలి. న్యాయస్థానాలలో సత్వర విచారణ జరిగి శిక్షలు పడాలి. అప్పుడు భయం కలిగి తప్పు చేయడం మానేస్తారు. అన్నింటికంటే వ్యక్తిత్వ నిర్మాణం, ఉద్వేగ లోపాలు సరిదిద్దడం ముఖ్యం. ▢



**ఎన్.బి.సుధాకర్‌రెడ్డి**
**సైకాలజిస్టు**

వ్యధ


## నల్ల కారం



కావలసినవి : ధనియాలు: కప్పు, మినపప్పు:3 టేబుల్ స్పూన్లు, సెనగపప్పు:3 టేబుల్ స్పూన్లు, ఎండుమిర్చి: 20, కరివేపాకు: 2 రెబ్బలు, చింతపండు: నిమ్మకాయంత, వెల్లుల్లి రెబ్బలు: ఆరు, నూనె:2 టీస్పూన్లు, ఉప్పు : రుచికి సరిపడా .

**తయారు చేసే విధానం :** 1.బాణలిలో నూనె వేసి కాగాక ధనియాలు వేసి వేయించి తీసి చల్లారనివ్వాలి. 2. బాణలిలో సెనగపప్పు, మినపప్పు వేసి వేగనివ్వాలి. తరవాత ఎండుమిర్చి, కరివేపాకు వేసి వేయించి తీయాలి. తరవాత చింతపండు, వెల్లుల్లి కూడా వేసి ఓ నిమిషం వేయించి తీయాలి. చల్లారిన తరవాత ఇప్పుడు అన్నీ కలిపి మిక్సీలో వేసి పొడి చేసి తీయాలి.

## పుదీనా కారం పొడి ..



**కావసినవి:** పుదీనా : రెండు కట్టలు (పెద్దవి), నూనె: టీస్పూను, మినపప్పు:3 టేబుల్ స్పూన్లు, సెనగపప్పు:పావుకప్పు, ఎండుమిర్చి: నాలుగు, ఇంగువ: చిటికెడు, చింతపండు: కొద్దిగా, మిరియాలు: అరటీస్పూను, జీలకర్ర: టీస్పూను, ఉప్పు: రుచికి సరిపడా.

**తయారు చేసే విధానం :** 1. బాణలిలో నూనె వేసి కాగాక మినపప్పు, సెనగపప్పు, ఎండుమిర్చి ఇంగువ, చింతపండు వేసి వేయించాలి. తరవాత జీలకర్ర కూడా వేఇస వేగనివ్వాలి. ఇప్పుడు చల్లారిన తరవాత అన్నీ కలిపి మిక్సీలో వేసి పొడి చేయాలి. ▢

# కాలదర్పదమనాయ నమః

ఆధ్యాత్మికం

**అత్యంత అపూర్వమైన,** అద్భుతమైన, అసంభావ్యంగా కనిపించే కొన్ని విఘమాలరె మహనీయులు చేసిచూపుతారు. అలా చేసి చూపటం తమ మహత్తును ఆకాశమంత ఎత్తుకు ఎదిగించాలని కాదు. మహనీయులందరూ భగవానుని ప్రతినిధులవలె ప్రవర్తిస్తుంటారు. ఈ రోజు ఎండ మల మల మార్చివేస్తున్నది పూరీలో. యుక్తేశ్వర్‌గారు ఒక ఊరేగింపు జరపాలని నిశ్చయించుకున్నారు. పథకం కూడా తయారు చేశారు. శిష్యులను, సందర్శకులను పూరీ సముద్రం ఒడ్డు వెంట నిర్ణీత ప్రదేశానికి నడిపించాలి. దీనిని ఆయన శిష్యుడైన యోగానంద వింటున్నాడు. ఇందులో ఒక విషయం ఏమిటంటే చెప్పులు లేకుండా అంత దూరము నడవాలి. యోగానందుడు 'గురూజీ, కాళ్లకు చెప్పులు లేకుండా నిప్పులా కాలుతున్న ఈ ఇసుకలో ఎలా నడిపించమంటారు? అని చనువుగా అడిగాడు. యోగానంద అంటే యుక్తేశ్వరులకు అభిమాన శిష్యుడు. మీరంతా సుఖంగా నడుస్తారు అన్నారు గురువుగారు. ఇక అందరూ బయలుదేరారు, నిప్పులు చెరిగే ఎండలో, మండిపోతున్న ఇసుకలో. అలా అందరూ ఆశ్రమం నుండి బయటకు వచ్చారో లేదో, ఆకాశమంతా మేఘములతో నిండిపోతూ వచ్చింది. నగర వీధుల్ని చల్లబరుస్తూ సన్నని వానజల్లు కురిసింది. సేద తీర్చినట్లు అతి సన్నని జల్లులు పడుతున్నాయి. ఊరేగింపు ముగిసింది. అందరూ ఆశ్రమానికి వచ్చారు. అదే క్షణం నుండి తీవ్రమైన ఎండ మబ్బులు ఎక్కడికి పోయాయో?



**ఇక షిరిడీలో..** ఒక వేసవి కాలంలో ఒక మధ్యాహ్నం పూట జరిగిన సంఘటన. అది ద్వారకామాయి. సాయి బాబాతోపాటు మరి కొందరు భక్తులు ఉన్నారు. ఎండ మండిపోతోంది. ధుని నుండి వేడి గాలి వీస్తోంది. బయట ఎండకు, లోపల ధుని సెగకు తట్టుకోక కొందరు ఇళ్లకు వెళ్లిపోయారు. ఇంకా కొందరు మాత్రమే ఉన్నారక్కడ. వారితో సాయి 'మీరు వెళ్ళి ధుని దగ్గర కూర్చోండి అన్నారు. ధునికి దూరంగా కూడా కూర్చోలేక కొందరు వెళ్లిపోతే మిగిలిన వారితో సాయి అలా పలకటం ఆశ్చర్య మనిపించింది. సాయి మాటను శిరసావహించి ధుని దగ్గర కూర్చున్నారు. మసీదులోని వాతావరణము. చల్లని వాయువులు వీచసాగాయి వారికి. తనకేమీ పట్టనట్టు, కేవలం సాక్షీభూతుడనన్నట్లు కూర్చున్నారు. అందరూ అప్పుడు ఆ కాలదర్పదమనునికి నమస్కరించారు.

**- యం.పి.సాయినాథ్**

# అలాంటి వారే నాకు కావాలి



## మంచి టీమ్ నిర్మాణమే లక్ష్యం: గంభీర్

**ఢిల్లీ:** క్రికెట్‌లో మారుతున్న కొత్త విధానాలకు అనుగుణంగా ఆటగాళ్లలో మార్పు రావాలని టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ స్పష్టం చేశాడు. గౌతమ్ త్వరలో జరగబోయే భారత్, శ్రీలంక వన్డే, టీ 20 సిరీస్‌లకు ప్రధాన కోచ్‌గా కనిపించనున్నాడు. భారత్ క్రికెట్ భవిష్యత్ ఎలా ఉండబోతుందో ఈ సిరీస్ స్పష్టం చేయనుంది. దీనికి సంబంధించి హెడ్ కోచ్‌గా నియామకం అయిన తదుపరి తొలిసారి గౌతమ్ గంభీర్ ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో పలు విషయాలు వెల్లడించాడు. ఇందులో అతను పరిమిత ఓవర్ల క్రికెట్ కోసం సమతుల్య జట్టును తయారు చేయడం గురించి ప్రధానంగా ఇందులో తన అభిప్రాయాలను సూటిగా చెప్పాడు. మంచి టీమ్‌ను ఎలా నిర్మించాలో వివరించాడు. అతడి మాటల్లోనే..' ఈ ఏడాది భారత్ మరిన్ని టెస్టులు ఆడాల్సి ఉంది. కాబట్టి వన్డే, టీ 20 ఫార్మాట్‌ల పరంగా శ్రీలంక పర్యటన కీలకం కానుంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, జస్ప్రిత్ బుమ్రా వంటి అన్ని ఫార్మాట్ ఆటగాళ్లు ఈ పర్యటనలో ఆడరు. ఇక ఆధునిక క్రికెట్‌కు అనుగుణంగా ఆడాలండే సహజ పద్ధతిలో ఆడగల ఆటగాళ్లు అవసరం. ఇందు కోసం ఆటగాళ్లపై ఒత్తిడి తేవడం సరికాదు. కొత్త విధానం చోటు చేసుకుంటున్న నేపథ్యంలో దాని ప్రకారం ఆటగాళ్లను కనుగొనడం ముఖ్యం. అందుకు తగినట్లుగా హాయిగా ఆడగల ఇలాంటి ఆటగాళ్లు కావాలి. కొందరు ఆటగాళ్లు ఏ ఒక్క విధంగా ఆడలేకపోతున్నారు. అలా ఎందుకు ఆడాలని పట్టుబట్టారు. ఆ పద్ధతి వారికి సహజంగా రాదు. కాబట్టి నాకు ఒకే రకమైన 15 మంది ఆటగాళ్లను ఎంపిక చేసి నిర్ధిష్ట పద్ధతిలో ఆడడం కంటే ఆటగాళ్లను గుర్తించడం, సరైన మిశ్రమాన్ని సృష్టించడం చాలా ముఖ్యం'. అని అభిప్రాయం వ్యక్తం చేశాడు.

# స్క్వాష్ ఛాంపియన్స్‌లో శౌర్యకు పతకం

**ఢిల్లీ:** ప్రపంచ జూనియర్ స్క్వాష్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ కుర్రాడు శౌర్య బావా సంచలనం సృష్టించాడు. అమెరికాలోని హ్యూస్టన్ వేదికగా జరిగిన ఈ మెగా టోర్నీలో బాలుర సింగిల్స్ సెమీ ఫైనల్లోకి దూసుకెళ్లి కాంస్య పతకాన్ని ఖాయం చేసుకున్నాడు. 2014లో కుష్ కుమార్ తర్వాత ఈ టోర్నీలో భారత్‌కు పతకం రావడం ఇదే ప్రథమం. ఢిల్లీకి చెందిన 18 ఏళ్ల శౌర్య క్వార్టర్ ఫైనల్లో 2-11, 11-4, 10-12, 11-8, 12-10తో మలేసియాకు చెందిన లో వా సెర్న్‌పై గెలపొందాడు. 80 నిముషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో శౌర్య మూడు మ్యాచ్‌లో 5 పాయింట్లను కాపాడుకోవడం విశేషం. నిర్ణాయక ఐదో గేమ్‌లో శౌర్య 7-10తో ఓటమి అంచుల్లో నిలిచాడు. అయితే శౌర్య ఎక్కడా ఎటువంటి ఆందోళనలకు గురి కాకుండా నిబ్బరంగా సంయమనంతో ఆడి వరుసగా ఐదు పాయింట్లు గెలిచి గేమ్‌తో పాటు, మ్యాచ్‌ను కూడా సొంతం చేసుకున్నాడు. ఇక బాలికల సింగిల్స్ విభాగంలో జాతీయ ఛాంపియన్ అనాహత్ షింగ్ పోరాటం ముగిసింది. క్వార్టర్ ఫైనల్లో 16 ఏళ్ల అనాహత్ 8-11, 9-11, 11-5, 12-10, 11-13తో ఈజిప్ట్‌కు చెందిన నదీన్ ఎల్‌హామీ చేతిలో పోరాడి ఓడిపోయింది.

# విశ్వ క్రీడలకు భారత్ నుండి 117 మంది




**ఢిల్లీ:** పారిస్‌ఒలింపిక్స్-2024లో పాల్గొననున్న భారత క్రీడాకారుల సంఖ్య ఖరారైంది. దేశం నుండి 117 మంది అథ్లెట్లు ఈ విశ్వ క్రీడల్లో భాగం కానున్నారని భారత్ క్రీడాశాఖాధికారికంగా వెల్లడించింది. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటనలో క్రీడాకారులతో పాటు 140 మంది సహాయక సిబ్బంది కూడా ప్యారిస్‌కు వెళ్లనున్నట్లు తెలిపింది. పారిస్ క్రీడల్లో పాల్గొననున్న భారత్ అథ్లెటిక్స్ బృందంలో 29 మంది ఉండగా, ఇందులో 11మంది మహిళలు, 18మంది పురుష క్రీడాకారులు ఉన్నారు. షూటింగ్‌టీమ్‌లో 21 మంది ఉండగా, హాకీ జట్టులో 19 మంది పేర్లు ఉన్నాయి. ఇక టేబుల్ టెన్నిస్ విభాగంలో 8 మంది, బాడ్మింటన్‌లో 7 గురు, రెజ్లింగ్, అర్చరీ, బాక్సింగ్ విభాగాల్లో ఒక్కో విభాగంలో 6 గురు చొప్పున, గోల్ఫ్ క్రీడాకారులు 4గురు, టెన్నిస్‌ప్లేయర్లు 3 గురు, సెయిలింగ్, స్విమ్మింగ్ నుండి ఒక్కో విభాగం నుండి 2 చొప్పున పారిస్ ఒలింపిక్స్ పోటీలో పాల్గొనే వారు ఉన్నారు. అదే విధంగా ఈక్వెస్ట్రియన్, జూడో, రోయింగ్, వెయిట్‌లిఫ్టింగ్ విభాగం నుండి ఒక్కొక్కరు భారత్ తరపున విశ్వ క్రీడల్లో పాల్గొనున్నారు. కాగా టోక్యోలో జరిగిన ఒలింపిక్స్-2020లో భారత్ నుండి వివిధ విభాగాల్లో 119 మంది క్రీడాకారులు ప్రాతినిధ్యం వహించారు. అత్యధికంగా 7 పతకాలతో తిరిగి వచ్చారు. ఇందులో జావెలిన్ త్రో స్టార్ నీరజ్ చోప్రా పసిడి పతకం అత్యంత గొప్ప జ్ఞాపకం కావడం విశేషం.

# శ్రీలంక టూర్‌కు ఖరారు కాని భారత్ టీమ్

## హార్ధిక్ ప్లేస్‌లో ఛాన్స్ ఎవరికి?

## జాబితాలో ముగ్గురు మొనగాళ్లు




**ఢిల్లీ:** ఐసీసీ టీ20 వరల్డ్ కప్-2024 తర్వాత భారత్ జట్టు జింబాబ్వేలో టీ 20 అంతర్జాతీయ సిరీస్ ఆడింది. యువ ఆటగాళ్లు అద్భుతమైన ప్రదర్శన కారణంగా 41తో సిరీస్ కైవసం చేసుకున్నారు. అయితే ఇప్పుడు తదుపరి సవాల్ ఈ నెల 27 నుండి ప్రారంభం కానున్న శ్రీలంక పర్యటన నుండి రానుంది. ఈ పర్యటనలో 3టీ 20లు, 3 వన్డేలు ఆడాల్సి ఉంది. దీని కోసం భారత్ జట్టును ఇంకాప్రకటించలేదు. శ్రీలంకతో ఆడే టీమిండియాలో ఎవరిని ఎంపిక చేయాలనేదానిపై ఇంకా సందిగ్ధత నెలకొంది. ఇక ఆల్ రౌండర్ హార్ధిక్ పాండ్యా టీ 20 సిరీస్‌కు అందుబాటులోకి వచ్చాడు. కానీ అతడు వన్డే మ్యాచ్‌లలో కనిపించడు. తాను వన్డే సిరీస్‌కు అందుబాటులో లేనని హార్ధిక్ ఇప్పటికే ప్రకటించాడు. వ్యక్తిగత కారణాలతో తప్పుకుంటుననట్లు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డుకు సైతం తెలపడం, అందుకు అంగీకరించడం జరిగిపోయింది. అయితే ఇప్పుడు హార్ధిక్ స్థానంలో ఎవరిని ఎంపిక చేయాలనే దానిపై సెలక్టర్లకు పెద్ద సవాలు అయింది. ఈ నేపధ్యంలో సెలక్టర్లు ప్రధానంగా ముగ్గురిపై దృష్టి సారించినట్లు సమాచారం. వీరిలో శివమ్ దూబే, వాషింగ్టన్ సుందర్, వెంకటేష్ అయ్యర్ పేర్లు పరిశీలనలో ఉన్నాయి. 32 టీ 20 మ్యాచ్‌లు ఆడిన శివమ్ దూబే ఇప్పటి వరకూ కేవలం 1 వన్డే మ్యాచ్ మాత్రమే ఆడాడు. అదే అతని అరంగేట్రం. అతడు 2019 సంవత్సరంలో వెస్టిండీస్‌తో తన వన్డ కెరీర్‌ను ప్రారంభించాడు. కానీ ఆ తర్వాత జట్టు నుండి తొగించబడ్డాడు. అయితే శివమ్ ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో వరుసగా రెండు సీజన్లలో అద్భుత ప్రదర్శన చేసిన తర్వాత భారత్ టీ 20 జట్టులోకి తిరిగి తీసుకున్నారు. టీ 20 ప్రపంచ కప్, జింబాబ్వే సిరీస్‌లను కూడా ఆడడంతో బౌలింగ్‌తో పాటు, లోయర్ ఆర్డర్‌లో భారీ హిట్‌లు కొట్టే సత్తా దూబేకి ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో అవకాశం వస్తే వన్డేలోనూ ప్రతిభ చూపగలడని భావిస్తున్నారు. ఇక వాషింగ్టన్ సుందర్ ఇటీవల జింబాబ్వే పర్యటనలో అద్భుత ప్రదర్శన చేశాడు. సుందర్ వన్డే సిరీస్‌లో హార్ధిక్ పాండ్యా స్థానంలో కూడా మంచి ఎంపిక కావచ్చనే దిశగా సెలక్టర్లు ఆలోచన చేస్తున్నారు. స్పిన్ బౌలింగ్‌తో పాటు, లోయర్ ఆర్డర్‌లో బ్యాటింగ్ చేసే సత్తా కూడా తనకు ఉందని సుందర్ చాలాసార్లు నిరూపించుకున్నాడు. సుందర్ టీమ్ ఇండియా తరపున మూడు ఫార్మాట్లలో ఆడాడే. కాబట్టి అతనికి పెద్ద జట్లపై కూడా ఆడిన అనుభవం ఉంది. ఈ ఆటగాడికి వన్డేలెకల 19 మ్యాచ్‌ల అనుభవం ఉంది. అందులో అతడు 18 వికెట్లు, 265 పరుగులు చేశాడు. ఇక వెంకటేశ్ అయ్యర్ విషయానికి వస్తే గత కొంత కాలంగా టీమిండియా తరపున ఆడిన అతడి ఆటతీరు సంతృప్తికరంగానే ఉంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ టోర్నీలోనూ తన సత్తా చాటాడు. అదే సమయంలో దేశవాళీ క్రికెట్‌లోనూ రాణిస్తున్నాడు. హార్ధిక్‌లా మీడియం పేస్ బౌలింగ్ చేయగలిగిన సత్తా వెంకటేశ్‌కు ఉంది. ఇటువంటి పరిస్థితుల్లో వెంకటేశ్ శ్రీలంకలో వన్డే సిరీస్‌కు ఆదర్శవంతమైన ఎంపికగా మారే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటి వరకూ టీమిండియా తరపున 2 వన్డేలు, 9 టీ 20 ఇంటర్నేషనల్ మ్యాచ్‌లు ఆడాడు. మరి ఈ ముగ్గురిలో ఎవరితో హార్ధిక్ పాండ్యా ప్లేస్‌ను భర్తీ చేస్తారనేది ఆసక్తికరంగా మారింది.

# రేపు మహిళల హై ఓల్టేజ్ మ్యాచ్




## భారత్, పాక్ మధ్య తొలి సమరం

## 19 నుండి 28 వరకూ టోర్నీ

## ఇందులో 8 దేశాలు, 15 మ్యాచ్‌లు

## శ్రీలంక వేదికగా టి 20 ఆసియా కప్

**ఢిల్లీ:** క్రికెట్ అభిమానులను అలరించేందుకు మరో టోర్నీ సిద్ధమైంది. మహిళల టీ 20 ఆసియా కప్-2024 ఈ నెల 19వ తేదీ నుండి ప్రారంభమై 28వ తేదీతో ముగియనుంది. క్రికెట్ అభిమానులంతా ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న టీమిండియా- పాకిస్థాన్ మధ్య హై ఓల్టేజ్ మ్యాచ్‌తో ఈ టోర్నీ మొదలవుతోంది. ఇందు కోసం హర్మన్ ప్రీత్ కౌర్ కెప్టెన్సీలో టీమిండియా ఇప్పటికే శ్రీలంక బయలుదేరి వెళ్లింది. టీ 20 ఆసియా కప్‌కు శ్రీలంక ఆతిధ్యం ఇస్తోంది. కాగా గ్రూప్ దశ ఈ నెల 19 నుండి 24 వరకూ జరగనుంది. ఈ నెల 26న సెమీ ఫైనల్స్, 28న ఫైనల్ మ్యాచ్ జరగనుంది. ఈ టోర్నీలో 8 దేశాలకు చెందిన మహిళా జట్లు పాల్గొంటుండగా, మొత్తం 15 మ్యాచ్‌లు జరగనున్నాయి. ఇందులో రెండు సెమీ ఫైనల్, ఓ ఫైనల్ కూడా ఉంది. 8 జట్లను రెండు గ్రూపులుగా విభజించారు. గ్రూప్ ఎలో టీమిండియా, పాకిస్థాన్, యునైట్ అరబిక్ ఎమిరేట్స్, నేపాల్ ఉండగా, గ్రూప్ బిలో శ్రీలంక, బంగ్లాదేశ్, మలేషియా, థాయ్‌లాండ్‌లు ఉన్నాయి. గ్రూపులోని ఒక్కో జట్టు మిగిలిన జట్లతో ఒక్కో మ్యాచ్ ఆడనుంది. ఈ గ్రూప్ స్టేజ్‌లో టీమిండియా ఈ నెల 19న పాకిస్థాన్‌తోను, 21న యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్‌తోను, 23న నేపాల్‌తోను ఆడనుంది. అనంతరం గ్రూప్‌లో మొదటి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు సెమీ ఫైనల్‌లో తలపడనున్నాయి. టీమిండియా ఈ టోర్నీలోని అన్ని మ్యాచ్‌లు కూడా దంబుల్లా వేదికగానే జరుగనున్నాయి. మ్యాచ్‌లు అన్నీ భారత కాలమానం ప్రకారం రాత్రి 7 గంటలకు ప్రారంభమవుతాయి. అయితే మహిళల క్రికెట్‌కు ఆదరణ పెంచే ఉద్దేశ్యంతో ప్రేక్షకులకు స్టేడియాల్లోకి ఫ్రీ ఎంట్రీ ఇస్తున్నట్లు శ్రీలంక క్రికెట్ బోర్డు ప్రకటించింది. దీంతో ఎలాంటి నగదు చెల్లించకుండానే అభిమానులు స్టేడియంలో కూర్చుని మ్యాచ్‌లను ప్రత్యక్షంగా చూసే అవశం ఉంటుంది. ఆసియా కప్‌కు భారత్ మహిళల జట్టులో హర్మన్ ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), షఫాలీ వర్మ, దీప్తి శర్మ, జెమీమా రోడ్రిగ్స్, రిచా ఘోష్ (వికెట్ కీపర్), ఉమా చైత్రీ (వికెట్ కీపర్), పూజా వస్త్రాకర్, అరుంధతి రెడ్డి, రేణుకా సింగ్ ఠాకూర్, దయాళన్ హేమలత, ఆశా శోభన, రాధ యాదవ్, శ్రేయాంక పాటిల్, సజన సజీవన్ ఉన్నారు.

# వాణిజ్యం

# వృద్ధిరేటుపై ఎడిబి అంచనా..

**న్యూఢిల్లీ, జూలై 17:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి భారత జిడిపి వృద్ధిరేటు అంచనాలను ఏసియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు ఏడు శాతం వద్ద స్థిరంగా ఉంచింది. సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదువుతుందన్న అంచనాల మధ్య వ్యవసాయ రంగం పుంజుకుంటుందని తెలిపింది. అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ వృద్ధి రేటు అంచనాలను 6.8శాతం నుంచి 7 శాతానికి పెంచిన విషయం విదితమే. గత నెల రిజర్వ్ బ్యాంకు సైతం 7 నుంచి 7.2శాతానికి సవరించింది. 2024 మార్చితో ముగిసిన త్రైమాసికంలో భారత ఆర్థిక వ్యవస్థలో 8.2శాతం వృద్ధి రేటు నమోదైంది. అంతకుముందు యేడాది ఇది 7శాతంగా ఉంది. 2023-24 నాలుగో త్రైమాసికంలో సేవారంగం గణనీయంగా వృద్ధి చెందినట్లు ఎడిబి తెలిపింది. ఈ యేడాది కూడా అది కొనసాగుతుందని అంచనా వేసింది. తయారీ, నిర్మాణ రంగాల కార్యకలాపాలు చురుగ్గా సాగుతున్నట్లు పేర్కొంది. 2023లో నెమ్మదించిన సాగు రంగం ఈ యేడాది సాధారణం కంటే అధిక వర్షపాతం నేపథ్యంలో పుంజుకుంటుందని తెలిపింది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఇది దన్నుగా నిలుస్తుందని పేర్కొంది. ప్రభుత్వ రంగ సాయంతో పెట్టుబడులకు డిమాండ్ ఊపందుకుందని ఎడిబి తెలిపింది. బ్యాంకురుణాల మంజూరు వల్ల హౌసింగ్ రంగం పుంజుకొని ప్రైవేట్ పెట్టుబడులు కూడా మెరుగ్గా ఉన్నాయని వివరించింది. ఎగుమతుల్లో వృద్ధికి మాత్రం సేవల రంగమే దన్నుగా నిలు స్తోందని తెలిపింది. సరకుల ఎగుమతుల్లో తక్కువ వృద్ధి కనిపిస్తోందని తెలిపింది. కేంద్ర ప్రభుత్వ ఆర్థికస్థితి బలంగా ఉందని, ఇది వృద్ధికి మరింత ఊతమిస్తుందని వివరించింది. అయితే వాతావరణం, భూగోళికరాజకీయాల అంశాలనుంచి ముప్పుపొంచి ఉందని పేర్కొంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికిద్రవ్యోల్బణం 4.6శాతం వద్ద ఉంటుందని, వచ్చే యేడాది 4.5 శాతానికి తగ్గుతుందని తెలిపింది.




# బంగారం, వెండి ధరల పరుగు



**ముంబై, జూలై 17:** దేశంలో పసిడి, వెండి ధరలు ఆకాశమే హద్దుగా పెరిగిపోతున్నాయి. దేశవ్యాప్తంగా బంగారం ధరలు బుధవారం భారీగా పెరిగాయి. మేలిమి బంగారం 10 గ్రాముల ధర రూ.75వేల మార్కుకు చేరింది. హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ సహా తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల్లో 24 క్యారెట్ల మేలిమి బంగారం తులం ధర ఏకంగా రూ.900 పెరిగింది. దీంతో రూ.75వేలకు చేరింది. అలాగే 22 క్యారెట్ల ఆర్నమెంట్ బంగారం ధర రూ.980 పెరిగి రూ.68,750 వద్దకు చేరింది. బెంగళూరు, ముంబైలలోనూ ఇలాగే బంగారం ధరలు పెరిగాయి. దేశ రాధాని ఢిల్లీలో 22 క్యారెట్ల బంగారం 10గ్రాముల ధర రూ.900 పెరిగి రూ.68,900 వద్దకు చేరగా, 24క్యారెట్ల బంగారంధర రూ.980 పెరిగి రూ.75,150 వద్దకు చేరింది. ఇక చెన్నైలో 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.900 పెరిగి రూ.69,200 లకు, 24 క్యారెట్ల బంగారం ధర రూ.980 పెరిగి రూ.75,490 లకు చేరింది. దేశవ్యాప్తంగా వెండి ధరలు కూడా భారీగా పెరిగాయి. హైదరాబాద్‌లో వెండి కేజీకి రూ.1000చొప్పున పెరిగింది. దీంతో ప్రస్తుతం ఇక్కడ కేజీ వెండి ధర రూ.1,00,500 వద్దకు చేరింది.

# ఐటిఆర్ ఫైలింగ్‌లో సమస్యలు..

**న్యూఢిల్లీ, జూలై 17:** ఆదాయపు పన్ను రిటర్నులు సమర్పించడానికి జులై 31తో గడువు ముగియనుంది. ఇంకా మరికొన్ని రోజులే మిగిలి ఉన్నాయి. ఐటి వెబ్‌సైట్ ప్రకారం జులై 14 నాటికి 2.7 కోట్ల రిటర్నులు దాఖలయ్యాయి. క్రితం యేడాది ఇదే సమయంతో పోలిస్తే ఇది 13శాతం అధికం. ఐటిఆర్ ఫైలింగ్‌లో ఇప్పటికీ అనేక మంది సాంకేతిక సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఇ-ఫైలింగ్ సైట్‌లోకి లాగిన ఇబ్బందులు, పాస్‌వర్డ్ రీసెట్ నుంచి ఐటిఆర్ ఫారాల్లో ముందే నింపి ఉన్న సమాచారంలో తప్పుల వరకు అనేక సమస్యలు ఉంటున్నాయి. ఇ-వెరిఫికేషన్‌లోనూ సమస్యలు ఎదురవుతున్నాయి. చార్టర్డ్ అకౌంటెంట్లు సహా ఆర్థిక రంగంలోని నిపుణులు ఈ విషయాన్ని ఆదాయపు పన్ను విభాగం దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో కర్ణాటక చార్టెర్డ్ అకౌంటెంట్ల సమాఖ్య ఐటి ఫైలింగ్‌లో తలెత్తుతున్న కొన్ని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లింది. ఇన్‌కమ్ టాక్స్ పోర్టల్‌లోకి లాగిన్ అవ్వడంలో సమస్య, కీలక ఫారాలను డౌన్‌లోడ్ చేసుకోలేకపోవడం, పోర్టల్‌లోని సమాచారం, ఫారం 26ఎఎస్/ఎఐఎస్‌లోని వివరాల మధ్య వ్యత్యాసం, ఎఐఎస్, టిఐఎస్ రెస్పాన్స్‌లను సమర్పించేటప్పుడు ఆలస్యం లేదా ఫెయిల్యూర్, పాస్‌వర్డ్ రీసెట్టింగ్‌లో ఇబ్బందులు, పన్ను చెల్లింపు చలాన్ జనరేషన్‌లో సమస్య, ఫైలింగ్ సమర్పించే సమయంలో ఎర్రర్ మెసేజ్‌లు, దాఖలు చేసిన పన్ను రిటర్నులను ఇ-వెరిఫై చేయడంలో ఇబ్బందులు బహుళ ఒటిపిల జనరేషన్, ఐటిఆర్ రిసీట్ డౌన్‌లోడ్‌లో సమస్యలు వంటి ఇబ్బందులు ఉన్నాయి.





# టారిఫ్‌ల పెంపుతో పెరిగిన సగటు ఆదాయం

**ముంబై, జూలై 17:** టారిఫ్‌ల పెంపు టెలికం కంపెనీలకు మరింత ఆదాయాన్ని తెచ్చిపెట్టనుంది. ప్రతి యూజర్ నుంచి వచ్చే సగటు ఆదాయం (ఎఆర్‌పియు) 2025-26లో దశాబ్ద గరిష్ట స్థాయి రూ.225-230కి చేరుకుంటుందని రేటింగ్ ఏజెన్సీ క్రిసిల్ అంచనా వేసింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఎఆర్‌పియు రూ.182తో పోలిస్తే 25శాతం వృద్ధి చెందుతుందని తెలిపింది. అధిక లాభాలు, తక్కువ మూలధన వ్యయాలతో టెలికం కంపెనీల పరపతి కూడా మెరుగుపడుతుందని పేర్కొంది. రిలయన్స్ జియో, భారతీఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా టెలికం ఛార్జీలను 20 శాతం మేర పెంచడం తెలిసిందే. ఈ రేట్లు ఈ నెల 3 నుంచి అమల్లోకి వచ్చిన విషయం విదితమే. అయితే తదుపరి రీఛార్జ్‌ల నుంచే పెంచిన ఛార్జీలు చెల్లించాల్సి వస్తుంది కనుక, దీని అసలు ప్రతిఫలం వచ్చే ఆర్థిక సంవత్సరంలోనే కనిపిస్తుందని వివరించింది. 5జి సేవలతో డేటా వినియోగం పెరుగుతుందని, ఇది కూడా ఎఆర్‌పియు పెరిగేందుకు మద్దతుగా నిలుస్తుందని క్రిసిల్ రేటింగ్స్ చీఫ్ రేటింగ్ ఆఫీసర్ మనీష్ గుప్తా తెలిపారు. విడియో స్ట్రీమింగ్ సేవల కోసం కస్టమర్లు అధిక డేటా ప్లాన్లకు మారుతున్నట్లు క్రిసిల్ తన నివేదికలో తెలిపింది. తాజా ఛార్జీల పెంపుతో టెలికం పరిశ్రమ రిటర్న్ ఆన్ కేపిటల్ ఎంప్లాయిడ్ 2023-24లో ఉన్న 7.5 శాతం నుంచి 2025-26లో 11 శాతానికి పెరుగుతుందని క్రిసిల్ అంచనా వేసింది. ఆదాయంలో మూలధన వ్యయాల శాతం 2023-24లో 28శాతంగా ఉంటే, 2025-26లో 19శాతానికి దిగొస్తుందని తెలిపింది. చాలా వరకు టెలికం సంస్థలు 5జి సేవలను అమల్లోకి తెచ్చాయని, అలాగే స్పెక్ట్రమ్‌పై అధిక వ్యయాలు 2022-23లోనే చేసినట్లు గుర్తుచేసింది. దీంతో కంపెనీల రుణ భాగం 6.4లక్షల కోట్ల నుంచి రూ.5.6 లక్షల కోట్లకు దిగొస్తుందని వివరించింది. కంపెనీలు మరో విడత రేట్లను పెంచితే, తమ తాజా అంచనాలకు ఇంకా మెరుగుపడతాయని తెలిపింది.



# బడ్జెట్లో కస్టమ్స్ డ్యూటీని హేతుబద్ధం చేయాలి: ఐసిసి

**ముంబై, జూలై 17:** మరికొద్ది రోజుల్లో కేంద్ర బడ్జెట్ 2024ను ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో పరిశ్రమ వర్గాల నుంచి పలు ప్రతిపాదనలు ప్రభుత్వానికి అందుతున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ (ఐసిసి) కొన్ని కీలక అంశాల గురించి ప్రభుత్వానికి సూచనలు అందించింది. దేశీయ తయారీని పెంచే ప్రయత్నంలో భాగంగా స్టీల్,సోలార్ బ్యాటరీ, అల్యూమినియం, లిథియం సెల్‌లతో సహా వివిధ రంగాలలో కస్టమ్స్ డ్యూటీలను హేతుబద్ధం చేయాలని కోరింది. భారత్‌ను గ్లోబల్ హబ్‌గా మార్చడానికి చాలా అవకాశాలు ఉన్నాయి. వీటిని ప్రభుత్వం ఉపయోగించుకోవాలి. ముడి పదార్థాలపై విధించే సుంకాలు దేశీయ తయారీదారులపై ప్రత్యేకించి దిగువ సంస్థలపై ప్రభావం చూపుతున్నాయని, పరిశ్రమల వృద్ధికి రక్షణ చర్యలు అవసరమని ఐసిసి ప్రెసిడెంట్ అమేయ ప్రభు అన్నారు. మిక్స్‌డ్ పెట్రోలియం గ్యాస్‌పై సుంకాన్ని 5శాతం నుంచి 2.5 శాతానికి తగ్గించడం ద్వారా ఇన్‌వర్టెడ్ డ్యూటీ స్ట్రక్చర్‌ను సరిదిద్దాలని ఆయన కోరారు. పాలీ వినైల్ క్లోరైడ్, పాలిథిలిన్ టెరెఫ్తాలేట్, పాలీ ప్రొపైలిన్, పాలిస్టర్లపై సుంకాన్ని 10 శాతానికి పెంచాల్సిన అవసరం ఉంది. ఇది దిగుమతిపై ఆధారపడడాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. దీంతో దేశీయంగా ఉత్పత్తి పెరిగి, పెట్రోకెమికల్ తయారీ విభాగంలో భారత దేశాన్ని స్వయం సమృద్ధి వైపు నడిపిస్తుందని అమేయ ప్రభు చెప్పారు. పన్నుల విషయంలో ఆదాయపు పన్ను చట్టం 1961ని పూర్తిగా సమీక్షించడానికి, నిబంధనలను సరళీకృతం చేయడానికి ఒక కమిషన్‌ను ఏర్పాటు చేయాలని ఐసిసి ఛాంబర్ సూచించింది. అలాగే డివిడెండ్లపై పన్ను విధించవద్దని ప్రభుత్వానికి ఐసిసి సిఫార్సు చేసింది.



# ఫిన్‌టెక్ కంపెనీలకు ఆర్‌బిఐ ఆదేశాలు

**న్యూఢిల్లీ, జూలై 17:** ఫిన్‌టెక్ స్టార్టప్‌లు కస్టమర్ వెరిఫికేషన్ మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని భారతీయ రిజర్వ్ బ్యాంకు ఆదేశించింది. ఇటీవల కెవైసి నిబంధనలకు సంబంధించి ఆర్‌బిఐ అధికారులు ఫిన్‌టెక్ కంపెనీ ప్రతినిధులతో సమావేశమయ్యారు. చర్చల అనంతరం ఆర్‌బిఐ గతంలో వెల్లడించిన నిబంధనల్లో ఎలాంటి మార్పులు లేవని స్పష్టం చేశారు. ఆఫ్‌లైన్ ఆధార్ ధ్రువీకరణ, సెంట్రలైజ్డ్ కెవైసి, డిజిలాకర్ వంటి అన్ని డాక్యుమెంట్ సేకరణ ప్రక్రియలతో పాటు ఫిన్‌టెక్ కంపెనీలు డిజిటల్ కస్టమర్ ఆన్‌బోర్డింగ్‌లో భాగంగా విడియో కెవైసిని పాటించాలని ఆర్‌బిఐ తెలిపింది. గతంలో విడియో కెవైసి తప్పనిసరనే నిబంధనేదీ లేదు. కానీ ఇటీవల ఆర్‌బిఐ ఫిన్‌టెక్ కంపెనీల కస్టమర్ కెవైసి విధానంలో మార్పులు తీసుకొచ్చింది. అందులో భాగంగా కస్టమర్ ఆన్‌బోర్డింగ్‌లో తప్పకుండా విడియో కెవైసి నమోదు చేయాల్సి ఉంటుంది. అయితే దీన్ని సడలించాలని కంపెనీ ప్రతినిధులు ఆర్‌బిఐతో చర్చలు జరిపారు. కానీ నిబంధనల్లో ఎలాంటి మార్పులు లేవని ఆర్‌బిఐ స్పష్టం చేసింది. కచ్చితంగా అన్ని ఫిన్‌టెక్ కంపెనీలు, స్టార్టప్‌లు నిబంధనలు పాటించాల్సిందేనని ఆదేశాలు జారీ చేసింది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.